ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ fb.com/vaartha
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
12-2-2024 సోమవారం। సంపుటి: 30। సంచిక: 12। పేజీలు: 10+4। వెల: 6.50

బీహార్ అసెంబ్లీలో నేడు నితీష్ బలపరీక్ష

వైమానిక దాడుల్లో హమాస్ అగ్రనేత కుమారుడు మృతి! 5లో




# బిగుస్తున్న ఉచ్చు



## వేలకోట్ల అక్రమాస్తుల ఫైళ్ల అనుమతిలో ఎవరిపాత్ర ఎంత?

### ఐఎఎస్ అరవింద్ కుమార్‌పై ఎసిబి గురి

**సిఆర్‌పిసి 161 కింద విచారణ జరిపేందుకు సన్నాహాలు**

**ప్రభుత్వానికి నివేదిక సమర్పణ**

**శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంపై దర్యాప్తు ముమ్మరం**

**అతడి కుటుంబ సభ్యుల సెల్‌ఫోన్లు, ట్యాబ్‌లు సైతం స్వాధీనం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన హెచ్‌ఎండిఎ మాజీ డైరక్టర్, మాజీ రెరా కార్యదర్శి శివబాలకృష్ణ గోల్ మాల్ వ్యవహారంలో ఎసిబి దూకుడు పెంచింది. అక్రమాస్తుల కేసులో అరెస్టయిన శివబాలకృష్ణ అడ్డగోలుగా చేబట్టిన వేల కోట్ల రూపాయల ఫైళ్ల క్లియరెన్స్‌కు సంబంధించి నాటి మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్ హస్తం వుందని లభించిన సాక్ష్యాలు, ఆధారాల నేపథ్యంలో ఎసిబి కీలక నిర్ణయం తీసుకుందని తెలిసింది. ఈ కేసులో శివబాలకృష్ణ ఇచ్చిన వాంగ్మూలం ఆధారంగా అరవింద్ కుమార్‌ను సిఆర్‌పిసి 161 కింద నోటీసులు జారీచేసి విచారించేందుకు ఎసిబి సన్నద్ధమవుతున్నట్లు తెలిసింది. మరోవైపు శివబా లకృష్ణతో పాటు అతని కుటుంబ సభ్యులు గడచిన ఎనిమిదేళ్ల కాలంలో వాడిన సెల్‌ఫోన్లతోపాటు టాబ్‌లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులను ఎసిబి స్వాధీనం చేసుకుంది. వీటిలో చాలావాటిలో ఎలాంటి సమాచారం లేకపోవడంతో ఫోరెన్సిక్ లాబ్‌కు పంపి వాటిని క్రోడీకరించేందుకు ఎసిబి ప్రయత్నాలు చేబట్టింది. ఆదాయానికి మించిన ఆస్తులు కలిగిన కేసులో అరెస్టయిన హెచ్‌ఎండిఎ మా జీ అధికారి శివబాలకృష్ణ అక్రమాల వెనుక అప్పట్లో ప్రభుత్వంలో చక్రం తిప్పిన >>2

## ఐఎఎస్‌ల ఆస్తులేమిటి! ఎంతెంత? 3లో

# నేడు అసెంబ్లీలో 'వాటర్ వార్'

**శ్వేతపత్రం విడుదలకు సర్కార్ రెడీ**

**కాళేశ్వరం లిఫ్ట్ ఘోర వైఫల్యంపై ఉత్తమ్ పవర్ పాయింట్ ప్రెజంటేషన్**

**ఎపి చర్యలతో దక్షిణ తెలంగాణకు తీవ్ర నష్టం**

**'సాగర్'ను జగన్ ఆక్రమించినా పట్టించుకోని కెసిఆర్**

**ప్రాజెక్టులపై ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్**



ఆదివారం హైదరాబాద్‌లో ఇరిగేషన్‌పై మంత్రులు, ఎమ్మెల్యేలతో సమీక్ష చేస్తున్న సిఎం రేవంత్. చిత్రంలో డిప్యూటీ భట్టి

**హైదరాబాద్,ఫిబ్రవరి 11,ప్రభాతవార్త:** నీరే నిప్పుగమారి అసెంబ్లీలో మాటల మంటలు రగలబోతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ఘోరవైఫల్యం మేడిగడ్డ కుంగుబాటు, కృష్ణానది నీటివాటా పొందడంలో గత ప్రభుత్వం అనుసరించిన ఉదాసీనతను ప్రజల ముందు ఉంచడానికి శ్వేతపత్రం సోమవారం అసెంబ్లీలో విడులచేసేందుకు కసరత్తు ప్రారంభించింది శ్వేత పత్రంకు ముందే ఇఎన్‌సి మురళీధర్‌రావు రాజీనామా ఆమోదించారు. శ్వేతపత్రంకు ముందే గత నాలుగురోజులుగా కఠిన చర్యలకు ఉపక్రమించడంతలో రాష్ట్రంలో సంచలనంగా మారింది. నీటిపారుదలశాఖపై శ్వేతపత్రం విడుదల చేయబోతుండటంతో ఆదివారం ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ శాసనసభ్యలు శాసనమండలి సభ్యులతో సమావేశమై కీలకమైన అంశాలను చర్చించారు. ఇరిగేషన్ చర్చలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అనుసరించాల్సి న వ్యూహం పై ఎమ్మెల్యేలకు రేవంత్‌రెడ్డి మార్గనిర్దేశనం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్థకంగా ఎలా మారిందో కాంగ్రెస్ పార్టీనుంచి చట్టసభలలో ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులకు వివరించారు. కృష్ణాబోర్డుకు ప్రాజెక్టులు అప్పగించే విషయంలో నెలకొన్న వివాదం ఎలా మొదలైందో ప్రజా ప్రతినిధులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించారు. శ్వేతపత్రం >>2



# సాగు భూమి ఎంత! సాయమెంత?

### 20 లక్షల ఎకరాలకు అందని 'రైతుబంధు'

**లెక్కలు తీస్తున్న ఆర్థిక శాఖ**

**చిన్న, సన్నకారు రైతులకు మేలు చేసేలా పథకం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఇప్పుడున్న రైతుల్లో చాలా మంది రైతుబంధుకు దూరం కానున్నారు. ఆర్థిక శాఖ ఈ మేరకు సీఎం ఆదేశాలతో అసలైన రైతుల లెక్క తీస్తోంది. సాగులో ఉన్న భూముల వివరాల సేకరణకు క్షేత్రస్థాయిలో మదింపుకు సిద్ధమవుతున్నది. తద్వారా సాగు లెక్కలు తీయాలని నిర్ణయించింది. ఇది 20లక్షల ఎకరాలపై ప్రభావం మోపనుంది. రైతుబంధు సాయంపై సర్కార్ కీలక నిర్ణయం దిశగా సిద్ధమవుతోంది. విమర్శకులకు సమాధానం చేప్పేలా సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పలు నియంత్రణలతో అసలైన లబ్దిదారులకు, చిన్న, సన్నకారు రైతులకు మేలు చేసేలా ఈ పథకాన్ని సంస్కరించాలని యోచిస్తోంది. వ్యవసాయ పెట్టుబడి సాయం కోసం రైతులకు వరంగా గత ప్రభుత్వం 2018 మే 10న ప్రారంభించిన రైతుబంధు పథకంతో ఇప్పటికే 11 విడతల్లో రూ. 72, 910 కోట్లను రైతాంగానికి అందించారు. ఈ పథకంతో ప్రభుత్వ ఉద్యోగులు, ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, సీఎం, మంత్రులు ఇలా ప్రతీ ఒక్కరూ ఈ పథకంకింద రాష్ట్రంలో 2 ఎకరాల్లోపు రైతులు 42 లక్షలు, 5 ఎకరాల్లోపు రైతులు 11 లక్షలమంది, 5నుంచి 10 ఎకరాల్లోపు రైతులు 4.4 లక్షల మంది. 10ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణం కల్గిన రైతులు 94వేల మంది, 25 ఎకరాలకు మించిన రైతులు 6488మంది ఉన్నారు. ప్రస్తుతం 68.99లక్షల మందికి ప్రయోజనం అందుతోంది. 1,62,70,689 ఎకరాల వ్యవసాయ భూమికి సాయం అందుతోంది. రెండు విడతల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ. 15వేల చొప్పున సాయం అందించాలని నిర్ణయించింది. అయితే సాగు భూములకు మాత్రమే రైతుబంధు ఇచ్చి రైతులను, నిజమైన సాగు దారులకు ప్రయోజనం కల్గించాలని ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ఇదే విషయాన్ని సీఎం >>2



# 393 మంది ఎంపిడిఒల బదలీ

**ఇసి ఆదేశాలతో శరవేగంగా ప్రక్రియ**

**రెవెన్యూ, పోలీసు, పంచాయతిరాజ్ శాఖల్లో మొదలు**

**త్వరలో మిగిలిన శాఖలు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణతో ప్రత్యక్ష సంబంధం ఉన్న శాఖల్లో ఉద్యోగుల బదలీల పరంపర కొనసాగుతోంది. శనివారం రెవెన్యూ శాఖలో భారీగా బదలీలు జరగ్గా >>2

# 20 నుంచి బిజెపి 'విజయసంకల్ప' బస్సు యాత్ర

**రోజుకు 2, 3 అసెంబ్లీ సెగ్మెంట్లలో ప్రచారం**

**అన్ని ఎంపి సీట్లలో పోటీ: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



ఆదివారం హైదరాబాద్‌లో పోస్టర్ విడుదల చేసిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 20వ తేది నుంచి మార్చి 1వ తేది వరకు విజయసంకల్ప బస్సు యాత్ర చేపడుతున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. అందులో భాగంగానే ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో విజయసంకల్ప యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను కిషన్‌రెడ్డి విడుదల చేశారు. >>2

# రేపు మేడిగడ్డకు సిఎం, మంత్రులు

**అధికార, విపక్షాల పోటాపోటీ కార్యక్రమాలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** రాష్ట్రంలో ఈనెల 13వ తేదీన అధికార,ప్రతిపక్ష పార్టీలు పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం కృష్ణ ప్రాజెక్టులను కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు(కెఆర్‌ఎంబీ)కి అప్పగించడాన్ని నిరసిస్తూ కేంద్రం నుంచి తెలంగాణ సాగునీటి హక్కులను కాపాడేందుకు ఈనెల 13న నల్లగొండలో బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభను నిర్వహిస్తుండగా,ఆ సభకు కౌంటర్‌గా అదే రోజు రాష్ట్ర ప్రభుత్వం అన్ని పార్టీల ఎమ్మెల్యేలను మేడిగడ్డ సందర్శనకు తీసుకెళ్లనుంది. నిర్మాణ లోపాలు ఎత్తి చూపేందుకు కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీని 13న సిఎం రేవంత్, మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. బ్యారేజీ దెబ్బతిన్న ప్రాంతానికి చేరుకొనే విధంగా చదును పనులు చేస్తున్నారు. బ్యారేజీ దిగువన, తీరానికి వెళ్లే మార్గాలను సులభతరం చేస్తున్నారు. వ్యూపాయింట్ ప్రాంగణం వద్ద 3 వేల మంది కూర్చునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. అక్కడే నిర్మాణ లోపాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్,సభ నిర్వహించేఅవకాశంఉంది. భద్రతపరంగా ఆయా మార్గాల్లో పోలీస్ అధికారులు ప్రయాణించి పరిశీలించారు. కుంగిన చోట కొత్తగా నిర్మించేందుకు సుమారు రూ.1000 కోట్లు ఖర్చు అవుతుందని అధికారులు లెక్కలు వేశారు.



# అప్పుల ఊబిలో డిస్కంలు విలవిల

**రూ.84 వేల కోట్లు దాటనున్న రుణభారం**

**నెలకు రూ.11 వేల కోట్ల లోటు**

**గృహ జ్యోతికి మరో రూ.3,500 కోట్లు**

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు (డిస్కంలు) ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్నాయి. ఇప్పటికే పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిన డిస్కంలకు మరో 3 వేల కోట్ల రూపాయల రుణాలు చేసేందుకు రాష్ట్ర సర్కార్ తాజాగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అంతేకాకుండా గ్యారంటీగా ఉండేందుకు సైతం ముందుకు వచ్చింది. దీంతో డిస్కంల అప్పులు రూ.84,500 కోట్లకు చేరనున్నాయి. అధికారిక వివరాల ప్రకారం విద్యుత్ శాఖకు సంబంధించి ట్రాన్కో, జెన్కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ సంస్థల మొత్తం అప్పులు 2014-15 ఆర్థిక సంవత్సరంలో రూ.22,423 కోట్లు ఉండగా, ఇప్పుడవి రూ. 81,516 కోట్లకు చేరాయి. ఇందులో విద్యుత్ కొనుగోలు చేసినందుకు బిల్లుల చెల్లింపుల కోసం డిస్కంలు తీసుకున్న స్వల్పకాలిక రుణాలే రూ.30,406 కోట్లుగా ఉన్నాయి. ఈ స్వల్పకాలిక రుణాలకు గాను నెలకు వడ్డీ కింద రూ.1,000 కోట్ల అదనపు భారం పడుతోంది. ఈ పరిస్థితుల్లో డిస్కంల ఆదాయ, వ్యయం మధ్య లోటు రూ.11,058 కోట్లు ఉంది. ఇలా విద్యుత్ పంపిణీ సంస్థల నష్టాలు రూ.50,275 కోట్లకు చేరాయి. రాష్ట్ర వ్యాప్తంగా కరెంటు వినియోగం నిమిత్తం నెల నెలా బిల్లుల రూపంలో రూ.2,800 కోట్ల ఆదాయం వస్తోంది. ఇది కాకుండా ఎస్సీ, ఎస్టీ వర్గాలతో పాటు, వ్యవసాయానికి కరెంట్ ఉచితంగా అందిస్తున్నాయి. ఇందుకుగాను ప్రభుత్వం ప్రతీ నెలా 958 కోట్ల రూపాయలను డిస్కంలకు రీయింబర్స్‌మెంట్ చేస్తోంది. ఇవన్నీ కలిపితే నెల వారీ ఆదాయం రూ.3,758 కోట్లుగా ఉంది. ఇక వ్యయానికి సంబంధించి విద్యుత్ కొనుగోలు చేస్తున్నందుకు డిస్కంలు ప్రతీ నెలా 3,305 కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తోంది.ఇవి కాకుండా రాష్ట్రంలో >>2

## గ్రూప్-1 ఉద్యోగాల భర్తీకి లైన్ క్లియర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి11:** గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియను నిలిపివేసి కొత్త నోటిఫికేషన్ ఇవ్వాలన్న హైకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో గత ప్రభుత్వం వేసిన పిటీషన్ రేవంత్ సర్కార్ ఉపసంహరించుకుంది. సుప్రీంకోర్టు నుంచి పిటీషన్ ఉపసంహరించుకోవడంతో గ్రూప్-1 పోస్టుల భర్తీ ప్రక్రియ చేపేట్టుందుకు లైన్ క్లియర్ అయింది. గతంలో ప్రకటించిన 503 పోస్టులతో పాటు తాజాగా ఆర్థిక శాఖ నుంచి అనుమతి పొందిన 60 పోస్టులను కలుపుకుని మొత్తం 563 పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టేందుకు టిఎస్‌పిఎస్సీ త్వరలో నోటిఫికేషన్ ఇవ్వనుంది. దీంతో కొత్తవారు కూడా గ్రూప్-1 పరీక్షలు రాసేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు.



# మంత్రులు, అధికారులకు విద్యుత్ రాయితీలు కట్

**అసోం ముఖ్యమంత్రి వినూత్న నిర్ణయం**

**గువాహతి, ఫిబ్రవరి 11:** రాష్ట్రప్రభుత్వంలోని మంత్రులు, ప్రభుత్వ అధికారులకు విద్యుత్ రాయితీలు ఇచ్చేప్రసక్తిలేదని అస్సోం సీఎం హిమంత బిశ్వశర్మ ప్రకటించారు. ఇకపై మంత్రులు, ప్రభుత్వ అధికారుల క్వార్టర్లకు ప్రీపెయిడ్ మీటర్లు ఏర్పాటుచేసానతమని చెప్పారు. తద్వారా వారి జీతాలనుంచి సంబంధిత విద్యుత్‌ఛార్జీలు వసూలు చేస్తామని వెల్లడించారు. ఇదే అంశాన్ని ఆయన తన సోషల్‌మీడియా అకౌంట్‌పై పోస్టు >>2



ఆదివారం హైదరాబాద్‌లో సిఎం రేవంత్‌తో భేటీ అయిన బొంతు రామ్మోహన్

# కాంగ్రెస్‌లోకి 'బొంతు'!

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటీ**

**ఎంపి టిక్కెట్ కోసం యత్నాలు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఫిబ్రవరి11:** మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ కాంగ్రెస్‌లో చేరేందుకు సన్నద్ధమయ్యారు. ఈమేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఆయన మల్కాజ్‌గిరి లేదా సికింద్రాబాద్ నుంచి ఎంపీగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం ఇవ్వాలని సిఎం రేవంత్‌ను అడిగినట్లు సమాచారం. ఆయన సిఎం రేవంత్‌ను కలిసిన సందర్భంగా కాంగ్రెస్ నేతలతో పాటు ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి కూడా ఉన్నారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు,మాజీ మంత్రికెటిఆర్‌కు ఎంతో సన్నిహితంగా బొంతు రామ్మోహన్ >>2



మధ్యప్రదేశ్‌లోని ఝాబువలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ

# సాగు భూమి ఎంత! సాయమెంత?

>> రేవంత్‌రెడ్డి అధికారికంగా ప్రకటించారు. ప్రస్తుతం జాబితాలో ఉన్న వివరాల్లో సాగుకు దూరంగా పడావుగా ఉన్న భూములు, ఇండ్ల ప్లాట్లు, భూ సేకరణ చేసిన భూములు, ప్రాజెకుల్టకింద మునిగిన భూములకు కూడా ప్రభుత్వం రైతుబంధు జమ చేస్తూ వస్తోంది. దీంతో రాష్ట్రంలో వ్యవసాయ భూములకు డిమాండ్ పెరిగింది. పెట్టుబడి దారులు తమ పెట్టుబడులు సురక్షితంగా ఉంటాయని, పెరిగిన ధరలతో లాభాలొస్తాయనే విశ్వాసంతో తెలంగాణ భారీగా భూములను కొనుగోలు చేశారు. ఇందుకు కీలక కారణం ఏటా రెండు దశల్లో ప్రభుత్వం ఇచ్చే రైతుబంధు సాయమే కారణమని విశ్లేషకుల అభిప్రాయంగా కూడా ఉంది.

ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 1.62 కోట్ల ఎకరాల భూముల్లో కొండలు, గుట్టలు, రోడ్లు, పడావు భూములు, భూ సేకరణ పూర్తయిన భూములు, ఇతర అవసరాలకు రిజిస్ట్రేషన్లు జరిగి కన్వర్షన్ కాని భూములు ఇంకా అనేకం వ్యవసాయ భూములుగానే చెలామణి అవుతున్నాయి. దీంతో ఏటా రెండు దశల్లో ఇస్తున్న రైతుబంధు సాయం నిధులు పక్కదారి పడుతున్నాయని అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. తొలుత 10ఎకరాల్లోపు కటాఫ్‌గా నిర్ధేశించుకోవాలని రేవంత్ సర్కార్ నిర్ణయించగా, రైతులనుంచి ఇబ్బందొస్తాయని వెనక్కి తగ్గింది. నిజమైన రైతులకు పంట సాయం అందే లక్ష్యంతో తాజాగా సాగు భూములకే సాయమనే నియంత్రణను ముందుకు తెచ్చింది.

అయితే రాష్ట్రంలో ఈ విధానం అమలు చేస్తే పేద, చిన్న, సన్నకారు రైతులకే నష్టంగా మారనుందని నిపుణులు చెబుతున్నారు. ఇది వ్యవసాయం తీవ్ర ప్రభావం చూపించనుందని అంచనా వేస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఐదెకరాల లోపు భూములున్న రైతుల కమతాలు ఒకేచోట ఉండవని, వారికి నీటి వసతి కష్టమేనని చెబుతున్నారు. పెద్ద రైతులకు చెందిన కమతాలకు నీటి వసతి, ఇతర సౌకర్యాల కల్పన పెద్ద సమస్య కాదని అభిప్రాయపడుతున్నారు. దీంతో ప్రభుత్వ నిర్ణయం ఉత్తమమే అయినప్పటికీ అంతిమంగా దీంతో పేద రైతులే భారీగా నష్టపోనున్నారని అంచనా వేస్తున్నారు. గతేడాది చివరి విడతగా అప్పటి ప్రభుత్వం 1.52 కోట్ల ఎకరాలకు చెందిన 68.99లక్షల మంది రైతులకు రూ. 7624.74కోట్లను అందించింది. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 3ఎకరాల్లోపు రైతులకు ఇప్పటికే సాయం అందించారు. అయితే తాజా నిర్ణయంతో రైతులకు ఏ మేరకు నష్టం జరగనుందనే వివరాలను అధికరులు రెడీ చేస్తున్నారు. గతంలో ఇచ్చిన్నట్లుగా ఎడా పెడా కాకుండా నిజమైన సాగుకే సాయం అందించాలని ప్రభుత్వ యోచనగా ఉంది.

# అప్పుల ఊబిలో డిస్కంలు విలవిల

>> విద్యుత్‌కు డిమాండ్ పెరిగిన (పీక్) సమయంలో దాని కొనుగోలుకు అదనంగా నిధులు ఖర్చు చేయాల్సిన పరిస్థితి తప్పనిసరి. ముఖ్యంగా నిరంతరాయంగా 24 గంటల సరఫరాకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం రాష్ట్రానికి సొంతంగా లేకపోవడంతో బయట పవర్ ఎక్ఛేంజ్‌లు, ఇతర జెన్కోల నుండి కొనుగోలు చేయడం తప్పనిసరి అయింది. ఈ నేపథ్యంలో విద్యుత్ ఎక్ఛేంజ్‌లో కరెంటు కొనుగోలు కోసం నెలకు దాదాపుగా 500 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నాయి. థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు అవసరమైన బొగ్గును రోజూ దాదాపు 50 వేల టన్నుల వరకూ విద్యుత్ ఉత్పత్తి సంస్థలు కొనుగోలు చేస్తున్నాయి. ఈ బొగ్గును గనుల నుండి థర్మల్ కేంద్రాలకు రవాణా చేసినందుకుగాను టన్నుకు 240 రూపాయలు అదనపు ఖర్చవుతోంది. ఈ బొగ్గు కొనుగోలు నిమిత్తం ఒక్క సింగరేణికే 6,800 కోట్ల రూపాయలను టిఎస్ జెన్కో బకాయి పడింది. వీటితో పాటుగా, గతంలో తీసుకున్న అప్పులు, వడ్డీల వాయిదాలకు గాను నెలకు 1,457 కోట్ల రూపాయలను విధిగా విద్యుత్ సంస్థలు కట్టాల్సి ఉంది. తాజాగా 200 యూనిట్ల ఉచిత కరెంట్ డిస్కంలకు మరింత భారం కానుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. రేషన్ కార్డుదారులకు 200 యూనిట్ల వరకూ ఉచిత విద్యుత్ విద్యుత్ సరఫరా చేసినట్లయితే దీని నిమిత్తం డిస్కంలకు అదనంగా 3,500 కోట్ల రూపాయల వరకూ భారం పడుతోందని అంచనా. అయితే ఇప్పటికే రాష్ట్ర ఖజానా ఆర్థిక క్లిష్టంగా ఉండటంతో విద్యుత్ రాయితీని ఎప్పటికప్పుడు డిస్కంలకు చెల్లిస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా ఉందని ఎస్పీడీసీఎల్‌కు చెందిన సీనియర్ అధికారి ఒకరు వ్యాఖ్యానించడం విశేషం.

# మంత్రులు, అధికారులకు విద్యుత్ రాయితీలు కట్

>> చేసారు. అసాట్సంలో ఇకపై ఏ మంత్రి అధికారి లేదా ప్రభుత్వ ఉద్యోగికి విద్యుత్ రాయితీ ఇవ్వబోమని ప్రకటించారు. మంత్రుల క్వార్టర్లు, కాలనీలు, నివాసాలతోపాటు ప్రభుత్వ క్వార్టర్లలోప్రీపెయిడ్‌మీటర్లు బిగించాలని విద్యుత్‌శాఖను ఆదేశించినట్లు సీఎం హిమంత బిశ్వశర్మ తెలిపారు. ఈనేపథ్యంలో వారందరి నెలవారీ జీతాలనుంచి విద్యుత్ బిల్లు ఛార్జీలను నామమాత్రంగా మినహాయిస్తామని వెల్లడించారు. విద్యుత్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:11/02/24

DAY - SINGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 744544
2nd Prize Rs.7000/- 72638
3rd Prize Rs.3500/-
14805 32724 33419 35953 43540
62734 88984 89114 90418 97962
4th Prize Rs.200/-
0255 1647 3388 3868 4613 5737 5940
6599 6643 8110
5th Prize Rs.100/-
0690 1888 2782 2918 3198 3322 3905
5100 5585 6171
6th Prize Rs.50/-
0102 1822 2942 4515 6132 7348 9434
0185 1896 3149 4646 6173 7422 9582
0272 1984 3165 4688 6446 7455 9678
0537 2265 3229 5027 6479 7892 9771
0564 2286 3418 5270 6524 8133 9785
0770 2505 3424 5294 6641 8160 9803
0931 2543 3488 5426 6789 8262 9816
0992 2649 3546 5666 6811 8293 9834
1073 2675 3612 5692 6870 8340 9874
1096 2764 3749 5762 6948 8629 9969
1383 2771 3796 5768 7007 8743
1420 2813 3832 5945 7033 8937
1443 2861 3878 5978 7037 9088
1458 2929 3949 5989 7187 9272
1493 2931 4477 6059 7302 9384

DAY - KUIL SERIES Dr No:225
1st Prize Rs.100000/- 485293
2nd Prize Rs.7000/- 29835
3rd Prize Rs.3500/-
03782 08357 13490 55273 57380
76263 85046 93349 93621 97155
4th Prize Rs.200/-
1064 3426 4453 4475 5291 6312 6764
7073 8005 9589
5th Prize Rs.100/-
0752 2213 3831 7549 7550 7567 8690
9087 9480 9848
6th Prize Rs.50/-
0009 0850 1769 3600 5490 7077 9326
0147 0901 1775 3672 5507 7333 9331
0295 0960 1787 3740 5615 7748 9468
0300 1026 2037 3786 5665 7830 9595
0333 1036 2039 4302 5797 7960 9648
0348 1118 2198 4373 5801 8040 9700
0381 1180 2237 4374 6003 8123 9706
0422 1257 2401 4532 6056 8180 9850
0461 1263 2418 4559 6283 8535 9889
0564 1522 2522 4608 6515 8728 9983
0568 1645 2681 4610 6531 8847
0701 1697 2868 4665 6544 8851
0717 1711 2962 4726 6667 8864
0811 1741 3013 4740 6956 8886
0835 1760 3563 5354 6987 9035

ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:11/02/24

DAY - ROSA SERIES Dr No:225
1st Prize Rs.100000/- 557359
2nd Prize Rs.7000/- 23313
3rd Prize Rs.3500/-
01237 01831 16427 20586 30994
79532 82518 93623 94857 96827
4th Prize Rs.200/-
0568 4631 4710 5244 5589 7002 7139
8572 9398 9407
5th Prize Rs.100/-
0183 1186 2595 2772 4229 5342 5826
6483 6528 9213
6th Prize Rs.50/-
0005 1650 2926 4069 5759 7446 8924
0050 1780 2946 4106 5779 7503 8943
0199 1830 3050 4276 5782 7524 8960
0250 2022 3362 4444 5882 7625 8982
0427 2044 3470 4517 6258 7658 9007
0722 2062 3510 4581 6261 7919 9051
0893 2121 3525 4696 6317 7978 9093
0975 2136 3639 4835 6384 8355 9140
1114 2416 3686 4847 6548 8385 9267
1185 2495 3692 4917 6577 8413 9644
1235 2546 3743 5133 6821 8464
1349 2644 3767 5286 6834 8655
1446 2821 3836 5332 6981 8656
1564 2901 3972 5493 7042 8745
1608 2924 3996 5654 7317 8815

DAY - DEAR SERIES Dr No:225
1st Prize Rs.100000/- 961485
2nd Prize Rs.7000/- 48917
3rd Prize Rs.3500/-
18209 24565 37078 38488 48146
59478 75474 75704 80082 93561
4th Prize Rs.200/-
1073 1852 3018 3765 4187 4196 6004
6427 8752 9403
5th Prize Rs.100/-
0045 0526 0642 1341 3799 3806 5426
7286 9507 9632
6th Prize Rs.50/-
0019 1306 2983 3945 5638 7033 8775
0055 1548 2991 3979 5668 7055 8843
0083 1727 3069 3992 5851 7279 9134
0222 1742 3126 4087 5897 7287 9157
0242 1761 3163 4149 6040 7333 9226
0317 1848 3178 4156 6145 7688 9540
0418 2040 3312 4499 6214 7696 9551
0450 2051 3504 4597 6334 7720 9566
0659 2055 3568 4682 6362 7909 9947
0951 2343 3634 4758 6399 7915 9957
0968 2433 3822 4812 6456 7975
1010 2734 3849 5203 6552 8150
1096 2788 3872 5226 6569 8325
1276 2858 3897 5271 6837 8533
1287 2873 3907 5576 7019 8738

THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:11/02/24

DAY - THANGAM SERIES Dr No:225
1st Prize Rs.100000/- 329266
2nd Prize Rs.7000/- 95361
3rd Prize Rs.3500/-
08463 15613 20053 31547 51150
52842 52945 73818 78848 88551
4th Prize Rs.200/-
0784 1232 2151 2569 3864 5062 5364
6188 7543 9440
5th Prize Rs.100/-
1076 2952 3806 4625 5469 6559 6801
6994 7759 9951
6th Prize Rs.50/-
0054 1390 3588 4629 5932 7498 9407
0058 1573 3611 4698 5962 7707 9460
0482 1619 3642 4700 6071 7746 9474
0545 1647 3713 4714 6158 7841 9536
0562 1656 3745 4964 6167 7867 9577
0563 1662 3784 5025 6217 7880 9733
0614 1702 3790 5106 6306 8126 9767
0656 1728 3814 5146 6311 8269 9854
0772 1979 3838 5152 6520 8717 9876
0972 2030 3889 5310 6530 8748 9906
1016 2319 4188 5437 6690 8961
1156 2330 4263 5569 6793 9051
1223 2413 4303 5624 6876 9192
1244 2948 4519 5675 7088 9299
1383 3037 4536 5687 7483 9365

DAY - VAIRAM SERIES Dr No:84
1st Prize Rs.50000/- 638338
2nd Prize Rs.7000/- 49283
3rd Prize Rs.3500/-
02989 07883 08465 09349 41883
47391 50127 75494 80825 82378
4th Prize Rs.200/-
0100 1339 3646 4437 5320 5414 6420
7110 7894 8902
5th Prize Rs.100/-
0705 1287 1364 1398 1652 2182 3117
5439 8081 8247
6th Prize Rs.50/-
0034 2405 3293 4762 6195 7693 9193
0277 2444 3589 4853 6395 7721 9309
0558 2576 3754 4881 6492 7872 9317
0711 2583 4022 4941 6501 7933 9388
0975 2751 4029 4954 6556 8079 9399
0982 2791 4032 4966 6663 8216 9432
1056 2802 4033 5081 6801 8316 9569
1245 2813 4076 5164 6832 8406 9758
1393 2830 4220 5275 7220 8411 9795
1408 2922 4376 5437 7344 8600 9803
2002 3031 4401 5479 7479 8705
2083 3108 4410 5566 7499 8918
2085 3124 4471 5975 7544 8949
2105 3167 4558 6113 7600 9143
2156 3197 4700 6140 7628 9163

NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:11/02/24

DAY - NALLANERAM SERIES Dr No:225
1st Prize Rs.50000/- 117100
2nd Prize Rs.7000/- 86672
3rd Prize Rs.3500/-
13499 21483 44736 56459 59991
60653 63287 63489 74549 90172
4th Prize Rs.200/-
0520 0604 2318 2442 3474 4498 4602
5476 6397 9145
5th Prize Rs.100/-
1004 1391 1540 4525 5324 6166 6524
6735 7463 9874
6th Prize Rs.50/-
0002 0975 1993 3221 4974 6621 8514
0059 1045 2002 3250 5072 6691 8689
0205 1065 2046 3272 5103 6755 8714
0239 1132 2101 3276 5436 7109 8893
0270 1205 2120 3605 5491 7244 8914
0341 1216 2288 3677 5637 7278 9036
0349 1361 2290 3731 5886 7426 9240
0363 1456 2394 3795 5940 7431 9408
0507 1512 2435 4030 5959 7579 9411
0519 1665 2595 4199 6352 7958 9931
0746 1676 2645 4535 6354 7977
0916 1699 2667 4560 6434 8273
0936 1791 2721 4762 6471 8337
0944 1861 2731 4883 6570 8448
0953 1966 3130 4931 6618 8452

DAY - MANI SERIES Dr No:84
1st Prize Rs.50000/- 262781
2nd Prize Rs.7000/- 00275
3rd Prize Rs.3500/-
22248 30598 48598 61181 70969
73143 85057 89508 90779 96333
4th Prize Rs.200/-
0347 2003 2633 3218 7164 7676 7733
9147 9557 9881
5th Prize Rs.100/-
0934 1005 2612 2839 2995 5645 7638
8733 8939 9420
6th Prize Rs.50/-
0094 0965 2496 4094 5365 6844 8754
0096 0978 2573 4096 5399 6882 8928
0156 1085 2750 4140 5517 6889 9108
0176 1147 2783 4142 5582 6920 9146
0208 1251 2785 4208 5620 7099 9307
0245 1288 3247 4463 5668 7310 9461
0258 1297 3319 4510 5778 7368 9629
0280 1306 3361 4542 5803 7509 9661
0315 1491 3683 4660 6018 7666 9911
0324 1584 3752 4781 6037 7911 9963
0421 1616 3753 4785 6079 7959
0460 1642 3754 4928 6226 8154
0526 1867 3949 4980 6306 8203
0547 2024 4060 5149 6351 8234
0745 2263 4091 5338 6670 8474

KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:11/02/24

DAY - KUMARAN SERIES Dr No:225
1st Prize Rs.50000/- 825666
2nd Prize Rs.7000/- 79338
3rd Prize Rs.3500/-
12163 24513 35972 36598 44018
62673 74967 81828 89965 94802
4th Prize Rs.200/-
0559 1209 2176 6679 7213 7262 7313
7571 7591 9695
5th Prize Rs.100/-
0488 0711 0739 3526 3939 4053 5178
7620 8639 8912
6th Prize Rs.50/-
0086 1638 3248 4965 6838 8056 9192
0430 1660 3498 5188 6966 8124 9205
0538 1682 3631 5233 6981 8135 9206
0570 1765 3778 5270 7151 8326 9366
0664 1788 3800 5417 7216 8381 9502
0726 1829 4034 5440 7363 8435 9563
0732 1876 4044 5568 7521 8482 9618
0779 2090 4280 5980 7638 8559 9685
0948 2191 4339 6026 7701 8820 9715
0988 2415 4422 6286 7705 8859 9816
1006 2565 4451 6407 7807 8880
1068 2701 4493 6469 7839 8927
1236 2894 4593 6479 7929 8950
1473 3105 4676 6585 7960 8976
1492 3186 4935 6709 7988 9065

DAY - VISHNU SERIES Dr No:225
1st Prize Rs.50000/- 548976
2nd Prize Rs.7000/- 75457
3rd Prize Rs.3500/-
14776 21646 28833 37758 38886
45984 52370 65287 87894 97918
4th Prize Rs.200/-
0023 1985 2554 3193 3694 3706 4344
5052 5612 9946
5th Prize Rs.100/-
0474 1975 3905 3939 5538 6265 7711
8437 8473 9147
6th Prize Rs.50/-
0072 1630 2721 4025 6046 6880 9063
0299 1671 2806 4145 6065 7184 9390
0300 1873 2877 4208 6113 7418 9472
0426 1990 2884 4243 6140 7590 9517
0633 2030 3221 4306 6179 7880 9595
0756 2036 3230 4342 6206 7953 9640
0785 2190 3302 4425 6208 8217 9801
0794 2260 3535 4490 6326 8274 9901
0843 2306 3675 4645 6392 8278 9936
0867 2334 3682 4661 6403 8339 9966
0874 2440 3745 4682 6410 8523
0898 2498 3873 4730 6447 8649
1392 2552 3888 4917 6602 8859
1496 2698 3936 4958 6719 8939
1577 2711 3975 5465 6819 9023

SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:11/02/24

SWARNALAXMI SERIES Dr No:225
1st Prize Rs.50000/- 685232
2nd Prize Rs.7000/- 96384
3rd Prize Rs.3500/-
17331 17799 28224 39510 41791
52386 52841 63750 74477 85841
4th Prize Rs.200/-
1241 2377 2644 3089 3172 5162 6059
8118 9356 9903
5th Prize Rs.100/-
1089 1506 2017 3796 4014 4628 5938
6195 6977 9297
6th Prize Rs.50/-
0308 2051 3817 4610 6050 8052 9407
0332 2055 3833 4675 6323 8233 9413
0500 2144 3895 4766 6383 8300 9454
0579 2147 3937 4888 6471 8419 9508
0685 2178 3967 4919 6731 8655 9563
0848 2502 4051 4924 6801 8676 9629
1045 2617 4105 5165 6958 8762 9692
1340 2907 4119 5340 7278 8961 9737
1378 3047 4257 5507 7359 9106 9835
1390 3074 4272 5571 7442 9275 9858
1446 3329 4323 5802 7515 9292
1680 3378 4409 5846 7678 9325
1683 3399 4484 5940 7833 9328
1789 3511 4552 5979 7987 9388
1953 3632 4560 6036 8023 9394

DAY - LION SERIES Dr No:84
1st Prize Rs.50000/- 262785
2nd Prize Rs.7000/- 95219
3rd Prize Rs.3500/-
16424 27996 38907 49890 51617
62262 73204 84386 84959 95956
4th Prize Rs.200/-
0634 0647 0753 2494 2992 3317 4552
5195 5518 9209
5th Prize Rs.100/-
3308 3490 3642 4320 4401 4820 6593
6631 7179 7393
6th Prize Rs.50/-
0037 1312 2399 3921 5517 7436 9028
0077 1349 2428 4104 6028 7473 9032
0093 1440 2602 4264 6036 7505 9034
0124 1463 2681 4302 6098 7845 9126
0136 1508 3017 4421 6189 7909 9299
0361 1511 3044 4489 6311 7981 9573
0457 1585 3161 4495 6389 8346 9819
0585 1602 3394 4571 6412 8361 9920
0610 1675 3400 4737 6496 8427 9931
0979 1688 3483 4762 6521 8549 9967
0987 1919 3692 4987 6813 8805
1146 2070 3719 5118 6912 8883
1184 2121 3802 5158 7211 8910
1227 2198 3812 5235 7278 8951
1254 2310 3871 5379 7424 9016

# బిగుస్తున్న ఉచ్చు

>> ఐఎఎస్ అధికారుల పాత్రపై నిగ్గు తేల్చేందుకు ఎసిబి రెడీ అవుతోంది. శివబాలకృష్ణ హెచ్ఎండిఎలో డైరక్టర్‌గానూ రెరా కార్యదర్శిగాను సుధీర్ఘకాలం పనిచేయడం తెలిసిందే. ఈ క్రమంలో అతను వందల సంఖ్యలో ఫైళ్లను క్లియర్ చేయడం విదితమే. ఇందులో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తరువా త, పోలింగ్ పూర్తయి, ఫలితాలు వెలువడేందుకు రెండు రోజుల ముందు వరకు కొన్ని ఫైళ్లను హడావిడిగా ఆమోదించినట్లు ఎసిబి గుర్తించింది. ఇలా హడావిడి గా ఈ ఫైళ్లను క్లియర్ చేయడం వెనుక గ ల కారణాలపై ఎసిబి విచారించగా దీని వెనుక అప్పట్లో ప్రభుత్వంలో అన్నీతామై వ్యవహరించిన ఇద్దరు సీనియర్ ఐఎఎస్ అధికారులతో పాటు నాటి మంత్రి ఒకరు ఒ త్తిడి చేయడంతోనే వీటి క్లియరెన్స్ అయ్యిందని చెప్పడంతో ఇందులోని నిజానిజాలను వెలికి తీసేందుకు ఎసిబి అధికారులు సిద్ధమవుతున్నారు. ఇందులో భాగంగా అప ్పట్లో హెచ్ఎండిఎ కమిషనర్‌గా వ్యవహరించిన సీనియర్ ఐఎఎస్ అధికారి అరవింద్ కుమార్‌ను విచారించాలని ఎసిబి నిర్ణయించినట్లు తెలిసింది. శివబాలకృష్ణ ఇచ్చిన వాంగ్మూలం, నేరాంగీకార పత్రం ఆధారంగా సీనియర్ ఐఎఎస్ అధిఇకారి అరవింద్ కుమార్‌కు సర్కారు అనుమతితో సిఆర్‌పిసి 161 కింద నోటీసులు ఇచ్చి అనంతరం ఆయన వాంగ్మూలం తీసుకోవాలని ఎసిబి భావిస్తోంది. ఈ విషయమై న్యాయ నిపుణుల సలహా తీసుకుని ఒకటి రెండు రోజుల్లో అరవింద్ కుమార్‌కు ఎసిబి అధికారులు నోటీసులు జారీ చేసే వీలుందని సమాచారం. దీనికి సంబంధించిన నివేదికను ఎసిబి అధికారులు ప్రభుత్వానికి ఇచ్చినట్లు సమాచారం. రియల్ ఎస్టేట్ రంగంలో బడా బాబులకు సంబంధించిన ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో తాను ఏనాడు ఏకపక్షంగా వ్యవహ రించ లేదని, అంతా అరవింద్ కుమార్ ఆదేశాలతోనే నడుచుకున్నానని, దీం తో పాటు నాటి ఓ మంత్రి కూడా ఒత్తిడి చేసేవాడని శివబాలకృష్ణ ఎసిబికి చెప్పడం సంచల నం రేపుతోంది. రియల్ ఎస్టేట్‌లో కీలక ఫైళ్ల ఆమోదం తరువాత సదరు రి యల్టర్లు తనకు ఇచ్చిన లంచాల సొమ్ములో అరవింద్ కుమార్ వాటాను తానే స్వయంగా ఆ యనకు అందజేసినట్లు శివబాలకృష్ణ చెప్పడం మరింత సంచలనం రేపింది. ఇందుకు సంబంధించి ఇద్దరి మధ్య సాగిన సంభాషణలను ఎసిబి సంపాదించినట్లు తెలిసింది. అరవింద్ కుమార్‌తో శివబాకృష్ణ తరచూ వాట్సాప్ కాల్స్ మాట్లాడే వాడ ని, ఇదే సమయంలో తన బినామీలుగా వున్న సోదరుడు శివనవీన్ కుమార్ సహ ఇతరులతో నూ ఇదే విధంగా మాట్లాడినట్లు ఎసిబి గుర్తించింది. బినామీ ఆస్తులను స క్రమార్జనగా మార్చుకునేందుకు శివబాలకృష్ణ ఎంచుకున్న పద్ధతులు సైతం ఎసిబిని ఆశ్చర్య పరిచింది.

ఇదిలావుండగా శివబాలకృష్ణ గోల్‌మాల్ వ్యవహారంలో అతని అక్రమాలు కోర్టులో నిలవాలన్నా, అతనికి శిక్ష పడాలన్నా బలమైన సాక్ష్యాలు, ఆధారాలు అవసరం అవ డంతో వీటిని సేకరించే పనిలో ఎసిబి అధికారులు నిమగ్నమయ్యారు. ఈ క్రమంలోనే శివబాలకృష్ణ 2016 నుంచి ఇప్పటి వరకు వాడిన సెల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, టా బ్‌లను ఎసిబి అధికారులు జప్తు చేశారు. దీంతో పాటు అతని కుటుంబ సభ్యులు వాడిన ఎలక్ట్రానిక్ వస్తువులను సైతం స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 10 సెల్‌ఫో న్లు, తొమ్మిది ల్యాప్‌టాప్‌లు, 10 పెన్ డ్రైవ్‌లు, మూడు మెమోరీ కార్డులు, ఒక హార్డ్ డిస్క్‌ను ఎసిబి అధికారులు జప్తు చేశారు. వీటిని ఎనిమిదేళ్ల కాలంలో శివబాలకృష్ణ వాడినట్లు తేలింది. ఇదే సమయంలో తన అక్రమాస్తుల వివరాలను శివబాలకృష్ణ ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్లలో దాచినట్లు ఎసిబి గుర్తించింది. వీటిని పరిశీలించిన ఎసిబి అధి కారులకు చాలా వా టిలో ఎలాంటి సమాచారం లేదని తేలడంతో వాటిని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపాలని నిర్ణయించింది. 2012 నుంచి శివబాలకృష్ణ ఆదాయాన్ని పరిగణలోకి తీసుకున్న ఎసిబి అప్పటి నుంచి అతను వాడిన సెల్‌ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువుల జాబితాను సేకరించసాగారు. అయితే 2016 నుంచి మా త్రమే అతని సెల్‌ఫోన్లు లభ్యమయ్యాయి. ఇక శివబాలకృష్ణ కుటుంబ సభ్యులు వాడిన 31 ఎలక్ట్రానిక్ వస్తువులను కూడా ఎసిబి అధికారులు జప్తు చేశారు. వీటిలోని సమాచారాన్ని విశ్లేషిస్తున్నారు.



ఆదివారం అయోధ్యలోని 'బాలక్‌రామ్' ఆలయాన్ని సందర్శించిన యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్, అసెంబ్లీ స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర నాయకులు

# నేడు సభలో 'వాటర్ వార్'

>> ప్రవేశపెట్టినాక ఈనెల 13న కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రిమండలి,ఎమ్మెల్యేలతో సందర్శించనున్నారు. సందర్శన సందర్భంగా ఎమ్మెల్యేలు ఏఏ అంశాలు గుర్తించి ప్రజలకు కాళేశ్వరం వైఫల్యం గురించి అవగాహన పెంచేందుకు పలు వేదికలపై వివరించే విధంగా తర్ఫీదును ఇవ్వడానికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వివరించేందుకు ఏర్పాటు చేశారు. కృష్ణానది నీటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బేసిన్ బయటి ప్రాంతాలకు తరలిస్తున్నా గత తెలంగాణ పాలకులు మౌనంగా ఉన్నారని దీనితో దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలిపారు. కెసిఆర్‌కు రాజకీయ పునర్జన్మ ఇచ్చిన పాలమూరుకు కెసిఆర్ ఏం చేయకపోగా తీవ్ర అన్యాయం చేశారని పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు 25వేల కోట్లు వెచ్చించి ఒక్క ఎకరాకు కూడా నీరు ఇవ్వని దౌర్భాగ్య చరిత్ర గత ప్రభుత్వంది. కోయిల్‌సాగర్, జూరాల,భీమాఫేజ్-1భీమా ఫేజ్-2పాలమూరును కాంగ్రెస్ గతంలో నీటి వసతి కల్పించింది. కేసిఆర్ బేసిన్‌లు లేవు బేషజాలు లేవు అంటూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి కమిట్‌మెంట్ ఇవ్వడం వల్లే ప్రతిరోజు 12టిఎంసిలను ఏపికి తరించుకొని పోతున్నాడని సాగర్‌ను జగన్ ఆక్రమించినా కెసిఆర్ పట్టించుకోలేదని వివరించారు.కెఆర్ఎంబి కి ప్రాజెక్టును అప్పగించింది గత ప్రభుత్వం అని ఆయన అన్నారు.నీటపారుదల శాఖ ప్రక్షాళన చేయడం కోసం తీనుసకొనే కఠిన చర్యలు ఎంత దూరం పోతాయో అనే భయం ఇటు అధికారులకు అటు ప్రధాన ప్రతిపక్షంలో నెలకొంది.

తెలంగాణ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి గత ప్రభుత్వ హయాంలో జరిగిన లోపాలను అభివృద్ధిపై కనబరిచిన ఉదాసీనతను పవర్ పాయింట్ ప్రెజెంటషన్ ద్వారా కాంగ్రెస్ సిఎల్‌పి సమావేశంలో వివరించారు.హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నీటిపారుదలశాఖ మంత్రి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ సుదీర్ఘంగా చేశారు. ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టీ విక్రమార్క మంత్రిమండలి సభ్యులు హాజరైనారు. ప్రజాభవన్‌లో నీటిపారుదలశాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అనుసరించేవిధానం వివరించారు. కెఆర్ఎంబికి కృష్ణానది అప్పగించే అంశంపై ప్రజాప్రతినిధులకు గత పాలకుల తీరును పూర్తిగా అవగాహన కల్పించారు.నీటిపారుదలశాఖ తీరు తెన్నులు వివరించారు.

# 20 నుంచి బిజెపి 'విజయసంకల్ప' బస్సు యాత్ర

>> ఈకార్యక్రమంలో ఎంపి డా.లక్ష్మణ్, మాజీ ఎంపి జితేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్, రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి, అధికార ప్రతినిధులు ఎన్‌వి సుభాష్, రాణిరుద్రమలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశ ప్రజలందరూ నరేంద్రమోడి నాయకత్వంలో మూడోసారి అధికారంలోకి రావాలని, బిజెపిని బలపరచాలన్న ఆలోచనతో ఉన్నారన్నారు.

తెలంగాణలో అన్ని స్థానాల్లో బిజెపి పోటీ చేస్తుందన్నారు. కేంద్రంలో మోడి ప్రభుత్వం ఏర్పడేలా తెలంగాణ ప్రజలు భాగస్వామ్యం అయ్యేలా ప్రజల మద్దతు కూడగట్టడం కోసం ప్రజల ఆశీస్సులు తీసుకోవడం కోసం రాష్ట్ర శాఖ ఐదు బస్సులు నిర్వహించాలని పార్టీ నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 20వ తేదిన ప్రారంభమైన యాత్ర మార్చి 1వ తేది వరకు కొనసాగుతుందన్నారు. యాత్ర 5 ప్రాంతాలలో జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలు, మండలలో కొనసాగుతుందన్నారు. ఈ యాత్ర ప్రతి రోజు రెండు, మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి మండల కేంద్రంలో, అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో, జిల్లా కేంద్రాల్లో రోడ్ షోలు ఉంటాయన్నారు. యాత్రలో పార్టీ ముఖ్యనేతలు పాల్గొంటారన్నారు. ఈ ఐదు యాత్రలు భాగ్యనగరంలో కలిసేవిధంగా రూపొందించడం జరిగిందన్నారు. మండల, అసెంబ్లీ, జిల్లాల వారీగా సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు.

తెలంగాణలో 17 సీట్లకు 17 సీట్లు గెలవడమే లక్ష్యం అన్నారు. హైదరాబాద్ సీటును సైతం బిజెపి గెలుస్తుందన్నారు. తెలంగాణలో బిజెపి, కాంగ్రెస్ మధ్యేపోటీ అన్నారు. గత పార్లమెంటు ఎన్నికల్లో నాలుగు సీట్లు గెలుచుకున్న బిజెపి ఈ సారి మెజారిటీ సీట్లను గెలుచుకుంటుందన్నారు. యుపిఏ హయాంలో అవినీతి కేసుల్లో కేంద్ర మంత్రులు సైతం ఉన్నారన్నారు. నరేంద్రమోడి పాలనకు మద్దతుగా తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలు బిజెపిని ఆదరించాలని కోరుతున్నామన్నారు.

కొమురంభీం యాత్ర-1 ఆదిలాబాద్, పెద్దపల్లి, నిజామాబాద్, శాతవాహన యాత్ర-2 కరీంనగర్, మెదక్, జహీరాబాద్, చేవెళ్ల, కాకతీయ యాత్ర-3 ఖమ్మం, వరంగల్, మహబుబాబాద్, భాగ్యనగరయాత్ర-4 భువనగిరి, హైదరాబాద్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, కృష్ణమ్మయాత్ర-5 మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్గొండ.

## వారం - వర్జ్యం

తేది : 12-02-2024, సోమవారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, శుక్లపక్షం
తదియ సా.5.45, పూర్వాభాద్ర మ.2.56
వ.రా.11.35-1.02, దు.మ.12.53-1.39
2) మ.3.11-3.57 ధనిష్ట కార్తె
శుభసమయం ఉ.9.10-9.40
రాహుకాలం-ఉ.7.30-9.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** సెల్ఫ్‌డ్రైవింగ్ పట్ల జాగ్రత్తలు వహించండి. సంఘ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృషభం:** ఎదుటి వారిని నమ్మి మోసపోయే అవకాశాలు ఉన్నాయి. జాగ్రత్త వహించండి.

**మిథునం:** అప్రయత్నంగా అందివచ్చిన అవకాశం నూతన ఉత్సాహం కలిగిస్తుంది.

**కర్కాటకం:** మీడియావల్ల లాభపడే అవకాశాలు ఉన్నాయి. రాజకీయ సభలు, సమావేశాలలో పాల్గొంటారు.

**సింహం:** కారణం లేని నిష్కారణమైన అసంతృప్తి నెలకొని ఉంటుంది. నూతన పరిచయాలు.

**కన్య:** ప్రభుత్వం నుండి రావలసిన మీరు చేసిన పనుల తాలూకు బిల్స్ మీచేతికి అందివస్తాయి.

**తుల:** ఆర్థికపరమైనటు వంటి ఒత్తిడి తాత్కాలికంగా ఏర్పడుతుంది. ఉద్యోగులకు పదోన్నతుల సూచన.

**వృశ్చికం:** వృత్తిపరంగా అభివృద్ధి సాధిస్తారు. తనఖాలు విడిపిస్తారు. ఆరోగ్య నియమాలు పాటించండి.

**ధనుస్సు:** మీ మేధస్సు నలుగురిలో ప్రశంసించబడుతుంది. ఆర్థిక ఒడిదుడుకులు చికాకు కలిగిస్తాయి.

**మకరం:** గృహావసరాల ఖర్చులు మితిమీరుతాయి. వాయిదా పద్ధతులలో కొన్ని కొనుగోళ్ళు చేస్తారు.

**కుంభం:** వ్యక్తిగత బంధుత్వాలకు అతీతంగా వ్యవహరించండి. నూతన వ్యాపారాలు విస్తరిస్తాయి.

**మీనం:** ఉన్నతాధికారుల వలన కొంత ఇబ్బంది కలుగుతుంది. ఆలోచనలలో స్పష్టత లోపిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోం, హైదరాబాద్

# ఎంపిడిఓల బదలీ

>> ఆదివారం పంచాయ తీరాజ్ శాఖ పరిధిలోని కీలకమైన ఎంపీడీవో(మండల పరిషత్ అభివృద్ధి అధికారులు)లను బదలీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 395 మంది ఎంపీడీ వోలను ఒకేదశలో బదలీ చేస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో సొంత జిల్లాలో పనిచేసునతన్న ఎంపీడీవోలను, మూడేళ్లఉగా ఒక స్థానంలో విధులు నిర్వహిస్తూ లాంగ్ స్టాండింగ్‌లో ఉన్న ధికారులను ఇతర జిల్లాలకు బదలీ చేస్తూ ఆదేశాలు వెలువరించింది. ఈసీ మార్గదర్శకాలు, ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం వరుసగా బదలీలు చేయాలని నిర్ణయించింది. సోమవారంనుంచి వరుసగా వివిధ శాఖల్లో బదలీలను చేపట్టనున్నారు. రెండు రోజులుగా పలు జిల్లాల్లో సీఐలు, సబ్ ఇన్‌స్పెక్టర్ల బదలీ పరంపర జోరుగా జరుగుతోంది. ఇక ఎక్సైజ్, వాణిజ్య పన్నులు తదితర శాఖల్లో ఉద్యోగులకు స్థానచలనం కల్గించనున్నారు. మొత్తంమీద ఎన్నికల నిర్వహణలో ప్రత్యక్షంగా సంబంధం ఉండే అన్ని శాఖల్లో ఈసీ మార్గదర్శకాలకు అనుగుణంగా బదలీలు పూర్తి చేసేలా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అన్ని జిల్లాల కలెక్టర్లకు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

# కాంగ్రెస్‌లోకి 'బొంతు'!

>> మెలిగేవారు. బొంతు రామ్మోహన్ కొంతకాలంగా బిఆర్‌ఎస్ పెద్దలకు దూరంగా ఉంటున్నారు. బిఆర్‌ఎస్ ఎంపీ టిక్కెట్ లభించే అవకాశం లేకపోవడంతోనే ఆయన పార్టీ మారుతున్నారని ప్రచారం. ఇదిలా ఉండగా, బిఆర్‌ఎస్ కార్పొరేటర్ మాజీ డిప్యూటీ మేయర్ బాబా రెండు,మూడు రోజుల క్రితమే కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపా మున్షీ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిపోయారు. త్వరలో మరో 20 మంది బిఆర్‌ఎస్ కార్పొరేటర్లు కాంగ్రెస్‌లో చేరనున్నారని సమాచారం. ఇటీవల మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డిని సతీసమేతంగా కలిశారు. ఆయన ఎంపీ టిక్కెట్ కోరుతున్నట్లు సమాచారం. ఇటీవలే బిఆర్ ఎస్ ఎంపీ వెంకటేశ్ నేత ఢిల్లీకి వెళ్లి ఏఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. పలువురు బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు కాంంగ్రెస్‌లో చేరేందుకు సన్నద్ధమవుతున్నారని ప్రచారం జరుగుతోంది. బిఆర్‌ఎస్ నుంచి 20 మంది ఎమ్మెల్యేలు తమకు టచ్‌లో ఉన్నారని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి మీడియాకు చెబుతున్న విషయం తెలిసిందే. బిఆర్‌ఎస్ నుంచి ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారని సమాచారం.


వస్త్ర
మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం
శ్రీ నరేంద్ర మోడీ
గౌ॥ భారత ప్రధాని
INSPIRED BY THE
5F VISION
FARM TO FIBRE TO FACTORY TO FASHION TO FOREIGN
భారత్‌లో
అతి పెద్ద జౌళి ప్రపంచ మేళా
వస్త్ర మహోత్సవ ఆవిష్కరణ
Bharat tex 2024
Global Textile Expo
New Delhi | Feb 26-29
TEXTILES
FASHION
SUSTAINABILITY
వేదికా క్షేత్రాలు
భారత్ మండపం మరియు యశోభూమి
న్యూఢిల్లీ, ఇండియా
10,000+ జౌళి ఉత్పత్తులు
3,000+ విదేశీ కొనుగోలుదారులు
50+ సమావేశాలు & సెమినార్‌లు
3500+ బ్రాండ్‌ల ప్రదర్శనలు
50 దేశాలు | 28 రాష్ట్రాలు | 350 వక్తలు
భాగస్వామ్య రాష్ట్రాలు
ఉత్తర ప్రదేశ్
మహారాష్ట్ర
ప్రోత్సాహక రాష్ట్ర భాగస్వాములు
మధ్య ప్రదేశ్
Government of Gujarat
గుజరాత్
తెలంగాణ
జౌళి ఎగుమతుల పురోగతి
మండలిల యొక్క బృందం (EPCs)
మీ ఉచిత
రిజిస్ట్రేషన్ బ్యాడ్జ్
ఇప్పుడే పొందండి
cbc 05125/15/0019/2324
/ Bharattex2024
/ bharat_tex
/ bharattex2024
/ showcase/bharat-tex-2024-expo/

వార్త

మనిషి ఎలా మరణించాడన్నది కాదు,
ఎలా జీవించాడన్నది ముఖ్యం.

-వాల్టర్‌స్కాట్

# రగులుతున్న 'ఐరోపా' ఖండం

ప్రజాస్వామ్య వ్యవస్థ పరిపుష్టంగా ఉన్న దేశాల్లో భావప్రకటనా స్వేచ్ఛకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. అలాగే అభివృద్ధిచెందిన దేశాల్లో కూడా కొన్నింట మనకు ఈ స్ఫూర్తి దర్శనమిస్తుంది. ఎక్కువ శాతం యూరోపియన్ దేశాలు మాకు సమస్యలే లేవన్నట్లు వ్యవహరిస్తాయి. ప్రపంచంలోని ఇతర దేశాలకు అభివృద్ధిపరంగా దిశానిర్దేశం చేస్తాయి. అలాంటి 27 దేశాల కూటమిలో ఇప్పుడు నిరసనలు, ఆందోళనలు పెరుగుతున్నాయంటే ఆశ్చర్యం కలుగక మానదు. ఉక్రెయిన్, రష్యాదాడి మినహాయిస్తే ఈదేశాల్లో కొంత శాంతి సామరస్య వాతావరణం ఉంటుంది. అలాంటిది ఇప్పుడు రైతాంగం మొత్తం వీధుల్లోకి వచ్చారు. యూరోపియన్ కూటమి అనుసరిస్తున్న పర్యావరణ, ఇతర విధానాలు తమకు ఆర్థికభారం పెంచుతున్నాయంటూ రైతులు ట్రాక్టర్లతో నిరసనప్రదర్శనలు చేపట్టారు. ఈయూ విధానాల వల్ల తాము పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు రాకపోగా నిర్వహణ వ్యయం మరింత భారం అవుతున్నదని ఈ రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రత్యేకించి స్పెయిన్, పోలాండ్ దేశాల్లో ఎక్కడ చూసినా ఇప్పుడు ట్రాక్టర్లతో నిరసనప్రదర్శనలు పెరిగిపోయాయి. ఉత్పత్తి వ్యయం పెంచే విధానాలు మాకు వద్దని, లాభాలే లేకుండా ప్రస్తుత విధానాలున్నాయని, ఇక ఐరోపాయేతర దేశాలనుంచి అనవసర పోటీని ఎదుర్కొనాల్సి వస్తుందని ఈ దేశాలు వాదిస్తున్నాయి. ఇటీవల కొన్ని వారాలనుంచే ఈయూలోని సభ్యదేశాలు పర్యావరణ పరంగాను, ఇతరత్రా వ్యవసాయరంగంలో పలు ఆంక్షలతో కూడిన విధానాలు అమలుకు తెచ్చారు. వీటివల్ల తమకు ఆర్థికభారం తప్ప ప్రయోజనం లేదని రైతులు, రైతుసంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం ఐరోపా కూటమి అమలు చేసే విధానాల వల్ల ఇతర దేశాల దిగుమతుల కంటే కూడా స్వదేశీ ఉత్పత్తులు భారం అవుతాయని అందువల్ల ఈ విధానాలు ఐరోపాయేతర దేశాలకు మేలుచేస్తున్నట్లుగా ఉందని రైతు కమిటీలు ఆరోపిస్తున్నాయి. యుద్ధంతో రక్తమోడుతున్న ఉక్రెయిన్ నుంచి ఇప్పుడు కారుచౌకగా పాలు, ఇతర ఉత్పత్తులను దిగుమతి చేసుకుని గోదాముల్లో భద్రపరిచారని పోలాండ్ రైతులు ఆరోపిస్తున్నారు. ఉక్రెయిన్ ఆహార ఉత్పత్తులన్నీ స్పెయిన్,పోలాండ్ దేశాల గోదాముల్లో ఉంటే తమ దేశీయ ఉత్పత్తులకు ధరలు ఎలా పెరుగుతాయని అందువల్లనే ధరలు 40శాతానికి పైగా తగ్గిపోయాయని పోలాండ్ రైతులు ఆరోపిస్తున్నారు. పోలాండ్ చక్కెర, పాలు, మాంసం ఇతర ఉత్పత్తులకు ఇప్పుడు బహిరంగ మార్కెట్‌లో అత్యంత తక్కువ ధరలు పలుకుతున్నట్లు వారు వాపోతున్నారు. యూరోపియన్ యూనియన్ దేశాలు ఇటీవలి కాలంలోనే రసాయనాల వినియోగంపై ఆంక్షలు మరింత కఠినంచేసింది. కర్బన ఉద్గారాలను తక్కువ చేయాలని జారీ అయిన ఆదేశాలు ఉత్పత్తి, తద్వారా ఆదాయవనరులను కూడా తగ్గిస్తున్నట్లు రైతులు, రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ రెండుదేశాల్లోను గడచిన వారం రోజులుగా రైతులు ఈ విధానాలకు వెంటనే స్వస్తిచెప్పాలని లేనిపక్షంలో నిరవధిక ఆందోళనలు తప్పవని హెచ్చరికలు చేస్తున్నారు. అదే స్పెయిన్‌లో అయితే ఆందోళన నిర్వహిస్తున్న రైతు సంఘాలు ప్రధాని పెడ్రోశాంచెజ్ నివాసాన్ని ముట్టడించాలని పిలుపునిచ్చాయి. మరో పదిరోజులవరకూ ఈ నిరసన ప్రదర్శనలను ఇలాగే కొనసాగిస్తామని అల్టిమేటమ్ ఇచ్చాయి. ఇప్పటికే యూరోపియన్ దేశాల్లో ద్రవ్యోల్బణం పెరుగుతూపోతోంది. రొమేనియా, చెక్‌రిపబ్లిక్, బ్రిటన్ జర్మనీ దేశాల్లో నిత్యావసరాల ధరల పెరుగుదలపట్ల తీవ్ర ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి. యూరోప్‌లోని అన్ని దేశాల్లోను ఇంచుమించుగా ద్రవ్యోల్బణం పెరిగిపోతోందన్న వాదన ఉంది. వీటివల్లనే ఒకప్పుడు బ్రిటన్‌లో ప్రధానిపదవికి లిజ్‌ట్రస్ రాజీనామా కూడాచేయాల్సి వచ్చింది. వీటన్నింటికీ మూలకారణం ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రేనని చెప్పకపత్పదు. ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం వల్లనే తమకు విద్యుత్ బిల్లులు, ఇంధన బిల్లులు, ఆహార ఉత్పత్తుల ధరలు భారీగా పెరిగిపోయాయని కొన్ని దేశాలు ఇప్పటికీ ధ్వజమెత్తుతున్నాయి. ఐరోపా కూటమి ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలిచి ఆయుధాలు సరఫరా చేయడంవల్లనే చౌకగా లభించే రష్యా చమురు, గ్యాస్‌లు అందకుండా పోయాయని కొన్నిదేశాల్లో పాలకులే నిరసన తెలుపుతున్నారు. 19 దేశాల్లో ద్రవ్యోల్బణం 9.9శాతానికి చేరింది. అగ్రరాజ్యం ఫ్రాన్స్‌లో అయితే6.2శాతంగాఉంది. రొమేనియాలో కూడా ఇంధనం, విద్యుత్, ఆహార ఉత్పత్తుల ధరలు పెరిగిపోవడంపై ఇప్పటికే నిరసనలు మొదలుపెట్టారు. దీనివల్ల లక్షలాది ప్రజలు మళ్లీ పేదరికంలోకే వెళ్లిపోతారన్నది వారి వాదనగా ఉంది. ప్రజలు తాము ఇష్టపడిన ఉత్పత్తులు కొనుగోలు చేసుకునే పరిస్థితులు ఐరోపా కూటమిలో ఎక్కడా లేవు. ప్రస్తుతం కూటమి అమలుచేసే పర్యావరణ కఠిన విధానాలు రైతాంగానికి ఎంతమాత్రం అమలుసాధ్యం కాదని అందువల్లనే వీటిని తక్షణమే ఉపసంహరించి వాటిస్థానంలో రైతుకు గిట్టుబాటుధరలు, ఆహార ఉత్పత్తులకు అనువైన మార్కెట్లను కల్పించాలన్న డిమాండ్లు తెరపైకి వచ్చాయి. ఆచరణ సాధ్యంకాని విధానాలతో వ్యవసాయాన్ని కుంటుపరుస్తున్నారన్న వాదనలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. కార్పొరేట్లు, పారిశ్రామిక రంగానికే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చే యూరోపియన్ అగ్రరాజ్యాలు వ్యవసాయ రంగాన్ని నిర్లక్ష్యంచేస్తే ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని ఇప్పటికీ తెలుసుకోలేకపోతున్నాయి. నిత్యావసర వస్తువులను సైతం దిగుమతి చేసుకునేందుకే ఆసక్తి చూపిస్తే ఇక భవిష్యత్తులో ఆదేశాల్లో ఆహార ఉత్పత్తులపైనా మరో ఉద్యమం నడిచినా ఆశ్చర్యపోనవసరంలేదు.

ఒక పని అంటే గాని, లేదా దానివల్ల కలిగే ఫలితాలంటే గానీ భయపడి, ఆ పని చేయడాన్ని మానుకోవడం చాలా చిన్నతనం.



మహాత్మాగాంధీ

గత చరిత్రను స్మరించడం అంటే ప్రస్తుతపు చరిత్రను మరవకుండా ఉండటానికే.



అంబేద్కర్

## ప్రజావాక్కు



### భగవద్గీతపైనే ప్రమాణం చేయాలి

**హిందువుల** పవిత్ర గ్రంథం 'భగవద్గీత'పై ప్రమాణం కేవలం కోర్టులలోనే ఉపయోగిస్తున్నారు. 'భగవద్గీత'పై ప్రమాణం చేసి అంతా నిజమే చెబుతా, అబద్ధం చెప్పను అని ప్రమాణం చేస్తారు. ప్రమాణం అయితేచేయిస్తారుకాని నేరస్తులు చెప్పే దానికి పొంతన ఉండదు. ఏదో ఉబసుకోక చేయిస్తున్నారు అనే తలంపు ఉంది. అంటే భగవద్గీతపై ప్రమాణం ఒక ప్రామాణికమైంది. ఎంత కరుడు గట్టిన నేరస్తుడు అయినా భగవద్గీతను చూసి నిజమే చెబుతాడు అని తలంచి ప్రమాణం చేయిస్తుంటారు. నిజం నిక్కచ్చిగా చెప్పినప్పుడే భగవద్గీతకు విలువ. అవినీతి జాడ్యం పోవాలంటే నాయకులు, ప్రభుత్వ ఉద్యోగస్తులు, హిందువుల ప్రామాణిక గ్రంథం అత్యంత విలువైన భగవద్గీతపై ప్రమాణం చేయించాలి.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

### మేడారంలో సౌకర్యాలు కల్పించాలి

**ఆసియాలోనే** పేరుపొందిన అతిపెద్ద గిరిజన సారలమ్మ జాతరకు దేశ నలుమూలల నుంచిభక్తులు దర్శించుకోవడానికి వస్తారు. వారికి తగిన ఏర్పాట్లు రాష్ట్ర ప్రభుత్వం చూసుకోవాల్సి ఉంటుంది. అక్కడ నిత్యవసరమైన మంచినీరు, భక్తులువంటచేసుకొని తినడానికిగుడారాలు, పార్కింగ్, ప్రాథమిక వైద్యశిబిరాలు, వచ్చివెళ్లే వారికి అర్థమయ్యే విధంగా సూచిక బోర్డులువంటి ఏర్పాట్లుచేసి ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బందితో పరిసరాల ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా చూస్తూ ప్రశాంతమైన వాతావరణంలో మేడారం పండుగ జరిగేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలి.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూల్

### బోగస్ ఓట్లు తొలగించాలి

రాష్ట్రంలో బోగస్‌ఓట్లు ఎక్కువగా ఉంటున్నాయి. దీనివల్ల మంచి నాయకున్ని ఎన్నుకునే అవకాశంలేకుండా పోతుంది. మరణించినవారి ఓట్లను తొలగించాలి. ఒకే వ్యక్తికి రెండు చోట్ల అంటే స్వగ్రామంలో, వలస వెళ్లి పనిచేసే చోట ఓటు హక్కు కలిగి ఉంటున్నారు. అలాగే మహిళలు పెళ్లి అయిన తరువాత ఇటు అత్తవారి ఊరిలో, అటు కన్నవారి ఊరిలో ఓటుహక్కు కలిగి ఉంటున్నారు. వీటిని తొలగించాలి. ప్రలోభాలకు ఆశపడి రెండు చోట్ల ఓటు హక్కు కలిగి ఉన్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.

-టి.రమణారావు, విజయనగరం జిల్లా

### తొలి వెలుగు భారత రత్నం పివి

దేశ అత్యున్నత పౌరపురస్కారమైన భారతరత్న 1954 నుంచి అందచేస్తున్నారు. ఈ యేడాది ఐదుగురికి కేంద్రం భారత రత్న ప్రకటించింది. తాజాగా మాజీ ప్రధానులు పివి నరసింహారావు, చౌదరి చరణ్‌సింగ్, భారత హరిత పితామహుడు ఎమ్మెస్ స్వామినాథన్‌లకు ఈ పురస్కారాలు ప్రకటించారు. వీరితో కలిసి మొత్తం 53మందిని భారతరత్న పురస్కారాలకు ఎంపిక చేశారు. దేశంలో ఆర్థికసంస్కరణల రూపశిల్పి, మన తెలుగు తేజం పివి భారతరత్నకు ఎంపికైన తొలి వెలుగు వారు కావడం విశేషం. క్లిష్టపరిస్థితుల్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన పివి ఆర్థికరంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకువచ్చారు. బహుముఖ ప్రజ్ఞాశాలిపివి నరసింహారావుకు భారతరత్న పురస్కారం ప్రకటించడం ప్రతి తెలుగు వారికి గర్వకారణం.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### వ్యవసాయ ప్రణాళిక అవసరం

దేశానికి వ్యవసాయ ప్రణాళిక అవసరం అనిపిస్తుంది. పంటల మార్పిడి కూడా అవసరం. ఎందుకంటే దక్షిణాది రాష్ట్రాలు ముఖ్యంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లాంటి రాష్ట్రాలు వరిని ఎక్కువగా పండిస్తున్నారు. ఉత్తరాది రాష్ట్రాల్లో గోధుమ జొన్న లాంటి పంటలే ఎక్కువగా పండిస్తున్న ఈ తరుణంలో వ్యవసాయం నిపుణులతోను రైతు సంఘాల సభ్యులతో వ్యవసాయ ఆర్థికవేత్తలతో ఒక కమిటీ వేసి ఆ పంటల ప్రణాళిక అమలు చేయాలి. వందనశివ, దేవేందర్‌శర్మ లాంటి ప్రముఖులతో ఒక సలహా సంఘం ఏర్పాటు చేయాలి. జిల్లా మండల గ్రామాల స్థాయిలో వ్యవసాయ ప్రణాళిక వికేంద్రీకరణ చేపట్టి ఏ ప్రాంతంలో ఏపంటలు పండుతాయి. ఏపంటలు రైతులకు ఆర్థికంగా బలో పేతం చేయడంలో ఉన్నాయో తెలుసుకొని రైతులను కూడా భాగస్వామ్యం చేయాలి.

-భారత అవినాష్, జనగామ

### ఆహారోత్పత్తులను పెంచాలి

**రెండేళ్ల క్రితం** వచ్చిన కొవిడ్ మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించింది. అయితే ఇటువంటివి వందేళ్లకోసారి అవకాశం ఉంటుంది. దీనికంటే భయంకరమైన ఆకలి దారిద్ర్యం పెరుగుతున్న జనాభా, తగ్గుతున్న వ్యవసాయం తదితర కారణాల్లో రోజురోజుకూ ఆహారపు కొరత పెరుగుతుంది. ఈ పరిస్థితుల్లో ఆహార ఉత్పత్తి తక్కువ ఉన్న ప్రాంతంలో ఎక్కువ ఆహారాన్ని ఉత్పిత్తి చేసి కొంత ఆహార సంక్షోభాన్ని నివారించవచ్చు.

-యం.శంకర్, తిరువూరు

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# కులగణనతోనే ఆర్థిక, సామాజిక న్యాయం

*దేశంలోని రెండు ప్రధాన జాతీయ పార్టీలలో ఒకటైన కాంగ్రెస్‌పార్టీ కులగణనపై స్పష్టమైన వైఖరిని వెల్లడి చేస్తూ మేము కేంద్రంలో అధికారంలోకివస్తే కులగణన చేపడతామనే హామీ ఇస్తున్న సందర్భంలో అధికార భారతీయ జనతాపార్టీ కూడా కులగణన పట్ల 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందే తనవైఖరి స్పష్టంచేయాల్సిన అవసరంఉంది. మెజారిటీ ప్రజల ప్రయోజనాలు కాపాడకుండా వారి ఆర్థిక సామాజిక సమానత్వం కోసం కృషి చేయకుండా ప్రభుత్వ లక్ష్యమైన వికసిత్ భారత్ లక్ష్యాన్ని 2047నాటికి ప్రభుత్వం ఎలా చేరుకుంటుంది. కులగణన మెజార్టీ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్ష. ఆ ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మెజార్టీప్రజల ప్రయోజనాలు నెరవేర్చకుండా ఆకాంక్షలను గుర్తించకుండా ప్రపంచంలో మూడవఅతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగినా ఉపయోగంఉండదు. భారత్ సంపన్న భారత్‌గానే కాకుండా సంక్షేమ భారత్‌గా ఎదగాలనేదే ప్రజల ఆకాంక్ష.*



డాక్టర్
తిరునహరి శేషు

భారతదేశం లాంటి అతిపెద్ద జనాభా గల ప్రజాస్వామిక దేశంలో ఆర్థిక సామాజిక న్యాయం కోసం జనగణలో భాగంగా కులగణన కూడా చేపట్టాలని దశాబ్దాలుగా వెనుకబడిన వర్గాలు డిమాండ్ చేస్తూనే ఉన్నాయి. కానీ కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్నా కుల ఆధారిత జనగణన చేయడానికి ముందుకు రాకపోవడం వలన వెనుకబడిన తరగతులకు అన్యాయం జరిగిందనే భావన వ్యక్తం అవుతుంది. బ్రిటిష్ పాలనా కాలంలో 1881 నుంచి 1931 వరకు ఆరు పర్యాయాలు జరిగిన జనాభా లెక్కల సేకరణలో కుల ఆధారిత జనగణన జరిగింది. కానీ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1951 నుండి 2011 వరకు 7 పర్యాయాలు జరిగిన జనాభా లెక్కలసేకరణలో మాత్రం కేంద్రంలోని ఏప్రభుత్వం కుల ఆధారిత జనగణన చేయడానికి ముందుకు రాలేదు. కుల ఆధారిత జనగణన ద్వారానే తమ దశాబ్దాల వెనుకబాటుతనం నుండి బయటపడతామని భావిస్తున్న వెనుకబడిన తరగతులు దేశవ్యాప్తంగా జనగణనలో భాగంగా కులఆధారిత జనగణన జరగాలనే డిమాండ్‌ని ముందుకు తెస్తున్నాయి. 1948 భారత జనాభా గణాంకాల చట్టం ప్రకారంగా జనగణన చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదే. 1953లో ఏర్పాటైన మొదటి జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ ఛైర్మన్ కాకా కలేల్కర్ 1961కి ముందే కుల ఆధారిత జనగణన చేయాలని తన నివేదికలో సూచించారు. 1978లో ఏర్పాటు అయిన మండల కమిషన్ రిపోర్టు కూడా వెనుకబడిన తరగతుల అభివృద్ధి సంక్షేమం కోసం కులగణన చేయాలనే సూచన చేసింది. కానీ కేంద్రంలో ఏ పార్టీ ప్రభుత్వం ఉన్నా జనగణనలో కుల ఆధారిత జనగణన జరగలేదనేది వాస్తవం. గత కొంతకాలంగా దేశంలో కులగణన జరగాలనే డిమాండ్ వెనుకబడిన తరగతుల నుండి వస్తున్న నేపథ్యంలో దేశంలో సోషలిస్ట్ భావజాలానికి సోషల్ జస్టిస్‌కి కేంద్రస్థానమైన బీహార్‌లో రాష్ట్ర ప్రభుత్వం బిహారీ జాతి ఆధారిత జనగణన పేరుతో కుల గణన చేయడం వలన దేశంలో బీహార్ ఒక రోల్‌మోడల్‌గా నిలబడింది. బీహార్‌లో జరిగిన కులగణన స్ఫూర్తితో ఒడిశా, మహారాష్ట్ర, రాజస్థాన్, ఛత్తీస్‌గడ్, హర్యానా, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కుల గణన చేయాలనే నిర్ణయం తీసుకున్నాయి. బీహార్‌లో జరిగిన కులగణన అనేక ప్రశ్నలకు సమాధానం చెబుతుంది. అనేక సమస్యలకు పరిష్కారం చూపుతుందనడంలో సందేహంలేదు. బీహార్‌లో కులగణన జరగకుండా అనేక రూపాల్లో అడ్డుపడినా అన్ని అవాంతరాలను అడ్డంకులను అధిగమించి కులగణన చేయడం కులగణనికి వ్యతిరేకంగా ఉన్న వారికి చెంపపెట్టుగానే భావించాలి. భారతదేశ జనగణనలో కొన్ని కులాల గణనచేసి మెజార్టీ కులాలైన వెనుకబడిన తరగతుల కులగణన చేయకపోవడం అన్యాయం అనే విషయాన్ని మరుగునపెట్టి కులగణన చేయడం వలన సమాజాన్ని దేశాన్ని కులాలవారీగా విడగొడతారా అనేవాదన తెరపైకి తెస్తూ కులగణనకి అడ్డుపడటం వాంఛనీయంకాదు. కులగణన ఆధారంగా వెనుకబాటుతనాన్ని గుర్తించవచ్చుఅని సుప్రీం కోర్టు ధర్మాసనం తీర్పుచెప్పిన నేపథ్యంలో కులగణన చేయకుండా వెనుకబాటుతనాన్ని ప్రభుత్వాలు ఎలా నిర్ధారించ



గలుగుతాయి. సామాజిక ఆర్థిక అసమానతలు విస్తృతంగా ఉన్న మనలాంటి దేశంలో సామాజిక ఆర్థిక న్యాయం కుల గణన ద్వారానే సాధ్యమవుతుందనే విషయాన్ని విస్మరించకూడదు. భారతదేశం లాంటి దేశాలలో కులాన్ని వేరు చేసి చూడటం సాధ్యంకానీ పరిస్థితుల్లో కులం ఆధారంగా వెనుకబాటుతనాన్ని గుర్తించటాన్ని అభ్యంతర పెట్టలేం. ఒకవేళ అలాంటి అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుంటే మెజార్టీ కులాలకు అన్యాయం జరగక మానదు. 77సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో ఇదే జరిగిందనే విషయాన్ని మర్చిపోకూడదు. మెరుగైన ప్రభుత్వ విధానాల రూపకల్పనకి రిజర్వేషన్లను మరింత హేతుబద్ధంగా అమలు చేయడానికి సంక్షేమ పథకాల రూపకల్పనకి నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు చేరటానికి పేదలను గుర్తించడానికి అసమానతల స్థాయిని తెలుసుకోవడానికి బడ్జెట్‌లో నిధులను కేటాయించడానికి వనరుల పంపిణీకి, వివిధవర్గాల సామాజిక ఆర్థిక స్థితిగతులను తెలుసుకోవడానికి, కులగణన ఒక ఆధారంగా పనిచేస్తుందనటంలో సందేహంలేదు. స్వాతంత్ర్యం వచ్చిన ఈ 77సంవత్సర కాలంలో లక్షలకోట్ల రూపాయల బడ్జెట్ సంక్షేమ పథకాలు నిజమైన పేదలకు, లబ్ధిదారులకు చేరకపోవడానికి ప్రభుత్వవిధానాలు లక్ష్యాలను చేరుకోకపోవడానికి కారణం ప్రభుత్వాలు కులగణనచేపట్టక పోవడమే అని గుర్తించాలి. బీహార్‌లో కులగణన తరువాత ప్రస్తుతం అమలులో ఉన్న 50 శాతం రిజర్వేషన్లను 65 శాతానికి ఒబిసిల రిజర్వేషన్లు 33శాతం నుండి 43 శాతానికి పెంచాలని తీసుకున్న నిర్ణయానికి కులగణనే ఆధారం. అలాగే బీహార్‌లో 34 శాతం జనాభా నెలసరి సంపాదన ఆరువేల రూపాయల కంటే తక్కువ. రోజుకి రెండువేలకంటే తక్కువ కాబట్టి ఈ కులగణన ఆధారంగా ప్రభుత్వం తన విధానాలను రూపొందించుకోవడానికి పేదల పక్షాన నిర్ణయాలు తీసుకోవడానికి ఏకులం ఆర్థికస్థాయి ఎంత అసమానతల తీవ్రత ఏస్థాయిలో ఉందో గుర్తించడానికి నిర్ణయాలు తీసుకోవడానికి బీహార్‌లో కులగణన సహాయపడుతుందిఅని నిరూపితమైంది. కేంద్ర ప్రభుత్వం 2017లో నియమించిన జస్టిస్ రోహిణి కమిషన్ రిపోర్టు ప్రకారంగా దేశంలో2633 ఒబిసి కులాలు ఉంటే 37శాతం కులాలకు ఏ విధమైన ప్రయోజనాలు దక్కలేదని 97శాతం ఉద్యోగాలు కేవలం 25 శాతం కులాలకు దక్కాయని చెప్పటం అసమానతల స్థాయిని తెలియచేస్తుంది. మండల్ కమిషన్ సిఫారసుల మేరకు కేంద్ర ప్రభుత్వ విద్యా, ఉద్యోగాలలో ఒబిసిలకి అమలులోకి వచ్చిన27శాతం రిజర్వేషన్లు కూడా పూర్తిగా అమలు చేయకపోవడం వలన చట్టసభలలో రిజర్వేషన్లు లేకపోవడం వలన దేశంలోని మెజార్టీప్రజలైన వెనుకబడిన తరగతులకు అన్యాయం జరుగుతుంది. కాకా కలేల్కర్ కమిషన్ మండల్ కమిషన్ జస్టిస్ రోహిణి కమిషన్ సిఫారసులు అమలులోకి వచ్చినప్పుడు కులగణన జరిగినప్పుడు వెనుకబడినవర్గాలుఆర్థిక, సామాజిక న్యాయంవైపు అడుగులు వేసే అవకాశం ఉంది. విద్య, ఉద్యోగ అవకాశాలలో సంపదలో వెనుకబడిన వర్గాలు ఏస్థాయిలో ఉన్నారో తెలుసుకునే హక్కువారికి ఉంది. కాబట్టి కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాల్సిన అవసరం ఉంది. దేశంలోని రెండు ప్రధాన జాతీయ పార్టీలలో ఒకటైన కాంగ్రెస్‌పార్టీ కులగణనపై స్పష్టమైన వైఖరిని వెల్లడి చేస్తూ మేము కేంద్రంలో అధికారంలోకివస్తే కులగణన చేపడతామనే హామీ ఇస్తున్న సందర్భంలో అధికార భారతీయ జనతాపార్టీ కూడా కులగణన పట్ల 2024 లోక్‌సభ ఎన్నికలకు ముందే తనవైఖరి స్పష్టంచేయాల్సిన అవసరంఉంది. మెజారిటీ ప్రజల ప్రయోజనాలు కాపాడకుండా వారి ఆర్థిక సామాజిక సమానత్వం కోసం కృషి చేయకుండా ప్రభుత్వ లక్ష్యమైన వికసిత్ భారత్ లక్ష్యాన్ని 2047నాటికి ప్రభుత్వం ఎలా చేరుకుంటుంది. కులగణన మెజార్టీ ప్రజల ఆత్మగౌరవ ఆకాంక్ష. ఆ ఆకాంక్షను నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. మెజార్టీప్రజల ప్రయోజనాలు నెరవేర్చకుండా ఆకాంక్షలను గుర్తించకుండా ప్రపంచంలో మూడవఅతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగినా ఉపయోగంఉండదు. భారత్ సంపన్న భారత్‌గానే కాకుండా సంక్షేమ భారత్‌గా ఎదగాలనేదే ప్రజల ఆకాంక్ష.

# పద్మాలు, రత్నాల వెనుక సరికొత్త పద్మవ్యూహం?

**ఐ.ప్రసాద రావు**

భారతదేశంలో అత్యున్నత పురస్కారం భారతరత్న అని మన అందరికీ తెలిసిందే. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒకే సంవత్సరంలో ఈ 2024లో అత్యధికంగా, కొన్ని రోజుల గడువులోనే వివిధ వ్యక్తులకు ఐదు భారత రత్న అవార్డులు ప్రకటించడం వెనుక రాజకీయ అంశాలు ఉన్నట్లు కనిపిస్తుంది. ప్రస్తుతం 2014 నుంచి కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం, బీహార్ మాజీ ముఖ్యమంత్రి కర్పూరీఠాకూర్, బిజెపి అగ్రనేత అద్వానీ, మాజీ ప్రధానులు పివి నరసింహారావు, చరణ్‌సింగ్, ప్రముఖ శాస్త్రవేత్త యమ్.ఎస్. స్వామినాథన్‌కు యుద్ధ ప్రాతిపదికన ఈ అవార్డును ప్రకటించడం చూస్తుంటే, రాబోయే ఎన్నికల్లో రాజకీయ లబ్ధికోసమే అన్నట్టు కనపడుతుంది. ఇప్పటికే మోడీ రాబోయే ఎన్నికల్లో యన్.డి.ఏ కూటమికి 400 స్థానాలు, ఒక్క బిజెపికే 340 సీటు గెలుస్తాం అని ప్రకటించారు. దీనికి అనుగుణంగా బిజెపి వెనుకబడిన వివిధ రాష్ట్రాల్లో బిజెపి ఓట్లు సంపాదించే ఉద్దేశ్యంతో హడావుడిగా ఈ అవార్డులు ప్రకటించడం కనపడుతుంది అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఇన్నాళ్లు లేని ప్రేమ, అనగా ఈ తొమ్మిది సంవత్సరాలుగా పాలిస్తున్న పాలకులకు ఒక్కసారిగా ఇటువంటి ప్రముఖ వ్యక్తులకు భారత రత్న ప్రకటించిన వైనం చూస్తుంటే రాజకీయ లబ్ధిగా కనపడుతుంది తప్ప వాస్తవం వారి సేవలు, ప్రతిభ గుర్తించి ఇచ్చినట్లు కనుపడట లేదు. అలాగే పద్మ అవార్డులను ప్రకటించడంలో కూడా ఈ ద్వంద్వవైఖరి కనపడుతుంది. ముఖ్యంగా సెలబ్రిటీలను ఆకర్షించడానికి, వారు వేరే పార్టీలవైపు పయనించకుండా ఉండటానికి ఈ అవార్డులతో ముకుతాడు వేసినట్లు అయింది. ప్రస్తుత కేంద్ర పాలకులు చాలా చాకచక్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే అయోధ్యలో రామాలయ నిర్మాణంతో ఉత్తర భారతదేశంలో తమవైపు ఓట్లు సీట్లు ఒడిసి



పట్టుకునే ప్రయత్నాల్లో సఫలీకృతం అయినట్లు కనిపిస్తోంది. వాస్తవానికి ఇటీవల భారతరత్న ప్రకటించిన వారు అందరూ వారి వారి రంగాల్లో విశేష ప్రతిభ కనపరిచేవారే. మామూలు సమయాల్లో వీరు చేసిన సేవలు అభినందిస్తూ సామర్థ్యాన్ని గుర్తిస్తూ భారతరత్న అవార్డును ప్రకటిస్తే మరెంతో ఉన్నతంగా ఉండేది. కానీ ఎన్నికలకు కేవలం కొన్ని రోజుల గడువు ముందు ప్రకటించడం ఎన్నికల ఎత్తుగడగా కనపడుతుంది. ముఖ్యంగా బిజెపి వెనుకబడిన రాష్ట్రాల్లో వారికే ఈ అత్యున్నత పురస్కారం ప్రకటించడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రంలోని ప్రస్తుత ప్రభుత్వ మూడోసారి అధికారంలోకి రావాలనే ఉద్దేశ్యంతోనే దేశంలో పలువురి ప్రముఖులకు భారతరత్న, పద్మ, పురస్కారాలు ప్రకటించడం జరుగుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇలా అన్ని వర్గాల వారిని, పలు రాష్ట్రాలను ఆకర్షించే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటివరకూ భారతరత్న, పద్మ, పురస్కారాలు అందుకున్న, పొందిన వారు వారి సేవలకు, ప్రతిభకు ఈ అవార్డులు ద్వారా పట్టం కట్టడం సమంజసమే. కానీ భవిష్యత్తులో అధికారం కోసం అందరి మన్ననలు పొందాలని ఉద్దేశ్యంతో ఇప్పుడే ఈ పురస్కారాలు ప్రకటించడంపైనే చర్చ జరుగుతోంది. ఏదిఏమైనా ఓటరు మహాశయులు అందరూ మన రాజ్యాంగ నిర్మాతలు, స్వాతంత్ర్యసమర యోధులు ఆశించిన ప్రజాస్వామ్య లౌకికసామ్యవాద ఫెడరల్ ఆశయాలు సాధనకై పాటుపడుతున్న పార్టీలకు, నాయకులకు వత్తాసు పలకాలి. తాత్కాలిక ప్రయోజనాలు, స్వార్థం కోసం పనిచేసే పార్టీలను దూరంగా ఉంచాలి. కుల, మత, వర్గ, లింగ, ప్రాంత, భాషా విభజనలు పెంచి పోషించే పార్టీలను, నాయకులను రాబోయే ఎన్నికల్లో దూరంగా ఉంచాలి. హేతువాద దృక్పథంతో ముందుకు సాగాలి. ఓటుహక్కు సద్వినియోగం చేసుకోవాలి. భవిష్యత్తు భారత్‌ను ఆశాజనకంగా నిర్మించుకోవాలి. రాజ్యాంగ స్ఫూర్తికి ప్రతిరూపంగా ప్రజలు తీర్పుఉండాలని అందరంఆశిద్దాం.

# పేదరిక నిర్మూలనలో పాలకుల వైఫల్యం!

**రామకిష్టయ్య సంగన భట్ల**

హింసకు అత్యంత హీనరూపం పేదరికం అనేదిమహాత్మా గాంధీ మాట. పేదరికం ఒక సామాజిక, ఆర్థిక సమస్య. ఇది దీర్ఘకాలిక సామాజిక సమస్యగా ఉంది. సమాజంలో ఒక వర్గం కనీస అవసరాలైన ఆహారం, గృహవసతి, దుస్తులు పొందలేని పరిస్థితిని పేదరికం అంటారు. పేదరికంతో బాధపడుతున్న వారిని పేదలు అంటారు. పేదలకు ప్రధాన ఆదాయ వనరు ఉపాధి. కాబట్టి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. సరైన ఉపాధి అవకాశాలు లేని ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కష్టమైనపని. పేదరిక నిర్మూలన, సామాజిక పురోగతికోసం చేపడుతున్న కార్యక్రమాలకు, పెరుగుతున్న ఆర్థిక అసమానతలు అతిపెద్ద సవాలుగా మారుతున్నాయి. ప్రజల చేతుల్లో డబ్బు ఉన్నంత మాత్రాన ఆర్థిక వ్యవస్థ వృద్ధి చెందినట్లు కాదు. వారికి విద్య, వైద్యం రుణ సదుపాయం, మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండాలి. అవన్నీ లేవంటే సమగ్ర అభివృద్ధి జరగడం లేదని భావించాలి. ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలలో 2030 నాటికి పేదరికాన్ని నిర్మూలన ఒకటి. కానీ ఆ గడువు పూర్తయే నాటికి కూడా ప్రపంచ జనాభాలో ఆరు శాతం మంది అంతర్జాతీయ దారిద్ర్యరేఖకు దిగువనే ఉంటారని 2019 జులైలో ఆ సంస్థ విడుదల చేసిన నివేదిక పేర్కొంది. ప్రస్తుత అభివృద్ధి కార్యక్రమాల ప్రయోజనాలు 'పేదలకు బాగానే అందుతున్నాయి. కానీ నిరుపేదలకు అందడం లేదు' కొందరి గుప్పిట్లోనే సంపద. దారిద్ర్యానికి అంతం పలికి సంపదను సమానంగా పంపిణీ చేద్దాం' పేరిట ప్రపంచ బ్యాంకు ఇటీవల విడుదల చేసిన నివేదిక ఆసక్తికర అంశాలను వెల్లడించింది. 101 దేశాల్లో 23.1 శాతం మంది పేదరికంలో ఉన్నట్లు తేలింది. ఇందులో సగం 18 ఏళ్లలోపు వారే. అధ్యయనం జరిపిన దేశాల్లో 17.5 శాతం వయోజనులు పేదరికంలో మగ్గుతుండగా, 33.8శాతం చిన్నారులు ఆ దురవస్థలో కూరుకుపోయి ఉన్నారు. 1990 నుంచి 2015 వరకు ప్రపంచంలో అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న (రోజుకు 1.90 డాలర్లు) లేదా అంతకంటే తక్కువ ఆదాయం) వారిసంఖ్య 190కోట్ల నుంచి 73.5కోట్లకు తగ్గింది. 1990లో మొత్తం జనాభాలో 36శాతం మంది పేదరికంలో ఉంటే 2015 నాటికిఅది 10 శాతానికితగ్గింది. వయసు, లింగం వైకల్యం, జాతి, పుట్టుక, మతం, ఆర్థిక వంటి వైరుధ్యాలతో నిమిత్తం లేకుండా 2030నాటికి ప్రపంచంలోని ప్రతిఒక్కరికీ ఆదాయం కనీస అవసరానికి అనుగుణంగా ఉండాలనేది భావన. ఈ గణాంకాలు ఎలా ఉన్నా, దుర్భర దారిద్ర్యం ప్రపంచ మానవాళిని దారుణంగా



వేధిస్తోంది. క్రెడిట్ న్యూస్ నివేదిక ప్రకారం కేవలం ఒక శాతం సంపన్నుల చేతిలో ప్రపంచంలోని సగానికిపైగా సంపద కేంద్రీకృతమై ఉంది. శాస్త్ర, సాంకేతిక విజ్ఞాన రంగాల్లో మానవ మేధ గగన సీమలను చుంబిస్తున్నా సర్వకాల సర్వావస్థల్లో విస్తరిస్తున్న పేదరికానికి అడ్డుకట్ట వేయడంలో దారుణవైఫల్యం వెక్కిరిస్తోంది. నేటికీ లక్షలమంది చిన్నారుల బాల్యం దోపిడీకి గురవుతోంది. పేదరికంలో మగ్గుతున్న చిన్నారులు తమ హక్కుల్ని, ఆరోగ్యాన్ని, పోషకాల్ని, విద్యావకాశాలను కోల్పోతున్నారు. ప్రపంచం నుంచి పేదరికాన్ని తరిమికొట్టడం సహస్రాబ్ది, సుస్థిరాభివృద్ధి లక్ష్యాల్లో కీలకంగా చెప్పుకొన్నారు. కానీ ఆ లక్ష్యాలు సాకారమయ్యే అవకాశం కనుచూపు మేరలో కనిపించకపోవడమే బాధాకరం. అవమానాల నుంచి, వెలివేతల నుంచి విముక్తి కలిగించి, అందరి భాగస్వామ్యంతో పేదరికాన్ని పునాదుల నుంచి పరిమార్చడమే పేదరిక నిర్మూలన దినోత్సవం నినాదం. సర్వత్రా పెనువేగంతో విస్తరిస్తున్న అసమానతలు ఇప్పుడు ప్రపంచానికి అతిపెద్ద సవాలుగా నిలుస్తున్నాయి. దేశాల మధ్య యుద్ధం కాదు, పేదరికంపై సమరం చేయాలని ఆ మధ్య భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇచ్చిన పిలుపును ఈ నేపథ్యంలో అర్థం చేసుకోవాల్సి ఉంది. అందరికీ ఉపాధి కల్పించినట్లయితే పేదరికం, ఆదాయ అసమానతలను తగ్గించవచ్చు. ప్రభుత్వం, నీతి ఆయోగ్ ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఈ అంశంపై దృష్టి సారించాలి. భారతదేశంలో వ్యవసాయం 50 శాతం శ్రామికులకు జీవనాధారం కల్పిస్తోంది. ఈ రంగం అనుబంధ వృత్తి, వ్యాపారాలు, ఉద్యోగాలను పెద్ద సంఖ్యలో అందించగలదు. అన్నదాతల ఆదాయాలు పెరగనంత వరకు పేదరికాన్ని నిర్మూలించలేం. ఇక భారతీయ శ్రామికుల్లో 92శాతం అసంఘటిత రంగాల్లోనే పనిచేస్తున్నారు. వారికి వేతనాలు బహు తక్కువ. పింఛన్ల వంటి సామాజిక భద్రత భృతులేవీ లభించవు. పైగా పని పరిస్థితులు దుర్భరం. సాంకేతిక పరిజ్ఞానం వేగంగా మారిపోతున్న దృష్ట్యా సంఘటిత రంగ కార్మికులు సరికొత్త ఉద్యోగాల్లో మహిళల వాటా సైతం పెరగాలి. ఇతర దేశాల్లో 50శాతం మంది మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారతదేశంలో వారి సంఖ్య కేవలం 24 శాతం. స్థూలంగా చూస్తే భారత్, చైనాలు రెండింటిలో అసమానత ఒకేరకంగా ఉన్నట్లు కనిపించినా భారతీయ పేదలు కనీస అవసరాలు కూడా తీరని దుస్థితిలో ఉన్నారు. విద్య, వైద్యం, ఇతర సేవలూ సరిగ్గా అందడం లేదు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటినా, రైతులకు ఇప్పటికీ గిట్టుబాటు ధరలను అందించలేకపోవడం విచారకరం. అనావృష్టి పీడిత ప్రతి పౌరుడికి కొంత ఆదాయం అందించడానికి సార్వజన కనీస ఆదాయ పథకం పెట్టాలని ప్రపంచ మంతటా ప్రతిపాదనలు వస్తున్నాయి. ఈ పథకాన్ని మొదట వృద్ధుల సంక్షేమం కోసం అమలు చేయవచ్చు. దేశజనాభాలో ఎనిమిది శాతంగా ఉన్న వృద్ధులకు దీనివల్ల ఎంతో ఊరట కలుగుతుంది. తరు వాత మిగతా లబ్ధిదారులకు క్రమంగా ఈ పథకాన్ని వర్తింప చేయవచ్చు. అనారోగ్యం ఉపాధి కోల్పోవడం, పంట నష్టం వంటి అనూహ్య విపత్తులతో అతలాకుతలమయ్యే పేదలకు కనీస ఆదాయ పథకం ఎంతోకొంత ఆసరాఇస్తుంది. ఇదే సమయంలో పేదలకు సరైన ఉపాధికల్పించడం ఎంతో ముఖ్యం.

# పాక్‌లో మళ్లీ సంకీర్ణమే

## జైలులో ఉన్నా ఇమ్రాన్ పార్టీదే ఎన్నికల్లో హవా



**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 11:** పాకిస్తాన్‌లో ఎన్నికలకు ఓట్ల లెక్కింపుప్రక్రియ పూర్తయింది. సార్వత్రిక ఎన్నికల తుది ఫలితాలను ఎన్నికల సంఘం ప్రకటించింది. జైలులో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌పార్టీ పిటిఐ బలపరిచిన అభ్యర్థులు అత్యధికంగా 101 స్థానాల్లో గెలిచారు. మాజీ ప్రధాని నవాజ్‌షరీఫ్‌కు చెందిన పిఎంఎల్‌ఎన్‌పార్టీ 75 స్థానాలు సాధించింది. బిలావల్ జర్దారీ భుట్టోకు చెందిన పాకిస్తాన్‌పీపుల్స్ పార్టీకి 54 సీట్లు లభించగా ఎంక్యూఎంపి పార్టీకి 17 సీట్లు వచ్చాయి. మిగిలిన స్థానాలను ఇతర పార్టీలు గెలిచాయి. పాక్ జాతీయ అసెంబ్లీలో మొత్తం 336 స్థానాలున్నాయి. ఇందులో 266 స్థానాలకు నేరుగా ఎన్నికలు జరుగుతాయి. మిగిలిన 70 స్థానాలను మైనార్టీలు, మహిళలకు కేటాయిస్తారు. ఓ స్థానంలో అభ్యర్థి చనిపోవడంతో 265 సీట్లకే ఎన్నికలునిర్వహించారు. సుదీర్ఘంగా సాగినఓట్లలెక్కింపు అనంతరం 264 స్థానాల ఫలితాలను ఎన్నికల సంఘం విడుదలచేసింది. అవకతవకల ఫిర్యాదులనేపథ్యంలో పంజాబ్ ప్రావిన్స్‌లోని ఎన్‌ఎ-88 సీటు ఫలితాలను నిలిపివేసింది. పంజాబ్, సింధ్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సుల అసెంబ్లీల ఫలితాలు వెల్లడయ్యాయి. బెలూచిస్తాన్‌లోని మూడు నియోజకవర్గాల ఫలితాలు కూడా పెండింగ్‌లో ఉంచారు. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే 265 స్థానాల్లో 133 స్థానాలు రావాలి. ఈక్రమంలోనే పిపిపితోకలిసి సంకీర్ణప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు పిఎంఎల్‌ఎన్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందుకు కలిసిరావాలని పిటిఐమినహా ఇతర పక్షాలకు పిఎంఎల్‌ఎన్ అధినేత నవాజ్ షరీఫ్ పిలుపునిచ్చారు. వాటితో చర్చించే బాధ్యతను సోదరుడు షెహబాజ్ షరీఫ్‌కు అప్పగించారు. నవాజ్‌కు అనుకూలంగా ఏకంగా సైన్యాధ్యక్షుడు ఆసీమ్‌మునీర్‌కూడా రంగంలోకి దిగారు. దేశంలోప్రజాస్వామ్య శక్తులన్ని కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేయాలని, నియంతృత్వ పాలనకు మొగ్గుచూపించకూడదని ఆయన పిలుపునిచ్చారు. ఇదిలా ఉంటే పాకిస్తాన్‌లో దేశవ్యాప్తంగా 40 పోలింగ్‌కేంద్రాల్లో మళ్లీ రీపోలింగ్ నిర్వహించాలని నిర్ణయించింది. 15వ తేదీ ఈ కేంద్రాల్లోరీపోలింగ్ నిర్వహించనున్నట్లు ప్రకటించింది. దీనితో పార్టీల సంఖ్యాబలం కూడా మారే అవకాశాలున్నాయి. కాగా పాకిస్తాన్ ఎన్నికల్లో భారీ ఎత్తున రిగ్గింగ్ జరిగిందంటూ ఆందోళనలు మిన్నంటాయి. ప్రత్యేకించి ఇమ్రాన్‌ఖాన్‌పార్టీ పిటిఐ మద్దతుదారులు ఈ ఆరోపణలను ముమ్మరం చేసారు. 24.1 కోట్ల జనాభా ఉన్న పాక్ ప్రస్తుతం ఆర్థిక సంక్షోభం, తీవ్రవాదం, ఉగ్రవాదంతో పోరాటం చేస్తోంది. స్థిరమైన ప్రభుత్వాలు లేని పాకిస్తాన్‌లో జరిగిన ఎన్నికల్లో మళ్లీ సంకీర్ణ ప్రభుత్వమే అధికారంలోకి రానున్నది. మరోవైపుబ్రిటన్, ఫ్రాన్స్, యూరోపియన్ యూనియన్, అమెరికా దేశాలు పాక్‌లో జరిగిన ఎన్నికలను గుర్తించడంలేదని, ఎన్నికల్లో వచ్చిన ఆరోపణలపై స్వతంత్ర విచారణజరిపించాలి పట్టుబట్టాయి. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని ఒత్తిడిని పెంచాయి.

## 13,14 తేదీల్లో ప్రధాని ఎమిరేట్స్ పర్యటన



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 11:** ప్రధాని నరేంద్రమోడీ ఈనెల 13,14 తేదీల్లోయునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ పర్యటనకు వెళుతున్నారు. తొలిరోజున యుఎఇ అధ్యక్షుడు షేక్ మహ్మద్‌బిన్‌జాయేద్ అల్ నహ్యాన్‌తో సమావేశం అయి విస్తృత చర్చలు జరుపుతారు. అలాగే రాజధాని నగరమైన అబుదాబిలో నిర్మించిన తొలి హిందూ ఆలయాన్ని మోడీ ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా అక్కడ ఉంటున్న ప్రవాస భారతీయులను ఉద్దేశించి మాట్లాడతారు. 2015నుంచి యుఎఇకి ప్రధాని ఏడోసారి పర్యటనకు వెళుతున్నారు. మోడీ అల్‌నహ్యాన్ భేటీలో ఇరుదేశాల వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరింపచడం బలోపేతం చేయడంపై నేతలిద్దరూ చర్చిస్తారు. ఉభయులకూ ప్రయోజనకరమైన ప్రాంతీయ అంతర్జాతీయ అంశాలపై కూడా వీరు మాట్లాడుకోనున్నారు. దుబాయ్‌కేంద్రంగా రేగే ప్రపంచ గవర్నమెంట్స్ సమ్మిట్ 2024కు గౌరవఅతిథిగా కూడా ప్రధాని హాజరయి సదస్సులో ప్రసంగిస్తారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద హిందూ దేవాలయాన్ని ఎమిరేట్స్‌లో నిర్మించిన సంగతి తెలిసిందే. సుమారు 700 కోట్ల వ్యయంతో స్వామినారాయణ్ ట్రస్టు ఈ దేవాలయాన్ని నిర్మించారు. ఈ మందిరంలో ఏడుప్రధానమందిరాలను ఏర్పాటు చేయడం ద్వారా హిందువులను అత్యంత ప్రీతి పాత్రమైన దేవాలయంగా ఈ మందిరాన్ని తీర్చిదిద్దారు.

## హెలికాప్టర్‌ప్రమాదంలో బ్యాంక్ సిఇఒ దుర్మరణం



**కాలిఫోర్నియా, ఫిబ్రవరి 11:** అమెరికాలోని కాలిఫోర్నియా నెవాడా సరిహద్దుల్లో హెలికాప్టర్ కుప్పకూలింది. ఈ ఘటనలో నైజీరియాకు చెందిన అతిపెద్ద బ్యాంకు సిఇఒ సహా ఆరుగురుప్రాణాలు కోల్పోయారు. యాక్సెస్ బ్యాంకు సిఇఒ హెర్బర్ట్‌విగ్వే తన భార్య, కుమారుడు మరికొందరితో కలిసి యూరోకాప్టర్ ఈసీ 130లో మోజువా ఎడారిపై ప్రయాణిస్తుండగా శాన్‌బ్రెనార్డినో కౌంటీవదనద శుక్రవారం రాత్రి ఈప్రమాదంజరిగింది. మూడువేల అడుగు ఎత్తునుంచి అది కుప్పకూలడంతో అందులో ఉన్నవారు ఎవరూ ప్రాణాలతో బయటపడలేదు. సమీపంలోని ఐ-15 జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న వ్యక్తులు ఈప్రమాదాన్ని గమనించి 911కు కాల్ చేసారు. ప్రమాదంపై ఎఫ్‌ఎఎ దర్యాప్తు చేపట్టింది. మృతుల్లో నైజీరియాకు చెందిన ఎన్ఎస్ఇ గ్రూప్ మాజీ ఛైర్మన్ అబింబోలా. ఇదనదరు పైలట్లుకూడా ఉన్నారు. ఆఫ్రికా బ్యాంకింగ్ రంగానికి ఇదొక పెద్దషాక్ అని వరల్డ్‌ట్రేడ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్‌జనరల్ ఎవాలా ఎక్స్‌లో పోస్టు చేసారు. హెర్బర్ట్ విగ్వే గతంలో ఆ్యరంటీ ట్రస్టుబ్యాంకులో ఎగ్జిక్యూటివ్‌డైరెక్టర్‌గా పనిచేసారు. నైజీరియా యాక్సెస్‌బ్యాంకు ఆఫ్రికాలోని పలుదేశాల్లో సేవలందిస్తోంది. ఇటీవలే అమెరికాలోని శాన్‌డియాగో వద్ద ఓ సైనిక హెలికాప్టర్‌కూలి ఐదుగురు మెరైన్‌కోర్ సిబ్బంది చనిపోయారు. ఆ తర్వాత కొన్ని రోజులకే ఈ ఘటన చోటుచేసుకుంది.

## ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో హమాస్ అగ్రనేత కుమారుడి మృతి?



**గాజా, ఫిబ్రవరి 11:** ఇజ్రాయెల్ తాజా వైమానిక దాడుల్లో హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియే కుమారుడు హజెం హనియే (22) మృతి చెందినట్లు సమాచారం. వైమానిక దాడుల్లో అతడు చనిపోయాడని స్థానిక మీడియాతో పాటు ఇజ్రాయెల్ సామాజిక మాధ్యమాల్లో కథనాలు వస్తున్నాయి. ప్రస్తుతం అతడు కాలేజీ విద్యనభ్యసిస్తున్నాడు. దక్షిణ గాజాలోని రఫా నగరంపై ఇజ్రాయెల్ వైమానిక దళం దాడులు తీవ్రం చేసిన తరుణంలో ఈ పరిణామం చోటుచేసుకుంది. రఫాలో ఇజ్రాయెల్ వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఇందులో కనీసం 44 మంది పాలస్తీనావాసులు చనిపోయారు. ఈ నగరంలో 14 లక్షల మంది జీవిస్తున్నారని అంచనా. ఈ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని ఇజ్రాయెల్ అధ్యక్షుడు నెతన్యాహు ఆదేశించిన కాసేపటికే దాడులు ప్రారంభమయ్యాయి. త్వరలో భూతల దాడులకు సన్నద్ధమవుతున్నారని సమాచారం. గాజాలో దాడులు ప్రారంభమైన తర్వాత లక్షలాది మంది రఫాకు నిరాశ్రయులుగా వెళ్లి తలదాచుకుంటున్నారు. తాజాగా అక్కడ కూడా దాడులు ప్రారంభం కావడంతో సామాన్య పౌరులు కలవరపాటుకు గురవుతున్నారు. రఫాపై దాడులను పలు దేశాలు తప్పుబట్టాయి. పౌరుల విషయంలో ఒక నిర్ణయానికి రాకుండా రఫాను ఆక్రమించుకోవాలను కోవడం సరికాదని అమెరికా వాదిస్తోంది. గాజా జనాభాలో సగం మంది అక్కడే తలదాచుకుంటున్నారని యుకె విదేశాంగ మంత్రి డేవిడ్ కామెరూన్ అన్నారు. వేలాది మంది సామాన్య పౌరులు మరణించే ప్రమాదం ఉందని నెదర్లాండ్స్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్ ఈ విషయంలో వెనక్కి తగ్గకపోతే తీవ్ర పరిణామాలుంటాయని సౌదీ అరేబియా హెచ్చరించింది.

## రైతుల ఢిల్లీ ఛలో మార్చ్‌పై పోలీసుల ఉక్కుపాదం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రైతులు చేపట్టిన నిరసనలు ఉధృతంగా మారాయి. 200 రైతు సంఘాలు ఈనెల 13న ఢిల్లీ ఛలో మార్చ్ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అప్రమత్తం అయిన హర్యానా పోలీసులు అత్యవసరమైతే తప్ప రహదారులపైకి ప్రజలు రాకూడదని హెచ్చరికలు చేసారు. శాంతిభద్రతలను



కాపాడటానికి పంచకులలో 144 సెక్షన్‌ను అమలుచేసారు. రైతుల పాదయాత్ర నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు కూడా అప్రమత్తం అయ్యారు. అన్ని సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టంచేసారు. హరియాణా, పంజాబ్‌రైతులు ఢిల్లీ సరిహద్దుల్లోకి రాకుండా ఆయా ప్రాంతాల్లో క్రేన్లు, కంటైనర్లను మోహరించారు. పంటలకు కనీస మద్దతుధర కల్పించేచట్టం తీసుకురావడంతో పాటు రైతాంగాన్ని వేధిస్తున్న పలు సమస్యలను పరిష్కరించాలని కర్షకులు డిమాండ్‌చేస్తున్నారు. రైతులునుంచి వివిధ అభివృద్ధిపనులకోసం తీసుకున్న భూములను అభివృద్ధిచేయాలని కోరుతున్నారు. లోక్‌సభ ఎన్నికలలోపు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి హామీల అమలు జరిగేలా ప్రయత్నించాలని చూస్తున్నారు. ఇందులోభాగంగా సంయుక్త కిసాన్‌మోర్చా, కిసాన్ మజ్దూర్ మోర్చాతో సహా రైతు సంఘాలు మార్చ్‌కు పిలుపునిచానచయి. ఇదిలా ఉండగా ఓవైపు కేంద్ర ప్రభుత్వం తమను చర్చలకు ఆహ్వానిస్తుండగా మరోవైపు హర్యానాప్రభుత్వం రైతులను భయభ్రాంతులకు గురిచేస్తోందని రైతు నాయకుడు జగ్జిత్‌సింగ్ ధల్లేవాల్ ఆరోపించారు. కాగా ఢిల్లీసరిహద్దుల్లో 50 కంపెనీల సాయుధ కేంద్ర బలగాలను సిద్ధం చేసారు.

## రాజ్యసభ రేసులో సాగరిక ఘోష్ ..

### నలుగురి పేర్లు ఖరారు చేసిన టిఎంసి

**కోల్‌కతా, ఫిబ్రవరి 11:** రాజ్యసభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ తృణమూల్ కాంగ్రెస్ తమ పార్టీ తరఫున అభ్యర్థులను ఖరారు చేసింది. జర్నలిస్టు సాగరిక ఘోష్, తృణమూల్ కాంగ్రెస్‌నేత సుస్మితాదేవ్, మరో ఇద్దరి పేర్లను ఎంపిక చేసింది. ఈ విషయాన్ని ఆ పార్టీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. రాజ్యసభ ఎన్నికల్లో అభ్యర్థులుగా సాగరిక ఘోష్, సుస్మితాదేవ్, మహ్మద్ నదిముల్ హక్, మమతా ఠాకూరులను ప్రకటిస్తున్నందుకు సంతోషిస్తున్నాం. వారందరికీ శుభాకాంక్షలు. తృణమూల్ కాంగ్రెస్ తరఫున ఎన్నికైన వీరంతా భారతీయుల హక్కుల కోసం వాదించే మా పార్టీ వారసత్వాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తారని ఆశిస్తున్నాం అని పేర్కొంది. ఈ ట్వీట్‌ను సాగరిక ఘోష్ రిట్వీట్ చేశారు. సాగరిక ప్రముఖ పాత్రికేడు రాజ్‌దీప్ సర్దేశాయ్ సతీమణి కావడం గమనార్హం. ప్రఖ్యాత మీడియా సంస్థల్లో పని చేసిన ఆమె జర్నలిజంలో అనేక అవార్డులు సాధించారు. పలు పుస్తకాలు కూడా రాసారు.



దేశవ్యాప్తంగా ఏప్రిల్‌లో ఖాళీ అయ్యే 56 స్థానాలకు కేంద్రఎన్నికల సంఘం జనవరిలో నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. బెంగాల్‌లో మొత్తం 5స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8నుంచి రాజ్యసభ ఎన్నికలకు దరఖాస్తులు స్వీకరణ మొదలవగా ఆఖరు తేదీ ఫిబ్రవరి 15, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి అదేరోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు.

## నాటో సభ్యదేశాలు రక్షణ బడ్జెట్ పెంచకపోతే..

### నేనే రష్యాను ఉసిగొల్పుతా: ట్రంప్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 11:** నాటో సభ్యదేశాలు నిబంధన ప్రకారం రక్షణ బడ్జెట్లను పెంచుకోకపోతే తానే వాటిపైకి రష్యాను ఉసిగొల్పుతానని రిపబ్లికన్ అధ్యక్ష అభ్యర్థిత్వ బరిలో ఉన్న ట్రంప్ అన్నారు. ఆయన దక్షిణ కరోలినా ఎన్నికల ర్యాలీలో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తన హయాంలో జరిగిన నాటో సమావేశం



సందర్భంగా తాను సభ్య దేశాధినేతలకు ఈ విషయాన్ని తేల్చి చెప్పినట్లు వెల్లడించారు. గతంలో జరిగిన నాటో సమావేశంలో పెద్ద దేశాధినేత అప్పట్లో మాట్లాడుతూ కూటమి నిబంధనల మేరకు మేం రక్షణపై ఖర్చు చేయలేదనుకోండి. మాపై రష్యా దాడి చేస్తే అమెరికా కాపాడదా? అని ప్రశ్నించారు. అమెరికా వారిని రక్షించదని నేను నిర్మొహమాటంగా చెప్పాను. మాస్కో ఏం కావానుకుంటే అది చేయాలని ప్రోత్సహిస్తా అని వెల్లడించినట్లు ట్రంప్ ఈ సందర్భంగా చెప్పారు. ట్రంప్ వ్యాఖ్యలపై శ్వేతసౌధం ప్రతినిధి ఆండ్రూబెట్స్ స్పందిస్తూ హంతక పాలకులను మా మిత్రదేశాలపై ఉసిగొల్పుతాననడం భయంకరమైన విషయం. ఇలాంటివి అమెరికా, ప్రపంచశాంతి భద్రతలను ప్రమాదంలో పడేస్తాయి అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలు అమెరికాలోని రాజకీయ వర్గాల్లో కలకలం సృష్టించాయి. 2014లో క్రిమియాను రష్యా ఆక్రమించిన తర్వాత నాటో సభ్య దేశాలు అప్రమత్తమయ్యాయి. కోల్డ్‌వార తర్వాత భారీగా తగ్గించిన రక్షణ ఖర్చును మళ్లీ పెంచాలని నిర్ణయించాయి. 2024 నాటికి ఆయా దేశాల జిడిపిలో ఇది కనీసం 2 శాతం ఉండేలా చూసుకోవాలనుకున్నాయి. ప్రస్తుతం నాటోలో ఉన్న 31 దేశాల్లో కేవలం ఏడు మాత్రమే ఈ నిబంధనను పూర్తి చేశాయి. మరోవైపు ఉక్రెయిన్‌పై రష్యా దాడి ప్రారంభించటంతో కొన్ని నాటో దేశాల మీద ఆర్థిక ఒత్తిడి పెరిగిపోయింది.

## యుపిలో రాహుల్ న్యాయ్‌జోడో యాత్రలో మార్పులు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** ఎఐసిసి నాయకుడు రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్ర ఉత్తరప్రదేశ్ షెడ్యూలులో మార్పులు చేసారు.చ యూపి బోర్డ్‌పరీక్షలు కారణంగా ఈ మార్పులుచేసారు. భారత్‌ఝోడో న్యాయ్‌యాత్రను ఈనెల 14వ తేదీకి బదులుగా ఇపుడు 16వ తేదీ ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. 27, 28 తేదీల్లో యూపీని విడిచిపెట్టాల్సి ఉండగా ముందుగానే 22,23 తేదీల్లో యుపి నుంచి బుందేల్‌ఖండ్‌కు వెళుతుంది. యూపీలో రాహుల్ యాత్ర చాందౌలినుంచి ప్రారంభం అయి వారణాసి వెళుతుంది. భదోహి, ప్రయాగ్ రాజ్‌ప్రతా పర్యటించి అమేథి చేరుకుంటుంది. ఆ తర్వాత రాయబరేలి, లక్నోలో పర్యటిస్తుంది. ఫిబ్రవరి 19న అమేథి, రాయబరేలిలో పర్యటన ఉంటుంది. లక్నోనుంచి సీతాపూర్‌కు వెళ్లేబదులు ఇపుడు కాన్పూర్, ఝాన్సీ వెళ్లి అక్కడినుంచి మధ్యప్రదేశ్‌లోకి ప్రవేశిస్తుంది. ప్రైవేటు పాఠశాలలు, కాలేజీల్లో కార్యకర్తలు బస చేయాల్సి ఉందని, అయితే బోర్డు పరీక్షలు కారణంగా న్యాయ్‌యాత్ర షెడ్యూలులో మార్పులు చోటు చేసుకున్నాయని రాయ్ తెలిపారు. కాగా ఇండియా కూటమికి ఆర్ఎల్‌డి గుడ్‌బై చెప్పడం కూడా పశ్చిమ యూపిలో రాహుల్ పర్యటనకు గండిపడిందని, దీనితో యాత్రలో రీషెడ్యూలు చోటు చేసుకుందని కూడా చెపుతున్నారు.

## నేడే బీహార్ అసెంబ్లీలో నితీశ్ సర్కారుకు బలపరీక్ష

### మహాబోధి రిసార్ట్ నుంచి పాట్నాకు బిజెపి ఎమ్మెల్యేలు

**పాట్నా, ఫిబ్రవరి 11:** బీహార్ అసెంబ్లీలో సోమవారం జెడియు చీఫ్ నితీశ్‌కుమార్ నేతృత్వంలోని ఎన్డీఎ సర్కారు బలపరీక్ష ఎదుర్కోనుంది. గత కొన్ని రోజులుగా గయాలోని మహాబోధి రిసార్ట్‌లో ఉన్న బిజెపి ఎమ్మెల్యేలు ఇవాళ బయటికి వచ్చారు. ప్రత్యేక బస్సులో పాట్నాకు బయలుదేరారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపితో కలిసి పోటీ చేసిన జెడియు కేవలం 43 స్థానాలనే గెలుచుకుంది. బిజెపి దాని ఇతర మిత్రపక్షాలు 82 స్థానాల్లో విజయం సాధించాయి. మ్యాజిక్ ఫిగర్ దాటడంతో నితీశ్‌కుమార్ సిఎంగా ఎన్డీఎ సర్కారును ఏర్పాటు చేసింది. అయితే ఆ తర్వాత నితీశ్ బిజెపితో విభేదించి ఆర్జేడితో కలిసి మరోసారి సిఎంగా మహాకూటమి సర్కార్‌ను ఏర్పాటు చేశారు. తాజాగా ఆర్జేడీతో తెగదెంపులు చేసుకుని మళ్లీ బిజెపి పంచన చేరారు. మళ్లీ ఎన్డీఎ కూటమి సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన



నితీశ్ సోమవారం బలపరీక్ష ఎదుర్కోబోతున్నారు. మొత్తం 243 స్థానాలున్న బీహార్ అసెంబ్లీలో ప్రస్తుతం ఆర్జేడీ 75, కాంగ్రెస్ 19, సిపిఐ 12తో కలిపి మహాకూటమి బలం 110గా ఉన్నది. ప్రభుత్వ ఏర్పాటుకు 122 మంది సభ్యుల బలం అవసరం. ఎన్డీఎ కూటమికి బిజెపి 74, జెడియు 43తో కలిపి 125 మంది ఎమ్మెల్యేల మద్దతు ఉంది. కాబట్టి ఏదైనా తేడా జరిగితే తప్ప నితీష్ సర్కార్ బలపరీక్ష నెగ్గినట్లే.


## క్షమాభిక్ష పెట్టినందుకు హంగెరీ అధ్యక్షురాలు రాజీనామా



**బుడాపెస్ట్,ఫిబ్రవరి 11:** చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి హంగేరీ ప్రభుత్వం క్షమాభిక్ష ప్రసాదించడంపై దుమారం చెలరేగడంతో ఆదేశ అధ్యక్షురాలు కటాలిన్ నోవాక్ పదవినుంచి దిగిపోయారు. రాజీనామాచేసిన ఆమె ప్రజలను నొప్పించాలన్నది తన ఉద్దేశ్యం కాదనిప్రకటించారు. హంగేరీలో అధికారంప్రజలతో ఎన్నుకున్న ప్రధానిచేతుల్లో ఉంటుంది. అధ్యక్షులకు నామమాత్రపు అధికారాలు మాత్రమే ఉంటాయి. కాగా రెండేళ్లకిందట మార్చి 2022లో కటాలిన్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టారు. హంగేరీచరిత్రలో ఓ మహిళ అధ్యక్షురాలు కావడం ఇదే తొలిసారి. ప్రధాని విక్టర్ ఒర్బర్ ఆస్బార్న్‌కు కీలక మద్దతుదారుగా ఉన్న కటాలిన్ రాజీనామాచేయడం పరిస్థితులను మరింత తీవ్రంగా మారినచంది. కొద్ది రోజుల కిందట ఒక చిల్డ్రన్ హోమ్ డిప్యూటీ డైరెక్టర్ ఒక్కడి చిన్నారిపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ దారుణాన్ని బయటకు పొక్కకుండా ఆ అధికారికి సహకరించిన మరో ఉద్యోగికి అధ్యక్షురాలు ప్రభుత్వ సూచన మేరకు క్షమాభిక్ష పెట్టింది. ఇటీవలే ఈ విషయాన్ని స్థానిక ఒకవెబ్‌పోర్టల్ బయటకు తెచ్చింది. ప్రధాని రాజీనామాకు ప్రతి పక్షాలు పట్టు బట్టాయి. ఆందోళనకారులు అధ్యక్షుడి నివాసం ముందుధర్నాకు దిగారు. ప్రధానితో పాటు అధికారపక్షం మొత్తం ఈ ఘటనకు బాధ్యత వహించాలని డిమాండ్ చేసారు. ఖతార్‌లో జరుగుతున్న వరల్డ్‌పోలో ఛాంపియన్‌షిప్స్‌లో హంగేరి జట్టు మ్యాచ్‌ను చూసేందుకు అక్కడకువెళ్లిన అధ్యక్షురాలు నిరసనల విషయం తెలియగానే స్వదేశానికి చేరుకున్నారు. విమానం దిగనవెంటనే తాను రాజీనామా చేస్తున్నట్లు కటాలిన్ నోవాక్ ప్రకటించారు. ఎవరినీ నొప్పించాలనే ఉద్దేశ్యం తనకులేదని పిల్లలు కుటుంబాల రక్షణకే తాను అనుకూలమని స్పష్టం చేసారు.

## ముంబై విమానాశ్రయంలో భారీగా బంగారం పట్టివేత

**ముంబై, ఫిబ్రవరి 11:** ముంబై విమానాశ్రయంలో కమిషనరేట్ ఆఫ్ కస్టమ్స్ భారీగా బంగారాన్ని స్వాధీనం చేసుక్నుది. పలువురు వ్యక్తుల నుంచి 1.76 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ బంగారం విలువ రూ. 97 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. చెక్ఇన్ సమయంలో లగేజీ లోపలి లైనింగ్‌లో బంగారం దాచి తరలించేందుకు ప్రయత్నించారు. పలువురు దుస్తులు, చెప్పుల్లో పెట్టి తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ముంబయి కస్టమ్స్ అధికారులు సోషల్ మీడియాలో బ్యాగ్‌ను తనిఖీ చేస్తున్న విడియోను పోస్టు చేశారు. ఇదిలా ఉండగా.. ముంబయి కస్టమ్స్ జోన్ 2 ఇటీవల రూ. 4.29 కోట్ల విలువైన 7.88 కిలోల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నది. అలాగే, 16 ఐఫోన్లను సైతం స్వాధీనం చేసుకున్నది. ఫిబ్రవరి 6-7 తేదీల మధ్య కమిషనరేట్ ఐదు వేర్వేరు కేసుల్లో భారతీయుల నుంచి రూ. 3.49 కోట్ల విలువైన 6.33 కిలోల బంగారాన్ని




పట్టుకున్నది.ధరించిన బట్టలు, మొబైల్ ఛార్జర్, పర్సు, హెయిర్‌డ్రైయ్యర్, బ్యాగులు, పైపుల్లో బంగారాన్ని తరలిస్తున్న వారిని పట్టుకున్నట్లు కస్టమ్స్ అధికారులు వివరించారు.

## వ్యవసాయ చట్టాల రద్దు మోడీ ఎత్తుగడ మాత్రమే


### పంజాబ్‌లో ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గే

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** మూడు వ్యవసాయ చట్టాల నిలిపివేత మోడీ ఎత్తుగడ మాత్రమేనని, ఈ నల్లచట్టాల రద్దుకు సంబంధించి ఇప్పటివరకూ నోటిఫికేషన్‌కూడా వెలువడలేదని ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ధ్వజమెత్తారు. 2024లో కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ఈచట్టాలనురద్దుచేస్తుందని



హామీ ఇచ్చారు. కనీస మద్దతుధరపై చట్టం సహా పలు డిమాండ్లసాధనకోసమే 13న రైతులు ఛలో ఢిల్లీకి పిలుపునిచ్చిన క్రమంలో ఖర్గే విమర్శలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. గత పదేండ్లుగా మోడీ సర్కారు రైతులు, కార్మికులను దగాచేసిందని, పంజాబ్‌లోజరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సదస్సులో ఖర్గే ఆరోపించారు. ఇది మోడీ ఎత్తుగడ మాత్రమేనని, కేంద్ర ప్రభుత్వం దేశానికి వెన్నెముకవంటిరైతాంగం యువత వెన్నువిరిచిందని, కాషాయ పాలకులపై విరుచుకుపడ్డారు. తమ హక్కుల సాధనకోసం మళ్లీ దేశ రాజధాని బాటపట్టిన పంజాబ్ రైతాంగాన్ని తాను అభినందిస్తున్నానని ఖర్గే అన్నారు. రైతుల భూములను బడా కార్పొరేట్లకు దోచిపెట్టే చట్టాలను బీజెపి తీసుకొచ్చిందని, ఈ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా తాము పోరాటం చేసామని, భవిష్యత్‌లోనూ తమ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టంచేసారు.

## 16న కార్మిక, కర్షక సంఘాల గ్రామీణ్‌బంద్!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11:** కేంద్రప్రభుత్వందేశ వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని, రైతు, కార్మిక, వ్యతిరేక విధానాలు అమలుకు తెస్తోందని నిరసన తెలుపుతూ ఈనెల 16వ తేదీ దేశవ్యాప్తంగా గ్రామీణ్ బంద్‌కు ట్రేడ్‌యూనియన్లు, రైతు సంఘాలు పిలుపు నిచ్చాయి. ఇప్పటికే సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో 16వ తేదీ ఢిల్లీలతోని ప్రధాని నివాసం ముట్టడికి పిలుపునిచ్చినసంగతి తెలిసిందే. 16వ తేదీనాటి బంద్‌కు ట్రేడ్‌యూనియన్ల సంయుక్త వేదికతోపాటు రైతు సంఘాల సంయుక్తవేదిక కూడా ఉమ్మడిపిలుపునిచ్చింది. పంటలకు కనీస గిటుబాటుధరలు కల్పించాలని, నెలకు 26వేల రూపాయలు చొప్పున కనీస వేతనం చెల్లించాలని, కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దుచేయాలని, ఐపిసి, సిఆర్‌పిసిచట్టాలకు తెచ్చిన సవరణలనున రద్దుచేయాలని, ఉపాధి హామీని ప్రాథమిక హక్కుగా చట్టం అమలుచేయాలనికోరుతూ ఈసంఘాలు దేశవ్యాప్త గ్రామీణ బంద్‌కు పిలుపునిచ్చాయి. అన్నిపంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, అజయ్‌మిశ్రాతేనిని డిస్మిస్ చేయాలని, సమగ్ర రుణమాఫీ చట్టం సన్న చిన్నకారురైతులకు అమలుచేయాలని డిమాండ్ చేస్తున్నారు. నాలుగు కార్మిక నియమావళిలను రద్దుచేయాలనికూడా కోరారు. రైల్వే, రక్షణ రంగం, విద్యుత్, బొగ్గు, ఆయిల్, ఉక్కు, టెలికామ్, పోస్ట్స్, ట్రాన్స్‌పోర్ట్, ఎయిర్‌పోర్టులు, పోర్ట్ అండ్ డాక్ బ్యాంక్స్, బీమా శాఖల ప్రైవేటీకరణ నిలిపివేయాలని కోరారు. ఎంఎన్‌రేగా కింద 200 రోజులు పనిదినాలు కల్పించి 600 రూపాయలు దినసరి వేతనంగా చెల్లించాలని, పాత పించన్ పద్ధతిని పునరుద్ధరించాలని, సంఘటిత, అసంఘటిత రంగాల్లోని వారందరికీ సామాజికభద్రత కల్పించాలని కోరారు.

## అయోధ్యలో చెలరేగుతున్న గొలుసు దొంగలు

### 60 మంది మహిళల సూత్రాల గొలుసులు చోరీ



**అయోధ్య, ఫిబ్రవరి 11:** రామమందిరం ప్రారంభం జరిగినప్పటినుంచి అయోధ్య సందర్శనకు వస్తున్న పర్యాటకుల తాకిడి విపరీతంగా పెరిగింది. రోజురోజుకూ లక్షల్లోనే ఈ దివ్య రాముని దర్శనానికి తరలివస్తున్నారు. గతనెల 22వ తేదీనుంచి ఇప్పటివరకూ చూస్తే కనీసం రెండుకోట్లమంది అయినా భక్తులు వచ్చినట్లు ఆలయ ట్రస్టుకమిటీప్రతినిధులు చెపుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో రూపొందించిన ఈ బాలక్‌రామ్ సందర్శనకోసం దేశవిదేశీ యాత్రీకులు, భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. పనిలో పనిగా పర్యాటకుల రద్దీని సాకుగా తీసుకుంటూ దొంగలు సైతం రెచ్చిపోతున్నారు. భక్తుల నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులు దోచుకుపోతున్నారు. రామ్‌లల్లాను దర్శించుకునేందుకు ఇటీవల వెళ్లిన వారిలన ఒక మహిళ బంగారం చోరీచేసారు. పోలీసులకు ఫిర్యాదుచేస్తే తమకు ఇప్పటివరకూ 60 మంది మహిళల మంగళసూత్రాలు చోరీకి గురయినట్లు ఫిర్యాదులు వచ్చాయని అక్కడి పోలీసులుచెపుతుండటంతో భక్తులు విస్తుపోతున్నారు. రామమందిరం ప్రారంభోత్సవం తర్వాత భద్రతా ఏర్పాట్లనును కొంత సడలించడంతో దొంగలు తమ చేతివాటం చూపిస్తున్నారు. ప్రతిరోజూ యాత్రీకులనుంచి వస్తున్న ఫిర్యాదుల్లో అత్యధికశాతం నగదు, బంగారం ఫిర్యాదులేనని తేలింది. అయోధ్య ట్రస్టు అధికారులు వీటిపై దృష్టిసారించాలని, లేనిపక్షంలో వేలకోట్లతో నిర్మించిన అయోధ్య రామమందిరంతో పాటు అయోధ్య నగరానికి అప్రతిష్ట చేకూరే ప్రమాదం ఉందని వివిధ రామభక్త సంఘాలు ట్రస్టు దృష్టికి తీసుకెళ్లాయి.

# రాష్ట్రంలో కొత్తగా టెంపుల్ టూరిజం అభివృద్ధి

## పర్యాటక స్థలాలుగా అటవీప్రాంతాలు

## అధిక ఆదాయం లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేని విధంగా టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేయనుంది. ఇప్పటి వరకూ దేవాలయాలు, పర్యాటక రంగం వేర్వేరుగా ఉండేవి. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారిగా రాష్ట్రంలో టెంపుల్ టూరిజంను అభివృద్ధి చేయనున్నట్లు శనివారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేర్కొంది. దీంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధికి సైతం నూతన విధానాన్ని రూపొందించనుంది.

మరోవైపు, రాష్ట్రంలోని ప్రముఖ అటవీ ప్రాంతాలను సైతం పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దనుంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాలైన యాదాద్రి, భద్రాచలం, కాళేశ్వరం, కొండగట్టు, ఐనవోలు, బాసర, వేములవాడకు ప్రతీ ఏటా భక్తులు, యాత్రికులు వేల సంఖ్యలో తరలి వస్తుంటారు. ఈ పుణ్యక్షేత్రాలలో సౌకర్యాలను పెంచడం ద్వారా అధిక సంఖ్యలో పర్యాటకులను ఆకర్షించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ఈ పుణ్యక్షేత్రాల పరిసర ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దడం ద్వారా ఆదాయం సైతం భారీ మొత్తంలో వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే, ప్రస్తుతం రాష్ట్రంతో పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటకులను ఆకర్శిస్తున్న నాగార్జునసాగర్, కొలనుపాక దేవాలయం, నేలకొండపల్లి బౌద్ధ స్థూపం వంటి ప్రదేశాలను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించనుంది. అలాగే, ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన ములుగు జిల్లాలోని రామప్ప దేవాలయాన్ని అభివృద్ధి చేసి ఆలయ విశిష్టతను మరింత పెంచేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఈ ఆలయం పరిసరాల్లో ఉన్న శిథిల ఆలయాలను పునరుద్ధరించేందుకు త్వరలోనే కార్యాచరణ రూపొందించనుంది. మరోవైపు, రాష్ట్రంలో పర్యాటక శాఖకు చెందిన విలువైన ఆస్తులు వృధాగా పడి ఉన్నాయి. వీటిని సైతం ఆదాయమార్గంగా మలచుకోవడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈమేరకు రాష్ట్రంలోని అనువైన అటవీ ప్రాంతాలతో పాటు పర్యావరణహిత పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతారు. వాటిని ఐటీ పరిశ్రమతో సైతం అనుసంధానించనున్నారు.

# రైతుల ఆందోళనను అడ్డుకొంటున్న కేంద్రం

## మాజీ పిసిసి అధ్యక్షుడు విహెచ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రైతులు న్యాయమైన కోర్కెలపై మాట్లాడే హక్కు కూడా లేకుండా ఢిల్లీలోని నరేంద్రమోడి ప్రభుత్వం అణిచివేతకు గురి చేస్తున్నదని ఈనెల 13న రైతుల ఆందోళన జరగకుండా అడ్డుకుంటున్నదని మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. ఆదివారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ నెల 14న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. దామోదర సంజీవయ్య ట్రస్ట్ చైర్మన్‌గా పలు కార్యక్రమాలు చేపడుతామని ఆయన తెలిపారు. రైతులకు కనీసం మాట్లాడే హక్కులేకుండా చేయవద్దని రైతులు బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయడం ఖాయమని ఆయన అన్నారు.

# యాదాద్రిపైకి ఆటోలకు అనుమతి



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త:** యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి కొండపైకి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జెండా ఊపి ఆటోలను అనుమతించారు. నియమించిన కండిషన్స్‌తో ఆటోలను సజావుగా నడుపుకోవాలని ఆటో కార్మికులకు సూచన చేశారు. ఆటోలను కొండపైకి అనుమతించే కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్, డిసిసి దేవస్థాన అధికారులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆటోలో జిల్లా అధికారులకు ఎక్కించుకొని ఆటో నడిపారు. గత రెండు సంవత్సరాల తర్వాత ఆటోల అనుమతితో ఆటో కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# కామారెడ్డి జిల్లా ఆస్పత్రి ఘటనలపై విచారణ

## అటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు

## మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని కామారెడ్డి జిల్లా ఆసు పత్రిలోని ఐసీయూలో రోగిని కరచిన ఎలుక పేరుతో వివిధ పత్రికల్లో వచ్చిన వార్త కథనాల నేపథ్యంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ స్పందించారు.

ఈ ఘటనపై రాష్ట్ర వైద్య విధాన పరిషత్ కమిషనర్‌ను విచారణ జరిపి నివేదికను అందించాలని మంత్రి ఆదేశించారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికా రులను మంత్రి ఆదేశించారు. ప్రగతినగర్‌లో కొత్తగా 150 పడకల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ప్రసాద్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉత్తమ ప్రమాణాలతో కూడిన విద్య, వైద్య, ఆరోగ్య భద్రతను ప్రజలకు అందిస్తున్నామని మంత్రి తెలిపారు. త్వరలో డిజిటల్ హెల్త్‌కార్డులను ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు.

# అధికారంలోకి రాగానే హామీలను మరిచిన సర్కారు

## 2 నెలల నుంచి అందని ఆసరా పెన్షన్లు

## తులం బంగారంపై బడ్జెట్‌లో నిధులు కేటాయింపు నిల్

## మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరిస్తుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ పథకం కింద లబ్దిదారులకు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే మాట మార్చిందన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు పెద్దింటి ఆడపిల్లకు అండగా ఉండేందుకు షాదిముబారక్, కళ్యాణ లక్ష్మీ పథకాన్ని మాజీ సీఎం కెసిఆర్ ప్రారంభించారని తెలిపారు.

**మైనార్టీలకు మొండి చెయ్యి చూపిన కాంగ్రెస్ ప్రభుత్వం**

ఎన్నికల్లో మైనార్టీలకు పెద్ద పీట వేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి బడ్జెట్‌లోనే మొండి చెయ్యి చూపిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని హజ్ హౌస్‌లో ఉమ్రా యాత్రకు వెళ్ళే 10 మంది ముస్లిం యువకులకు అభినందనలు తెలిపి మాట్లాడారు. అల్లా దయతో ఉ మ్రా యాత్రను సంతోషంగా ముగించుకొని రావాలన్నారు. హైదారాబాద్ తర్వాత సిద్దిపేటలోనే హజ్ హౌస్ నిర్మాణం చేశామన్నారు. ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్‌లో రూ. 4 వేల కోట్లు కేటాయిస్తామని చెప్పి రూ.2.200 కోట్లు కేటాయించి మోసం చేసిందన్నారు.



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు

# మిర్చికి ముడత తెగులు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** తెలంగాణలో మిర్చి పంటపై తెగుళ్ల విజృంభిస్తుండటంతో రైతాంగం ఆందోళన చెందుతోంది. ప్రధానంగా మిర్చి తోటలకు ముడత తెగులు వ్యాపిస్తోంది. మొక్కలు నాటిన నెల రోజుల వరకూ పంట బాగానే ఉన్నా తెగులు సోకడంతో చెట్టు పెరుగుదల నిలిచిపోయినట్లు పలువురు చెబుతున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో చేతికి రావాల్సిన మిర్చి పంటకు ముడత తెగులు సోకడంతో ఇప్పటికీ పూత కూడా రాలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెట్టు పెరుగుదల లేక పూత, పిందె, కాయ రావడం లేదని అంటున్నారు. కొన్ని చోట్ల ఒక్కో చెట్టుకు 5 కాయలకు మించి దిగుబడి రావడం లేదని వాపోతున్నారు. దీంతో జగిత్యాల, మెదక్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, నల్లగొండ తదితర జిల్లాలో తెగుళ్లతో చివరికు మిర్చి తోటలను పశువులకు మేతగా వదలివేస్తున్నారు. గడ్డి దొరక్క అల్లాడుతున్న జీవాలకు కనీసం ఆకులైనా ఉండాలని వదలివేస్తున్నారు. ఒక్కో మొక్క 2 రూపాయల చొప్పున ఒక్క ఎకరానికి గాను నారు కొనుగోలుకు 16 వేల రూపాయలకు పైగా ఖర్చవుతోంది, అంతేకాకుండా పాటు పొలాన్ని సాగుకు సిద్ధం చేసుకునేందుకు ఖర్చులు, ఎరువులు, కూలీల తదతర వాటికి ఎకరానికి 50 వేల రూపాయల వరకూ పెట్టుబడి పెట్టినట్లు పలువురు రైతులు చెబుతున్నారు. ఒక్క జగిత్యాల జిల్లాలోనే దాదాపు 900 ఎకరాలకు పైగా తెగుళ్లతో పంట పూర్తిగా నష్టపోగా, మరో వెయ్యి ఎకరాల్లో దిగుబడి సగానికి పైగా తగ్గిపోయిందని రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు.

# మహిళా కుటుంబాలకు చేదోడుగా ఆర్థిక కార్యక్రమాలు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



మీడియాతో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**ప్రభాతవార్త, నల్లగొండ:** మహిళలు కుటుంబాలకు చేదోడు వాదోడుగా ఆర్థిక కార్యక్రమాలు ఉండేందుకు ఉపాధి నిచ్చే ఆర్థిక కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని టీటీడీసీలో మహిళలకు ఉద్దేశించి ఏర్పాటు చేసిన వివిధ వృర్థాలతో రూపొందించిన చేతి ఉత్పత్తుల శిక్షణ ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో పురుషుల సంపాదన ఒక్కటే కుటుంబానికి సరిపోదని, అందువల్ల మహిళలు ఆదాయం ఇచ్చే ఉపాధి కార్యక్రమాలలో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు. పేదలకు చేదోడుగా నిలిచి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వివిధ వృర్థాలతో ఉత్పత్తుల తయారీలో వారి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చేసే కార్యక్రమాలను చేపడతామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి వ్యవసాయ వృర్థాలతో టీ కప్పులు తయారుచేసి మిషన్‌కు అవసరమైన రూ.15లక్షలను తన సొంత నిధుల నుండి మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. టిటిడిసిలో ఏర్పాటు చేసిన ప్రదర్శనలో వివిధ వృర్థాలతో మహిళలు తయారుచేసిన సుమారు 20 రకాల వస్తువులు ప్రదర్శనలో ఉంచడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఉచిత బస్సు ప్రయాణం ఇప్పటివరకు 17 కోట్ల మంది ప్రయాణించడం జరిగిందని తెలిపారు. రెండు నెలల్లో గృహలక్ష్మి పథకాన్ని అమలులోకి రానుందన్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీలకు కొత్త కోర్సులను నేర్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. కలెక్టర్ దాసరి హరిచందన మాట్లా డుతూ.. మహిళలందరూ స్వయంగా ఆర్థిక కార్యక్రమాలు చేసుకున్నప్పుడే స్వయం సమృద్ధి సాధిస్తారని అన్నారు. మహిళలు చేపట్టే ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యంతోపాటు, బైబ్యాక్ విధానంలో అమ్మకం చేసేందుకు అనేక కార్యక్రమాలు ఉన్నాయని, గ్రూపుగా మహిళలు కార్యక్రమాలను చేయాల్సిందిగా ఆమె పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా 20 రకాల వృర్థాలతో తయారుచేసిన చేతి వృత్తులను ప్రదర్శనలో ఉంచారు.

# కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయండి

## కాంగ్రెస్ కిసాన్ సెల్ పిలుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** భారత రాష్ట్ర సమితి అధినేత కృష్ణా జలాలపై పెట్టిన నల్లగొండ బహిరంగసభను నిరసిస్తూ సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా కె.చంద్రశేఖర్‌రావు దిష్టిబొమ్మను దగ్ధం చేయాలని తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సెల్ చైర్మన్ సుంకెట అన్వేషన్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ పదేళ్లలో పాలమూరు ప్రాజెక్టులపై వివక్ష చూపిన కెసిఆర్‌కు ఇపుడు మాట్లాడే అర్హత లేదని ఆరోపించారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 2015 జూన్11న శంకుస్థాపన చేస్తే కేవలం 40శాతం పనులు పూర్తిచేశారని ఇది పూర్తి అయితే నల్లగొండ, రంగారెడ్డి మహబూబ్‌నగర్ జిల్లాలో 3లక్షల 30వేల ఎకరాలకు సాగు నీరు అందేదని ఆయన అన్నారు. రేవంత్‌రెడ్డి కొడంగలన నారాయణ పూర్ లిఫ్ట్ ఇరిగేసన్ కోసం రూ 245 కోట్లు విడుదల చేశారని మూడు లక్షల ఎకరాలకు కొత్త ఆయకట్టు వస్తుందని ధీమా వ్యక్తంచేశారు.



నాయకులతో కలిసి అభివాదం చేస్తున్న రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

# బిసిల బడ్జెట్ రూ.20 వేల కోట్లకు పెంచాలి

## రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీల బడ్జెట్ రూ. 8వేల కోట్లు సరిపోదని దానిని రూ. 20వేల కోట్లకు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ.ఆర్. కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం కాచిగూడలోని బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్ రూ.2లక్షల 75 వేల కోట్ల బడ్జెట్‌లో బీసీలకు రూ.8వేల కోట్లు కేటాయిస్తే ఏ మూలకు సరిపోదని ప్రశ్నించారు. బడ్జెట్‌లో కొత్త స్కీములు ఏమిలేవన్నారు. స్కాలర్ షిప్‌లు, మెస్ చార్జీలను పెంచే ప్రస్థావనే లేదన్నారు. ఫీజు రియంబర్స్ మెంట్ చేస్తామని సీఎం ఇచ్చిన హామి బడ్జెట్‌లో కేటాయించలేదన్నారు. కొత్తగా 119 బీసీ రెసిడెన్సియల్ స్కూల్స్ ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో నిదులు కెటాయించలేదన్నారు. బిసి, ఇబిసి విద్యార్థులకు కూడా ఫీజులు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గుజ్జ కృష్ణ, గవ్వల భరత్ కుమార్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన

# మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌కు మంచిర్యాల జిల్లా పోలీసులు ఆదివారం నోటీసులు అందించారు. గత వారం రోజుల క్రితం మంచిర్యాల జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో బాల్కసుమన్ సిఎం రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనిపై స్థానిక కాంగ్రెస్ నాయకుల ఫిర్యాదు మేరకు మంచిర్యాల పోలీసులు 294బి,504,506 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

# అంబేద్కర్ ఓపెన్ వర్సిటీలో

## డిగ్రీ, పిజి ప్రవేశాలకు

## గడువు 29కి పెంపు

హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో నేరుగా ప్రవేశాలు తీసుకునే వారికి గడువును పెంచారు. ఈ నెలాఖరు(ఫిబ్రవరి 29) వరకు అవకాశం కల్పించినట్టు యూనివర్సిటీ అధికారులు తెలిపారు.

డిగ్రీలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులతోపాటు పీజీలో ఎంఏ, ఎంకా, ఎంఎస్సీ కోర్సుల్లో, బీఎల్ఐఎస్సీ, ఎంఎల్ఐసీ, పీజీ డిప్లమాతోపాటు పలు సర్టిఫికెట్ కోర్సుల్లో 2023-24 విద్యా సంవత్సరం ప్రవేశానికి అడ్మిషనన నోటిఫికేషన్ విడుదల అయినట్టు అధికారులు ప్రకటించారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్థులు, ఫీజు కోర్సులు తదితర వివరాలను యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైటోలన పొందుపరచినట్టు అధికారులు తెలిపారు. పూర్తి వివరాలను వెబ్‌సైట్‌లో చూసుకోవాలని అధికారులు సూచించారు. ఫిబ్రవరి 29 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి అవకాశం కల్పించగా అపరాధ రుసుం రూ. 200తో మార్చి 31 వరకు అవకాశం

## ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలో

# అన్ని కులాలు, మతాలకు సమప్రాధాన్యం



గజమాలతో మంత్రి పొన్నం ప్రభాకర్, సిద్ధరామేశ్వరస్వామిజీ, వేముల వెంకటేష్, దైవజ్ఞశర్మ, శివరాజ్‌లను సన్మానిస్తున్న దృశ్యం

## శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్

## విద్యతోనే వడ్డెరలు అన్ని రంగాల్లో ఎదుగుతారు : మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి నవయువ నాయకుడు రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని అన్ని కులాలు, మతాలను సమానం దృక్పథంతో ముందుకు తీసుకువెళుతున్నారని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. వడ్డెరలు వడ్డెరలను ఎస్టీ జాబితా చేర్చాలన్న మీ ప్రధాన డిమాండ్‌తోపాటు సమర్పించి మిగతా వాటిని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసానిచ్చారు. ముఖ్యంగా వడ్డెర్లకు రాష్ట్ర రాజ కీయంలో ప్రమేయముండాలి, ఎదగాలని కోరుకుంటున్నాని అన్నారు. జాతీయ వడ్డెర సంఘం, తెలంగాణ ఆధ్వర్యంలో ఆదివారం రవీంద్రభారతిలో సంఘం జాతీయాధ్యక్షుడు వేముల వెంకటేష్ సభాధ్యక్షతన వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేర్చాలి అన్న డిమాండ్‌తో ఏర్పాటు చేసిన వడ్డెర ఆత్మగౌరవ సభకు ముఖ్యఅతిథిగా స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, విశిష్ట అతిథి మంత్రి పొన్నం ప్రభాకర్, గౌరవ అతిథులు కర్ణాటక బిసి సంక్షేమశాఖ మంత్రి శివరాజ్ సంగిడె, సిద్దరామేశ్వరస్వామిజీ తదితరులతో జ్యోతి వెలిగించి ప్రసంగించారు. వేముల వెంకటేష్ అధ్యక్షోపన్యాసంలో వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేరాలన్న ప్రధాన డిమాండ్‌తోపాటు ఏడు డిమాండ్లను సభాపతి, మంత్రి ద్వారా ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి అందజేస్తున్నామన్నారు.

పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ వడ్డెరలు సామాజిక, ఆర్థిక, రాజకీయరంగాల్లో ఎదగాలంటే తల్లిదండ్రులు పిల్లలను అత్యున్నత విద్యావంతుల్ని చేయాలన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్, శ్రీసిద్ధరామేశ్వరస్వామిజీ, దైవజ్ఞశర్మ, వేముల వెంకటేష్ తదితర ప్రధాన అతిథులపై పుష్పరేకులు కురిపిస్తూ గజమాలతో ఘనంగా సత్కరించారు.

# డేట్ ఆఫ్ అపాయింట్‌మెంట్ ప్రకటించండి

## ప్రభుత్వానికి ఆర్టీసి కార్మిక సంఘాల విజ్ఞప్తి

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** టీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే డేట్ ఆఫ్ అపాయింట్‌మెంట్‌ను ప్రకటించాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. దీనికి సంబంధించి గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాయి. ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన 2013కు సంబంధించిన వేతన సవరణ బకాయిలు 50 శాతం బాండు డబ్బులు రూ.280 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే, గత ప్రభుత్వం పది సవంత్సరాలుగా ఆర్టీసీ కార్మికులకు వేతన సవరణ చేయలేదనీ, ఈ కారణంగా వేతన సవరణ గురించి స్పష్టమైన ప్రకటన చేయాలని కోరతున్నారు. అలాగే, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేతన సవరణ కోరుతూ ఆర్టీసీ కార్మికులు దాదాపు 43 రోజుల పాటు సమ్మె నిర్వహించారు. దీంతో అప్పటి ప్రభుత్వం ఆర్టీసీ కార్మిక సంఘాలను ఏకపక్షంగా రద్దు చేసి వాటి స్థానంలో వెల్ఫేర్ కమిటీలను ఏర్పాటు చేసింది. ఆ తరువాత వెల్ఫేర్ కమిటీలు కూడా నామమాత్రంగా తయారయ్యాయి. ఈ నేపథ్యంలో గత ఎన్నికల సమయంలో టీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వం విలీనం చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి అసెంబ్లీలో బిల్లును కూడా ఆమోదించి గవర్నర్ ఆమోదానికి పంపింది. అయితే, గవర్నర్ అనూహ్యంగా బిల్లుపై న్యాయ సలహాలు కోరుతూ ఫైలును పంపడంతో విలీనం ప్రక్రియకు తాత్కాలికంగా బ్రేక్ పడింది. తదనంతరం ఆర్టీసీ కార్మికులు సంఘాలకు అతీతంగా గవర్నర్ కార్యాలయమైన రాజ్‌భవన్ ఎదుట ధర్నా చేయడం తదితర పరిణామాల నేపథ్యంలో బిల్లుకు గవర్నర్ ఆమోద ముద్ర వేశారు. ఆ తరువాత అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంతో టీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే అంశం మరోమారు తెరపైకి వచ్చింది. తాజాగా శనివారం సీఎం రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కొత్త టీఎస్‌ఆర్టీసీ బస్సుల ప్రారంభం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన వేతన సవరణ బకాయిలు 50 శాతం బాండు డబ్బులను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది.

# తెలంగాణలో 55 లక్షల ఎకరాల్లో యాసంగి

## ఇందులో వరి 40.50 లక్షల ఎకరాల్లో..

## రాష్ట్ర ప్రభుత్వానికి వ్యవసాయ శాఖ నివేదిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజనులో తెలం గాణలో ఇప్పటి వరకూ 101 శాతం మేర సాగైంది. మొత్తంగా అన్ని పంటలూ కలిపి 55 లక్షల ఎకరాల్లో సాగు చేశారు. ఈ మేరకు వ్యవసాయ శాఖ తాజాగా నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఇందులో వరి సాధా రణ సాగు 40.50 లక్షల ఎకరాలు కాగా, గత ఏడాదే సమయానికి 48.05 లక్షల ఎకరాల్లో వరి నాట్లు పడ్డాయి.

అయితే ఈ యాసంగిలో గత ఏడాది కంటే తక్కువగా 42 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. అలాగే మొక్కజొన్న 5.64 లక్షల ఎకరాల్లో, జొన్నలు 1.89 లక్షల ఎకరాలు, పప్పుశనగ 2.53 లక్షల ఎకరాలు, వేరుశెనగ 2.04 లక్షల ఎకరాల్లో సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ లెక్కన తేల్చింది.

ఇక రాష్ట్రంలోనే యాసంగిలో సాగులో అత్యధికంగా నిజామాబాద్ జిల్లా అగ్రస్థానంలో ఉంది. ఈ జిల్లాలో 4.83 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు వేశారు. తర్వాత నల్లగొండ జిల్లాలో 4.33 లక్షల ఎకరాలు, సూర్యా పేట్‌లో 3.78 లక్షల ఎకరాలు, సిద్దిపేట్‌లో 3 లక్షల ఎకరాలు, కామారెడ్డిలో 2.06 లక్షల ఎకరాలు, కరీంనగర్ జిల్లాలో 2.41 లక్షల ఎకరాల చొప్పున యాసంగి సాగు జరిగింది.

# మహిళా ఉద్యోగి పట్ల అనుచిత ప్రవర్తన

## జడ్జి ప్యానల్ నుంచి న్యాయవాది సంజయ్‌కుమార్ తొలగింపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** హైకోర్టు ప్రాంగణంలో మహిళా ఉద్యోగిని పట్ల సీనియర్ న్యాయవాది సంజీవ్ కుమార్ అనుచితంగా వ్యవహరించిన తీరును న్యాయవాదులు సీరియస్‌గా తీసుకున్నారు. జడ్జి ప్యానల్‌లో ఉన్న ఆయన ఇటీవల హైకోర్టు భవనంపై మహిళా ఉద్యోగినితో అనుచితంగా వ్యవహరించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఈ విషయాన్ని కొందరు న్యాయవాదులు హైకోర్టు రిజిస్ట్రార్ దృష్టికి తీసుకువెళ్లారు. అంతేగాక బార్ కౌన్సిల్‌కు కూడా ఫిర్యాదు చేశారు. దీంతో సీరియస్ అయిన హైకోర్టు ఆయనను జడ్జి ప్యానల్ నుంచి తొలగించింది.

సంజీవ్‌కుమార్ గతంలో హైకోర్టులో ప్రభుత్వ స్పెషల్ జీపీగా కూడా పని చేశారు. అదే విధంగా సంజీవ్‌కుమార్‌తో సన్నిహితంగా ఉన్న స్టెనోన్ను కూడా బాధ్యతల నుంచి తప్పిస్తూ రిజిస్ట్రార్ నిర్ణయం తీసుకున్నారు. ఈ సంఘటన న్యాయవాద వర్గాల్లో సంచలనం సృష్టించింది.

# దేశంలో కరోనా తాజా కేసులు - 376

## మరొకరు మృతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 376 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా మృతి ఒక్కరు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,27,151కు చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,92,819మంది కోలుకోగా 870 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,462కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,75,513 కి చేరగా, 80,26,704మంది వరకు కోలు కున్నారు. 1,48,588 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,540కి చేరింది. అందులో 68,45,418మంది కోలుకున్నారు. 72,102మంది మరణించారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్‌పై మహిళా రైతుల దాడి

### అచ్చంపేటలో అన్నదాత ఆక్రందన..

### వేరుశనగకు మద్దతు ధర కల్పించాలంటూ తీవ్రఆందోళన

### లింగాల చౌరస్తాలో రైతుల నిరసన, ధర్నా

### నిలిచిపోయిన రాకపోకలు



వేరుశనగ కుప్పలపై చైర్మన్‌ను తోసేసి నిరసన తెలుపుతున్న మహిళా రైతులు

**అచ్చంపేట, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఆరుగాలం చెమటోడ్చి రాత్రి పగలు తేడా లేకుండా శ్రమనంతా దారపోసి వ్యవసాయాన్ని సాగు చేస్తూ పండించిన పంటలను విక్రయించేందుకు మార్కెట్‌కు తీసుకెళ్తే రైతన్నలకు పండించిన పంటకు మద్దతు ధర కల్పించకపోవడంతో నిరాశే మిగులుతోంది. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన రైతన్న బ్రతుకు మాత్రం మారడం లేదు. వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం కొనసాగిస్తూ ప్రపంచానికే మూడు పూటల బువ్వ పెడుతున్న కర్షకుల కళ్లలో దళారులు పాలకులతో కుమ్మక్కై ప్రతినిత్యం రైతన్న పొట్ట కొడు తున్నారని చెప్పుకోవచ్చు. వ్యవసాయాన్ని సాగు చేసేందుకు భూమినే నమ్ముకొని ఉన్న రైతన్నలు ఆ భూమినే తాకట్టు పెట్టి ఎన్నో అప్పులు చేసి పంటలను సాగు చేస్తే పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తారనే ఆశతో ఉన్న రైతన్నలకు పంట చేతికి రాగానే దళారుల రూపంలో కొంత మంది మోసం చేస్తుంటే మరో ప్రక్క పాలకులు దళారులకే మద్దతు తెలుపుతూ రైతన్న పండించిన పంటకు మద్దతు ధర కల్పించకపోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చాలని తనువు చాలించిన రోజులెన్నో. నిష్పక్షపాతంగా భూమినే నమ్ముకొని నిజాయితీగా బ్రతుకున్న రైతన్నకు మాత్రం ప్రతినిత్యం ఎన్నో ఇబ్బందులు, నిరాశలే ఎదురవుతున్నాయి. రైతన్న పొట్ట కొడుతూ దర్జాగా పెద్ద పెద్ద కారులో తిరుగుతున్న దళారులకు మాత్రం ప్రతినిత్యం సకల సౌకర్యాలు కలుగుతున్నాయని చెప్పుకోవచ్చు. రైతన్నను మోసం చేస్తూ వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకులతో కుమ్మక్కైన దళారులను ఉన్నత పాలక వర్గాలు, ఉన్నతాధికారులు మాత్రం ఏ నాడు కూడా రైతన్న పక్షాన నిలబడి మేమున్నామని భరోసాను కల్పించిన దాఖలాలు లేవు. ఎన్నికలకు ముందు తాము గద్దెనెక్కేందుకు మాత్రం ఊకదంపుడు ఉపన్యాసాలిస్తూ రైతన్నకు అండగా ఉంటామని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తామని ప్రసంగాలు చేస్తున్నారే తప్ప గద్దెనెక్కిన తర్వాత రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో ఎందుకు సుముఖత చూపడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రైతన్న చేసిన పాపమేమిటి. వ్యవసాయాన్ని నమ్ముకొని పంటలను తమ పిల్లల వలే సాగు చేస్తూ జీవనం గడపడమే వారు చేసిన పాపమంటూ పలువురు వాపోతున్నారు. రైతన్న పంటలను సాగు చేసేందుకు ఎరువులు, విత్తనాలు కొనుగోలు చేసే సమయం నుంచి పంట చేతికొచ్చి విక్రయించే వరకు వ్యాపారస్తులు, దళారుల చేతుల్లో మోసపోకతప్పడం లేదని చెప్పుకోవచ్చు. రైతన్నలు సాగు చేసి పండించిన వేరుశనగ పంటను విక్రయించేందుకు అచ్చంపేట నడిబొడ్డున ఉన్న వ్యవసాయ మార్కెట్ గోదామ్‌కు తీసుకొచ్చారు. వ్యవసాయ మార్కెట్‌లో వేరు శనగకు మద్దతు ధర కల్పించకపోవడం వల్ల వేరుశనగ పంటకు మద్దతు ధర కల్పించాలని రైతులు గత మూడు రోజుల క్రితం కార్యాలయం ముందు ధర్నా, నిరసన చేపట్టారు. అధికారుల కోరిక మేరకు రైతులు ధర్నాను విరమింపజేశారు. ఆదివారం భారీ ఎత్తున వ్యవసాయ మార్కెట్‌కు వేరుశనగను విక్రయించేందుకు రైతులు తమ పంటలను తీసుకొచ్చారు. పంటలకు మద్దతు ధర కల్పించకపోవడం వల్ల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. అయిన కూడా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణ స్పందించకపోవడంతో కోపోద్రిక్తులకు గురైన రైతులు మద్దతు ధర కల్పించాలంటూ ధర్నా నిరసనకు దిగారు. మార్కెట్ కమిటీ నిర్ణయించిన ధరలు వేరుశనగ ఎక్కువ ధర రూ.7060, తక్కువ ధర రూ.4816లు ఉండగా, మోడల్ ధర రూ.6510, వచ్చిన రైతులు 709 మంది రావడంతో మద్దతు ధర కల్పించడం లేదని రైతన్నలు కోపోద్రిక్తులయ్యారు. దీంతో అక్కడే ఉన్న మార్కెట్ కమిటీ చైర్మన్ అరుణను మద్దతు ధర కల్పించాలని కోరుతూ డిమాండ్ చేశారు. మహిళా రైతులు కోపాన్ని కట్టలు తెంచుకొని మద్దతు ధర కల్పించాలంటూ చైర్మన్ అరుణపై దాడికి పాల్పడ్డారు.

మద్దతు ధర కల్పించకపోతే చెప్పులతో కొడుతామని మహిళా రైతు తీవ్ర ఆక్రంధనతో చైర్మన్‌పై విరుచుకుపడింది. దీంతో ఆగకుండా చైర్మన్ అరుణను పల్లీ కుప్పలపై తోసివేసి వేరుశనగ పంటను ఆమెపై వెదజల్లి నిరసన తెలిపారు. రైతులంటే చిన్న చూపా అంటూ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఎందుకు కల్పించడం లేదని, రైతన్నలు ప్రశ్నల వర్షం కురిపించారు. దీంతో రైతన్నల ఆవేశం తారా స్థాయికి చేరుకుంది. అచ్చంపేట పట్టణంలోని లింగాల చౌరస్తా వరకు చైర్మన్ అరుణను లాకెళ్లి చౌరస్తాలో కూర్చొబెట్టి ఆమె చుట్టూ రైతులందరు కూర్చొని వేరుశనగ పంటకు మద్దతు కల్పించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా, నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. విషయం తెలుసుకున్న అచ్చంపేట పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆదివారం నిర్వహించిన టెండర్లను రద్దు చేసి సోమవారం షెడ్యూల్ నిర్వహిస్తున్నట్లు మార్కెట్ యార్డ్ అధికారులు ప్రకటించడంతో రైతులు పోలీసుల మాటకు కట్టుబడి ధర్నా, నిరసనను విరమించారు.

# పక్కదారి పడుతున్న 'రాజకీయ భాష'

## మీడియా బహిష్కరించాలని పలువురు వక్తల సూచన

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ నాయకులు, వారి అనుచరులు ఉపయోగిస్తున్న భాష తీవ్ర అభ్యంతరకరంగా ఉందంటూ సీనియర్ పాత్రికేయులు, కవులు, మేధావులు, మాజీ న్యాయమూర్తులు విమర్శించారు. ప్రజాస్వామ్యదేశంలో ఉన్న మనం వాడే భాష సభ్యంగా ఉండాలని, అసభ్యకర పదజాలం సమాజంలో తీవ్ర ప్రభావాలకు దారితీస్తుందని హెచ్చరించారు. జూబ్లీహిల్స్‌లోని దసపల్లా హోటల్‌లో ఆదివారం సాయంత్రం తెలుగు రాష్ట్రాల రాజకీయ పరిభాషపై రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయనాయకులు, విద్యావంతులు, ఉన్నతస్థానంలో ఉన్నవారు సమాజానికి ఆదర్శంగా ఉండాల్సిన తరుణంలో పెడదోరణులు అవలంబిస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రాజకీయ ప్రసంగాలు, చర్చలు, విశ్లేషణలలో పరస్పర నిందలు, దూషణలకే ప్రాధాన్యతనిస్తున్నారని వాపోయారు. ఒకరితో ఒకరు పోటీపడి తిట్టుకుంటూ రాజకీయలతో సంబంధం లేనివారిని సైతం ఈ రొంపిలోకి లాగుతున్నారన్నారు.

ముఖ్యంగా వార్తా ఛానల్లు, సామాజిక మధ్యమాలు, పత్రికలు ఈదుర్భాషలతో నిండిపోతున్నాయని పేర్కొన్నారు. సామాన్య ప్రజలతోపాటు విద్యార్థులపై కూడా ఈ చెడు ప్రభావం పడే ప్రమాదముందన్నారు. దీనికి అడ్డుకట్ట వేయకపోతే ఈ విషసంస్కృతి సమాజం మొత్తం చీడలా వ్యాపించే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
వివిధ టివి ఛానల్లు, పత్రికలు, సామాజిక మాధ్యమాలు ఇటువంటి భాషను భహిష్కరించాలని పిలుపునిచ్చారు. బాధ్యతగల పౌరులు సైతం ఇలాంటి భాషను ప్రోత్స హించకుండా ఇలాంటి భాషను ఉపయోగించేవారికి ఓటు ద్వారా తగిన గుణపాఠం తెలుపాలని కోరారు. సభ్యత, బాధ్యతగల పౌరులుగా తామంతా ఈ అసభ్యకర పదజాలాన్ని అభిశంషిస్తున్నామని, ఇటువంటి భాషను ఎవరు వాడినా నిరసనలు తెలియజేస్తున్నామని, ఇరు రాష్ట్రాల్లో పలుచోట్ల సమావేశాలు నిర్వహించి ప్రజలను సైతం చైతన్యవంతం చేసే ప్రయత్నం చేస్తామన్నారు. ఈ సమావేశంలో ప్రముఖ కవి అందెశ్రీ, ప్రొఫెసర్ హరగోపాల్, ఉండవల్లి అరుణ్‌కుమార్, సీనియర్ పాత్రికేయులు కె.రాంచంద్రమూర్తి, కె.శ్రీనివాస్, తెలకపల్లి రవి, కె.శ్రీనివాస్‌రెడ్డి, మల్లేపల్లి లక్ష్మయ్య, డి.చంద్రశేఖర్‌రెడ్డి, మాడభూషి శ్రీధర్, కె.మాధవరావు, చలమేశ్వర్, జి.రఘురాం తదితరులు పాల్గొన్నారు.

# విహార యాత్రలో విషాదం

## ముగ్గురు మృతి

**రంపచోడవరం, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం గ్రామ సమీపంలో ఉన్న సీతపల్లి వాగులో విహారయాత్రకు వచ్చిన ఐదుగురిలో ముగ్గురు స్నానానికి దిగి ప్రమాదవశాత్తు మృతి చెందిన సంఘటన ఆదివారం నాడు చోటుచేసుకుంది.

గోకవరం మండలం రంప ఎర్రంపాలెం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి చదువుతున్న ఐదు గురు విద్యార్థులు ఆదివారం విహారయాత్రకు వచ్చి సీతపల్లి వాగులో స్నానానికి దిగారు. లోతైన ప్రదేశం కావడంతో ముగ్గురు మునిగి పోయి మృతి చెందారు. మృతులు కాకర వీర వెంకట అర్జున్ (16), జి.లావేటి రామన్ (16), అండి బోయిన రామన్ (16), సమాచారం అందిన వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది, గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాలను వెలికి తీసి పోస్టు మార్టం నిమిత్తం రంపచోడవరం, ఏరియా ఆసుపత్రికి తరలించారు.

# ఫైనల్‌పోరులో భారత్ అండర్-19 ఓటమి

## 79 పరుగులు తేడాతో ఆసీస్ జట్టు విక్టరీ



**బెనోని, ఫిబ్రవరి 11 :** అండర్19 ప్రపంచకప్ 2024లో టీమిండియాకు ఊహించనిపరాజయం ఎదురయింది. అసాధారణప్రదర్శనతో ఓటమెరుగని జట్టుగాఫైనల్‌చేరిన యువభారత్ కీలకపోరులోమాత్రం దారుణంగా విఫలం అయింది. ఆస్ట్రేలియాతో ఆదివారం జరిగిన ఫైనల్‌లో 79 పరుగుల భారీ తేడాతో చిత్తయింది. ఫైనల్ ఒత్తిడికిచిత్తయిన భారత కుర్రాళ్లు ఘోరపరాజయంతో టైటిల్ గెలిచే సువర్ణావకాశం వదిలేసుకున్నారు. ముందుగా బ్యాటింగ్‌చేసిన ఆస్ట్రేలియా నిర్ణీత 50 ఓవర్లలో ఏడు వికెట్లకు 253 పరుగులుచేసింది. హర్జాస్‌సింగ్ 64 బంతుల్లో మూడుఫోర్లు మూడు సిక్సర్లతో 55 పరుగులుచేసి రాణించగా కెప్టెన్ హ్యూ వీబ్జెన్ 66 బంతుల్లో ఐదుఫోర్లతో 489 పరుగులుచేసాడు. ఓలివర్ పీక్ 43 బంతుల్లో రెండుఫోర్లు సిక్స్‌తో 46 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. హేనయరీ డిక్సాన్ 56 బంతుల్లో మూడుఫోర్లు సిక్స్‌తో 42 పరుగులుచేసిన కీలక ఇన్నింగ్స్ ఆడాడు. భారత బౌలర్లలో రాజ్ లిబానీ 3/38 మూడు వికెట్లు తీయగా నమాన్ తివారి 2/63, సౌమీ పాండే ముషీర్‌ఖాన్ తలో వికెట్ తీసారు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన భారత్ 43.5 ఓవర్లలో 174 పరుగులకు కుప్పకూలింది. ఆదర్శ్‌సింగ్ 77 బంతుల్లో నాలుగుఫోర్లు సిక్స్‌తో 47 పరుగులుచేసాడు. హైదరాబాద్ ప్లేయర్ మురుగన్ అభిషేక్ 46 బంతుల్లో ఐదుఫోర్లు సిక్స్‌తో 42 పరుగులుచేసి టాప్ స్కోరర్లుగా నిలిచారు. లీగ్‌దశలో సెంచరీలమోతమోగించిన సర్ఫరాజ్‌ఖాన్ తమ్ముడు ముషీర్‌ఖాన్ 22, సచిన్‌దాస్ తొమినమది, కెప్టెన్ ఉదయ్‌సహారన్ ఎనిమిది పరుగులేచేసి దారుణంగా విఫలం అయ్యారు. ఆస్ట్రేలియా బౌలర్లలో మహిల్ బియర్డ్‌మన్ 15 పరుగులిచ్చి మూడు వికెట్లుతీస్తే రాఫ్ మెక్‌మిలన్ 43 పరుగులిచ్చి 3 వికెట్లుతీయగా కల్లమ్ విడ్లేర్ 35 పరుగులిచ్చి రెండు వికెట్లు తీసారు. చార్లీ ఆండర్సన్, టామ్‌స్ట్రేకర్ చెరోవికెట్‌తీసారు. ఆస్ట్రేలియా సీనియర్‌జట్టు ప్రదర్శనే పునరావృతంచేసిన ఆస్ట్రేలియా మూడో టైటిల్‌ను కైవసంచేసుకుంది. రోహిత్‌సేన తరహాలోనే కీలక ఫైనల్‌లో ఉదయ్‌సహారన్‌సేన విఫలం అయి ఓటమిపాలయింది.

# నేడు మేడ్చల్ జిల్లా సబ్‌జూనియర్ కబడ్డీ జట్ల ఎంపికలు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** సోమవారం మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా సబ్‌జూనియర్ బాలబాలికల కబడ్డీ జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి పి.తిరుమల్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ఆదేశాల మేరకు బాచుపల్లిలోని కాసాని కబడ్డీ అకాడమీలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు కబడ్డీ జట్ల ఎంపికలు జరుగుతాయని తెలిపారు. పోటీల్లో పాల్గొనే బాలురు 55 కిలోలు, బాలికలు 55 కిలోల లోపు ,16 సంవత్సరాల లోపు ఉండాలని 2008 మార్చి 20 తర్వాత జన్మించి ఉండాలన్నారు. క్రీడాకారులు తమ ఆధార్‌కార్డు, స్టడీ సర్టిఫికెట్, 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరుకావాలని ఆయన సూచించారు. ఎంపికైన బాలబాలికల జట్లు సూర్యాపేట్ జిల్లా చింతలపాలెం (మల్లారెడ్డిగూడెం) జైహనుమాన్ స్పోర్ట్స్ యూత్ అసోసియేషన్‌లో ఈనెల 16 నుంచి 19 వరకు జరిగే 33వ అంతర్ జిల్లా కబడ్డీ పోటీలలో మేడ్చల్ జిల్లా తరపున పాల్గొంటారని తెలిపారు. ఇతర వివరాలకు అసోసియేషన్ కోశాధికారి ఈ.చంద్రహాస్ 9908205333, షకీల్ 7396749998లకు సంప్రదించాలని పిఇటీ తిరుమల్‌రెడ్డి సూచించారు.

## గంజాయి స్మగ్లింగ్‌లో

# కొత్త మార్గాలు ఎంచుకుంటున్న స్మగ్లర్లు

## దేవుడి రథం, సిఎన్‌జి గ్యాస్ సిలిండర్లలో రవాణా!

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** గంజాయి స్మగ్లర్లు రూటు మార్చారు. గతంలో స్మగ్లింగ్ చేసినట్లుగా బస్సులు, కార్లు, సరుకు రవాణాకు ఉపయోగించే ఆటోలు, మోటారు సైకిళ్లు కాకుండా కొత్తగా దేవుడి ప్రచార రథం పేరిట ట్రాలీ ఆటోలలో. వాహనాలలో వాడే సిఎన్‌జి గ్యాస్ సిలిండర్లలో దాచివుంచి గంజాయిని స్మగ్లింగ్ చే యసాగారు. ఇప్పటి వరకు ఒడిషా, ఎపి నుంచి తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర వరకే గంజాయి స్మగ్లింగ్ కాగా తాజాగా భద్రాచలంలో పట్టుబడ్డ స్మగ్లర్లు ఏకంగా హరియాణా, ఉత్తరప్రదేశ్‌లకు దీనిని స్మగ్లింగ్ చేయడం పోలీసులనే షాక్‌కు గురి చేసింది. ఒడిషాలోని కలిమెల నుంచి హరియాణకు సుమారు 1700 కిలోమీటర్ల దూరం వుండగా, ఎపిలోని వైజాగ్ నుంచి ఉత్తరప్రదేశ్ 1500 కిలోమీలరు వుండడం గమనార్హం. ఇంతదూరాన్ని స్మగ్లర్లు ఆటో ట్రాలీలు, కార్లలో ప్రయాణించడం కూడా పోలీసులను ఆశ్యర్యపరిచింది. భద్రాచలంలో హరియాణాకు చెందిన ముగ్గురు స్మగ్లర్లు పట్టుబడగా, మేడ్చల్‌లో మరో నలుగురు దొరికిపోయారు. వీరి వద్ద నుంచి కోటి 90 లక్షల రూపాయల గంజాయిని జప్తు చేశారు.

రాష్ట్రంలోని ముఖ్యమైన రహదారులు దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు గంజాయి స్మగ్లింగ్‌కు కారిడార్‌గా మారుతుండడం తెలిసిందే. అయితే ఇప్పుడు ఇ ది కొత్త మార్గాలకు మళ్లింది. గంజాయి పంటకు కేరాఫ్‌గా ఎపి ఒడిషాలోని ఏజెన్సీ ప్రాంతాలు కేరాఫ్‌గా వుండడం విదితమే. ఇక్కడి నుంచి దేశ వ్యాప్తంగా అనేక ప్రా ంతాలకు స్మగ్లర్లు గంజాయిని అనేక రకాల వాహనాలలో తరలిస్తుండడం పెరిగిపోయింది. ఈ క్రమంలో తెలంగాణలోని రహదారులు స్మగ్లర్లకు కారిడార్‌గా చాలాకాలం క్రితమే మారి పోయింది. తెలంగాణ మీదుగా స్మగ్లింగ్ అవుతున్న గంజాయిలో కొంతమేర హైదరాబాద్ సహా రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలకు సరఫరా అవుతుండగా 80 శాతం సరుకు ఇతర రాష్ట్రాలకు తరలిపోతోంది. తెలంగాణ పోలీసులు, అబ్కారీ విభాగం అధికారులు ఇటీవల కాలంలో పట్టుకున్న గంజాయిలో అధికశాతం ఒడిషా, ఎపిల నుంచి ఇతర రాష్ట్రాలకు వెళుతున్నవే కావడం గమనార్హం. మెట్రో నగరాల లో గంజాయి సేవనం పెరగడానికి మరో కారణం కొకైన్, నల్లమందు, ఎల్ఎల్‌డి, ఎం డిఎంఎ వంటి మాదకద్రవ్యాల స్మగ్లింగ్‌పై నిఘా ఎక్కువ కావడం, వీటి సరఫరా గతంలో వున్నంతగా లేక పోవడం.

ఈ తరహా డ్రగ్స్‌తో పోలిస్తే గంజాయి ఎంత కావాలంటే అంత...ఎక్కడ కావాలంటే అక్కడ...అతి సులభంగా లభిస్తుండడం వ్యస నపరులకు వరంగా మారింది. ఈ క్రమంలోనే దేశ వ్యాప్తంగా గంజాయికి బాగా డిమా ండ్ బాగా పెరిగిందని చెప్పాలి. ఇప్పటి వరకు ఒడిషా, ఎపిల నుంచి తెలంగా ణతో పాటు మహారాష్ట్ర, కర్నాటక, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకే గంజాయి స్మగ్లింగ్ అయిన దాఖలాలు వున్నాయి. గంజాయి స్మగ్లింగ్ రకరకాలుగా అవుతున్నట్లు పోలీసుల వద్ద సమాచారం వుంది. ఇదివరకు లారీలలో కూరగాయలతో పాటు ఇతర సరు కులతో పాటు చాటుమాటున వీటిని స్మగ్లింగ్ చేసేవారు. అయితే పోలీసుల వరుస దాడులతో అనేక మంది స్మగ్లర్లు దొరికి పోవడంతో పాటు పెద్ద సంఖ్యలో ఖరీదైన లారీలు పట్టుబడడంతో సరుకు రవాణా ఆటోలతో పాటు కార్లు, ద్విచక్ర వాహనాలలో స్మగ్లింగ్ చేయసాగారు. మూడేళ్ల క్రితం హైదరాబాద్ నుంచి 1500 కిలోమీటర్ల దూరంలో గల ఒడిషాలోని పలు అటవీ ప్రాంతాల నుంచి జంట నగరాలకు చెందిన గంజాయి స్మగ్లర్లు సరుకు రవాణా ఆటోలతో పాటు ద్విచక్ర వాహనాలలో గంజాయిని స్మగ్లింగ్ చేసిన ఉదంతాలు వున్నాయి. ఈ క్రమంలో స్మగ్లర్లు సరుకు రవాణా ఆటోలలో జొన్నలు, పప్పు ధాన్యాలతో ఒడిషాకు వెళుతూ తిరుగు ప్రయాణంలో గంజాయిని తరలించసాగారు. నిత్యావసర సరుకులు కావడంతో చెక్‌పోస్టులతో పాటు అంతరాష్ట్ర చెక్ పోస్టుల్లోనూ వీటిని ఎవరూ ఆపక పోవడంతో పాటు పెద్దగా తనిఖీ చేయక పోవడం స్మగ్లర్లు అనుకూలంగా మార్చుకున్నారు. అయితే ఈ తరహా స్మగ్లింగ్‌పై పోలీసులు ఉక్కుపాదం మోపడంతో ఇప్పుడు బాగా తగ్గిపోయింది. దీంతో స్మగ్లర్లు కొత్త మార్గాలను ఎంచుకున్నారు. లారీలతో పాటు భారీ వాహనాలలో ఇ తర సరుకులతో పాటు గంజాయిని తెలంగాణ మీదుగా ఇతర రాష్ట్రాలకు తరలించసాగారు. ఈ క్రమంలోనే కొత్తగా దేవుడి ప్రచారరథం పేరిట ట్రాలీ ఆటోను తయారు చేసి, ముగ్గురు స్మగ్లర్లు ఏకంగా స్వామిజీ అవతారం ఎత్తారు. వీరు ఒడిషాలోని కలిమెల నుంచి 1700 కిలోమీటర్ల దూరంలో గల హరియాణకు 484 కిలోల గంజా యి తరలిస్తుండగా రెండు నెలల క్రితం భద్రాచలం వద్ద దొరికిపోయారు.

# పర్యావరణ విప్లవానికి ప్రపంచమంతా ఏకతాటిపైకి రావాలి

## ఇంధన సామర్థ్య నిర్వహణలో ఎపి, తెలంగాణ భేష్

## సిఐసి హీరాలాల్ సమారియా

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** వాతావరణ కాలుష్యం వల్ల ఏర్పడుతున్న అనర్థాలను అధిగమించేందుకు ప్రపంచ దేశాలు ఏకతాటిపైకి రావాలని సెంట్రల్ ఇన్ఫర్మేషన్ కమీషనర్ (సిఐసి ) హీరాలాల్ సమారియా పిలుపునిచ్చారు. ఇంధన సామర్థ్య నిర్వహణలో ఏపి, తెలంగాణ రాష్ట్రాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రారంభించిన మిషన్‌లైఫ్ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణ దిశగా ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు, సంస్థలను ప్రోత్స హిస్తోందని తెలిపారు.
మిషన్‌లైఫ్ ప్రధాన లక్ష్యాలను ప్రజలకు చేరువ చేయాలన్న లక్ష్యంతో కేంద్ర విద్యుత్‌శాఖకు చెందిన బ్యూరో ఆఫ్ ఎనర్జీ (బిఈఈ), ఎంసిఆర్‌హెచ్‌ఆర్‌డి, నెడ్‌క్యాప్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హీరాలాల్ సమారియాతో పాటు ఎంసిఆర్‌డిహెచ్‌ఆర్‌డి డైరెక్టర్ శశాంకగోయల్, బిఈఈ మీడియా సలహాదారు ఎ చంద్రశేఖరరెడ్డి, నెడ్‌క్యాప్ ఎండి జానయ్య, సీనియర్ ఫాకల్టీ డాక్టర్ మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిషన్‌లైఫ్ లక్ష్యాలను వివరించే పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హీరాలాల్ సమారియా మాట్లాడుతూ, వాతావరణంలో వస్తున్న మార్పులు ప్రపంచానికి సవాల్‌గా మారాయని హెచ్చరించారు. మిషన్ లైఫ్ మోడల్‌లో ప్రో -ప్లానెట్ - పీపుల్ ( పి 3 ) తో ప్రజల జీవనశైలిలో మార్పులు రానున్నాయని తెలిపారు. ఐక్యరాజ్యసమితి నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా మిషన్ లైఫ్ లక్ష్యాలున్నాయని చెప్పారు. ప్రతి ఒక్కరు అర్థవంతమైన మార్పుల ద్వారా భూమిని రక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. 2028 నాటికి భారత్‌లోని 80 శాతం గ్రామాలు, పట్టణాలు, స్థానిక సంస్థల్లో పర్యావరణ అనుకూల విధానాలను ప్రోత్స హించడమే సంస్థ లక్ష్యమని సమారియా చెప్పారు. ఈ సందర్భంగా బిఈఈ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని హీరాలాల్ సమారియా అభినందించారు.

## సాహితీ కళా సామాజిక సేవారంగ ప్రముఖులకు

# గౌరవ డాక్టరేట్ అవార్డుల ప్రదానం

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** ఆలూరి కల్చరల్ సోషల్ ఆర్గనైజేషన్, తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో హరివిల్లు కవితా సంపుటి ఆవిష్కరణ, సినీగానలహరి, పలు సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు ఫ్రెండ్షిప్ మినిస్ట్రీస్ నిర్వహణలో దశాబ్దకాలంగా సాహితీ, కళా, సామాజిక సేవారంగాల్లో విశేష సేవలందిస్తున్న ప్రముఖులకు హానరరీ డాక్టరేట్ అవార్డుల ప్రదానోత్సవం సంస్థ అధ్యక్షుడు ఆలూరి విల్సన్ అధ్యక్షతన ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ కేంద్రమంత్రి డా. సముద్రాల వేణుగోపాలాచారి, విశిష్ట అతిథులుగా డా. ఎన్.ఇందిర, మాణిక్‌తేజ తదితరులతో కలిసి సాహితీ, కళా, సామాజిక సేవారంగాల్లో విశేష సేవలందిస్తున్న ప్రతిభావంతులైన ప్రముఖులకు హానరరీ డాక్టరేట్ అవార్డులను ప్రదానంచేసి ముస్ముందు సామాజిక ఆయారంగాల సేవల్లో మరింత కృషిచేయాలని సూచించి ఎంతగానో అభినందించారు.

# 'మిస్టర్ బచ్చన్'తో హ్యాట్రిక్ కొడుతున్నాం: రవితేజ




రవితేజ 'ఈగల్' మూవీ ఈనెల 9న విడుదలై అన్నివర్గాల ప్రేక్షకులను అలరించి బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది. ఈనేపత్యంలో యూనిట్ బ్లాక్‌బస్టర్ సక్సెస్‌మీట్ నిర్వహించింది.. ఈసందర్భంగా రవితేజ మాట్లాడుతూ, ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందన చాలా సంతోషంగా ఉందన్నారు. నా పాత్ర మేకోవర్‌కి చాలా మంచి ప్రశంసలు వస్తున్నాయని తెలిపారు. కార్తీక్ ఈ కథ చెప్పినపుడే ఆ క్యారెక్టర్‌కు చాలా ఎక్స‌యిట్ అయ్యానని అన్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి అభినందనలు అని తెలిపారు. హరీశ్‌శంకర్‌తో వచ్చే మిస్టర్ బచ్చన్‌తో హ్యాట్రిక్ కొడుతున్నామని అన్నారు. ఈసినిమాకు పని చేసినవారందరికీ ధన్యవాదాలు అని తెలిపారు. కార్యక్రమంలో చిత్ర దర్శకుడు కార్తీక్ ఘట్టమనేని, నిర్మాత టీజీ విశ్వప్రసాద , దర్శకుడు హరీశ్‌శంకర్, హీరోయిన్ కావ్యా థాపర్ తదితరులు తమ అనుభవాలను వివరించారు.

# 'మస్తు షేడ్స్ ఉన్నాయిరా' ట్రైలర్

'ఈనగరానికి ఏమైంది?', మీకు మాత్రమే చెబుతా, సేవ్ ట్రైగర్ చిత్రాల్లో కమెడియన్‌గా పాపులారిటీ సంపాదించుకుని, తనకంటూ ఓ మార్క్‌ను క్రియేట్ చేసుకున్న నటుడు అభినవ్ గోమఠం.. తాజాగా 'మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా' టైటిల్‌తో ఆయన హీరోగా ఓ చిత్రం రూపొందుతోంది.. వైశాలి రాజ్ హీరోయిన్. కాసుల క్రియేటివ్ వర్క్స్ పతాకంపై తిరుపతిరావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, ఆరెమ్‌రెడ్డి, ప్రశాంత్.వి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. ఫిబ్రవరి 23న



ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. తాజాగా ట్రైలర్‌ను హీరో నిఖిల్ చేతులమీదుగా విడుదల చేశారు.. హీరో నిఖిల్ మాట్లాడుతూ, అభినవ్ సెట్‌లో అందరినీ నవ్విస్తూ ఉంటారన్నారు. ఆయనలో చాలా షేడ్స్ ఉన్నాయని తెలిపార. స్నేహితుడిగా అతనంటే చాలా ఇష్టం అన్నారు. విడుదలకు ముందే ఈసినిమాను కొంత మందికి చూపించారని, వాళ్లు చాలా పాజిటివ్‌గా స్పందించారని తెలిసిందన్నారు. తప్పకుండా ఈచిత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రాబట్టుకుంటుందన్నారు. అభివన్‌కు ఈచిత్రం హీరోగా మంచి బిగినింగ్‌ను అందించాలని, పెద్దహిట్ కావాలని కోరకుంటున్నానని తెలిపారు. అభినవ్ మాట్లాడుతూ, నా లైఫ్‌లో ఇది స్పెషల్ మూమెంట్ అన్నారు. ఈచిత్ర దర్శకుడు తిరుపతిరావు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు థాంక్స్ అన్నారు. ఈచిత్రంలో పాత్రలు చాలాసహజంగా ఉంటాయన్నారు. నాకు తగ్గ కథ కోసం ఎదురుచూసి ఈసినిమాను ఎంచుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు తిరుపతిరావు, నిర్మాత కాసుల భవానీ తదితరులు మాట్లాడారు.. అందరూ తప్పకుండా ఫ్యామిలీతో చూడదగ్గ చిత్రమన్నారు.. అన్నివర్గాల ప్రేక్షకుల ఆదరణ పొందుతుందనే నమ్మకం ఉందన్నారు..

# 'షరతులు వర్తిస్తాయి' నుంచి సాంగ్


చైతన్యరావు, భూమిశెట్టి జంటగా నటించిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. కుమారస్వామి (అక్షర) దర్శకత్వం వహించిన ఈచిత్రానిన స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల , శ్రీష్‌కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు.. ఈ సినిమా త్వరలో రిలీజ్ కానుంది.. తాజాగా ఈమూవీ నుంచి 'పాల పిట్టల్లె ప్రేమే వాలె' అనే లిరికల్ సాంగ్‌ను ప్రముఖ దర్శ కుడు దేవా కట్టా రిలీజ్ చేశారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈసాంగ్‌ను రిలీజ్ చేయటం హ్యాపీగా ఉందన్నారు. చైతన్య నాకు ఇష్టమైన యాక్టర్ అని అన్నారు. ఈసినిమా నంచి




ఇప్పటి దాకా రిలీజ్ చేసిన టీజర్, మ్యారేజీ సాంగ్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఈ కంటెంట్ చూస్తుంటే ఇదొక మంచి రూటెడ్ మూవీగా అర్థమవుతోందని అన్నారు. ఈచిత్రం సైలెంట్‌గా రిలీజ్‌కు వచ్చి పెద్ద సక్సెస్ అయ్యే సినిమాగా అన్పిస్తోందన్నారు. టీంకు ఆల్‌దిబెస్ విషెస్ అని తెలిపారు. హీరో చైతన్యరావు మాట్లాడుతూ, నాకు బాగా ఇష్టమైన మూవీ అన్నారు. సైలెంట్‌గా థియేటర్లలో కి వచ్చి సక్సెస్‌ను అందుకోబోతున్నామని చెప్పారు. పాలపిట్టల్లె సాంగ్ చాలా గమ్మత్తుగా ఉంటుందని తెలిపారు. వింటూ ఉంటే ఈ పాట అందరికీ నచ్చుతుందన్నారు. దర్శకుడు కుమారస్వామి, లిరిసిస్ట్ మల్లెగోడ గంగా ప్రసాద్ తదితరులు మాట్లాడారు.

# 'ఊరు పేరు భైరవకోన' ఫాంటసీ అడ్వెంచర్

సందీప్ కిషన్ మ్యాజికల్ ఫాంటసీ అడ్వెంచర్ 'ఊరు పేరు భైరవకోన'.. విఐ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్నారు.. కావ్యథాపర్, వర్ష బొల్లమ్మ హీరోయిన్లు.. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మించారు. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ పై అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుప్తా ఈచిత్రానికి సహనిర్మాత.. ఈచిత్రం ఫిబ్రవరి 16న విడుదల కానుంది.



ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ, ఇలాంటి అద్భుతమైన చిత్రాన్ని నాకు ఇచ్చిన దర్శకుడు విఐఆనంద్‌గారికి థాంక్స్ అన్నారు. దాదాపు రెండున్నరేళ్ల పాటు ఈసినిమా కోసం కష్టపడ్డారన్నారు. ఆయన మొదటి సినిమాకూడ నాతోనే చేయటం గర్వంగా భావిస్తానని అన్నారు. ఇది చాలా సె ్పషల్ మూవీ అని, ఫాంటసీ, సూపర్ నాచురల్ ఎలిమెంట్స్ ఉన్న మంచి కమర్షియల్ తెలుగు సినిమా అన్నారు. ఈసినిమాపై చాలా నమ్మకంతో ఉన్నామన్నారు.. కార్యక్రమంలో నిర్మాత అనిల్ సుంకర, దర్శకుడు విఐ ఆనంద్, సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర తదితరులు మాట్లాడారు.



న్యూ ఫొటో షూట్ పూజాహెగ్డే



# రావు బాల సరస్వతికి ఘంటసాల పురస్కారం

మా శోభనాచల స్టూడి యోస్ బ్యానర్ లో తీసిన లక్ష్మయ్య, కీలుగుర్రం సినిమాలకు ఘంటసాలను సంగీత దర్శకుడిగా తొలి పరిచయం చేయటం మా అదృష్టమని ప్రముఖ సినీ నిర్మాత ఎస ఆర్ అనూరాధ దేవి (సీనియర్ నటి కృష్ణవేణి కూతురు) అన్నారు. ఆదివార ఉదయం ఘంటసాల స్వర్ణో త్సవ వర్ధంతి సందర్భంగా ప్రముఖ సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో ఘంటసాల సంస్మరణలో భాగంగా ఆయన సమకాలీన, తొలి తెలుగు సినీ నేపథ్యగాయని రావు బాల సరస్వతిదేవిని ఘనంగా సత్కరించి జ్ఞాపిక, ప్రశంసాపత్రం అందజేశారు.. 95 సంవత్సరాల వయస్సు రీత్యా మణికొండలోని ఆమె నివాసంలో సన్మాన కార్యక్రమం జరిపారు.. ముఖ్యఅతిథిగా అనూరాధా దేవి మాట్లాడుతూ, అమ్మ, రావు బాల సరస్వతి ఎంతో అన్యోన్యమైన స్నేహితులు అన్నారు. ఇద్దరూ గాయకులే కాబట్టి ఎపుడు కలిసినా సంగీత చర్చలే జరిగేవని ఇద్దరూ పోటాపోటీగా పాడుతూ అందరినీ అలరించేవారని అనానరు. గాయకుడుగా రాణిస్తున్న ఘంటసాలలో గొప్ప సంగీత దర్శకుడిని గుర్తించి సహకారం అందించామన్నారు. వరుసగా మా చిత్రాలకు ఆయనే బాణీలు అందించారని అన్నారు. ఆ తర్వాత ఆయన ఎన్నో గొప్ప చిత్రాలకు సంగీత దర్శకుడిగా పనిచేశారన్నారు.. గొప్పఖ్యాతి నార్జించారన్నారు.. ఘంటసాల స్వర్ణమయం అని ప్రస్తుతించారు.. కార్యక్రమంలో దర్శకుడు చంద్రమహేష్ మాట్లాడుతూ, గొప్పగాయనీమణిని సత్కరించే అవకాశం రావటం పూర్వజన్మసుకృతమన్నారు. సినీ చరిత్రకారిణి లక్ష్మీప్రియ మాట్లాడారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షత వహించారు. వాసవీ క్లబ్ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వరరావు, ఎన్‌విఎస్ సూరా ్యరావు, సూర్య బుచ్చిబాబు, సంగీతాభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా మురళీమోహన్ గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్

డాక్టర్ మురళీమోహన్ 50 ఇయర్స్ ఆఫ్ ఫిల్మ్ ఎక్స‌లెన్స్ కమిటీ ఆధ్వర్యంలో ప్రఖ్యాత నటుడు, నిర్మాత మురళీమోహన్ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శిల్పకళా వేదికలో గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, మాజీ సిఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కృష్ణంరాజు సతీమణి, గురవారెడ్డి, నర్సాపురం పార్లమెంట్ సభ్యుడు రఘురామ కృష్ణరాజు, సుజనా చౌదరి, కోటా శ్రీనివాసరావు, కీరవాణి, అశ్వనీ దత్, రాజమౌళి, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.. ఈసం దర్భంగా 50 మురళిలతో కూడిన దండతో మురళీమోహన్‌ను సత్కరించారు. 50 ఏళ్ల క్రితం తనకు తొలి అవకాశం ఇచ్చిన అట్లూరి పూర్ణచంద్రరావుకు మురళీమోహన్ ఈసందర్భంగా కారును బహుమతిగా అందించారు..



అనంతరం మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ, తనకు ఆరోగ్యం సహకరించకపోయిన మురళీమోహన్‌గారిపై ఉన్న ప్రేమ నన్ను ఇక్కడకు వచ్చేలా చేసిందన్నారు. 80 ఏళ్ల వయస్సుల కూడ ఆయన చాలా ఉత్సాహంగా నటిస్తున్నారని అన్నారు.. ఆయనలో నాకు నచ్చింది క్రమశిక్షణ,నిజాయితీ, జయాపజయాలను ఒక్కటిగా తీసుకోవటం ఆయనకున్న గొప్ప వరాలు అని అన్నారు. ఆయన్ని ఉన్నత శిఖరాలకు చేర్చింది కూడ ఈ నిజాయితీనే అన్నారు. యువత ఆయన్నుంచి ఇవన్నీ నేర్చుకోఆవలన్నారు. సహజమైన నటుడు అని అన్నారు. మన పక్కింటి వ్యక్తిలా అందరి గుండెల్లో నిలిచి పోతారన్నారు. సకుటుంబం, సపరివారసమేతంగా చూసే లా సినిమాలు రాయండి అని, తీయండి అని కోరారు. కుటుంబాలను, సంస్కృతి, సంప్రదాయాలను దృష్టిలోపెట్టుకుని సినిమాలు తీయాలన్నారు. పివి నరసింహారావుగారి ముందు చూపువల్లనే నేడు దేశం ఇంత ముందుకు సాగిందన్నారు. ఆయనకు భారతరత్న రావటం చాలా ఆనందకరమైన విషయమని తెలిపారు. చంద్రబాబు నాయుడు సంస్కరణవల్ల నేడు హైదరాబాద్ టెక్నాలజీ, ఫైనాన్షియల్, ఇండస్ట్రీ హబ్‌గా మారిందనానరు. ప్రతిభను ప్రోత్స‌హించటం సమాజ కర్తవ్యం అని అన్నారు. సభలో చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ, మురళీమోహన్ ఇప్పటికే 40 ఏళ్ల కుర్రాడిలా ఉంటారన్నారు. ఇక్కడ చూస్తుంటే పాతరోజులు గుర్తుకొస్తున్నాయని అన్నారు. మురళీమోహన్‌గారి 50ఏళ్ల వేడుకలో తాను పాల్గొనటం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆయన చాలా అరుదైన వ్యక్తి అని అన్నారు. తెలుగు ప్రజలందరి తరపున ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నానని చంద్రబాబు చెప్పారు. మురళీమోహన్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం ఇంత ఘనంగా జరిపించటం సంతోషంగా అన్పిస్తోందన్నారు. నేను ఇవాళ ఈస్థాయిలో మీ ముందు ఉన్నానంటే అట్లూరి పూర్ణచంద్రరావు గారు పెట్టిన భిక్ష అన్నారు. 1973లో ఆయన నాకు హీరోగా అవకాశం ఇచ్చారని గుర్తుచేసుకున్నారు.. ఇండస్ట్రీలో నన్ను నిలబెట్టింది దాసరి నారాయణరావుగారే అని అన్నారు. వీరిద్దరినీ నా జీవితంలో మర్చిపోలేనని చెప్పారు.. ప్రదీప్ కుటుంబం ఈకార్యక్రమం కోసం కష్టపడ్డాం ్నారు. ప్రభ, జయచిత్ర, కవిత, ముప్పా వెంకటేశ్వర చౌదరి, అట్లూరి పూర్ణచంద్రరావు, కృష్ణప్రసాద , మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, సీనియర్ నటుడు ప్రదీప్, శివకుమార్, నిహారిక, ఆదిత్యరవి, జర్నలిస్టు ప్రభు, పొట్లూరి శ్రీనివాస్, కొల్లి రాము, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.

# 'మిస్టర్ బచ్చన్' కీలక షెడ్యూల్ కంప్లీట్

మాస్ మహారాజా రవితేజ, స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్, టాప్ ప్రొడక్షన్ హౌస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ మ్యాజికల్ కాంబినేషన్‌లో రూపొందుతున్న క్రేజీ ప్రాజెక్టు 'మిస్టర్ బచ్చన్'.. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. తాజాగా టీం ఒక కీలక షెడ్యూల్‌ను కంప్లీట్ చేసింది.. రవితేజతో పాటు ఇతర తారాగణంతో ఈసినిమాలోని చాలా ముఖ్యమైన సన్ని వేశాలను



ఈ షెడ్యూల్‌లో అద్భు తంగా చిత్రీకరిం చారు. అనంతరం టీం మాస్ మహారాజ రవితేజ తో కలిసి పబ్లిక్ బ్లాక్ బస్టర్ ఈగిల్ సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. రవితేజ పూర్తిగా డిఫరెంట్ లుక్‌లో కన్పించనున్న ఈసినిమాలో భాగ్యశ్రీ బోర్సే హీరోయినగా నటిస్తోంది.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. పనోరమా స్టూడియోస్, టి-సిరీస్ సంయుక్తంగా ఈచిత్రాన్ని సమరి ్పస్తున్నాయి.. మిక్కీజె.మేయర్ సంగీతం అందిస్తున్నారు..

# 'స్వయంభూ' కోసం హార్స్‌రైడింగ్ స్టార్ట్ చేశా: సంయుక్త

హీరో నిఖిల్ తన 20వ చిత్రం స్వయంభూలో లెజండరీ యోధుడి పాత్రను పోషించటానికి ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్, గుర్రపుస్వారీలో ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు.. అతనితో పాటు నటి సంయుక్త కూడ కొన్ని స్టంట్స్ చేయనుంది.. అందుకోసం గుర్రపు స్వారీ నేర్చుకునే ప్రయాణాన్ని ప్రారంభించారు.. నా తదుపరి చిత్రం స్వయంభూ కోసం నేను గుర్రపు స్వారీ నేర్చుకుంటున్నాను.. ఇది అద్భుతమైన ప్రయాణం.. మేమంతా ఒక టీంగా కలిసి పనిచేస్తున్నామంటూ ఆమె పేర్కొంది.. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్‌పై భువన్, శ్రీకర్ ఈ పాన్ ఇండియా ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. స్వయంభూ అత్యుత్తమ సాంకేతిక, ప్రొడక్షన్ వాల్యూస్‌తో రూపొందుతోంది.. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్‌ల షూటింగ్ జరుపుకుంటోంది.. నిఖిల్‌తోపాటు ఇతర తారాగణం షూటింగ్‌లో పాల్గొంటున్నారు.



# 'ప్రవీణ్ ఐపిఎస్' ట్రైలర్ రిలీజ్

ప్రవీణ్ ఐపిఎస్ (ఇక ప్రజాసేవలో) మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను రామానాయుడు స్టూడియోస్‌లో జరిపారు. పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. ప్రవీణ్ ఐపిఎస్ ట్రైలర్‌ను సీనియర్ దర్శకుడు సి.ఉమామహేశ్వరరావు , ప్రొడ్యూసర్ వివేక్ కూచిభొట్ల విడుదల చేశారు. సంక్షేమ గురుకులాల కార్యదర్శిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని పలువురు వక్తలు పేర్కొనా ్నరు.. కాగా ఐరా ఇన్ఫోఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై మామిడాల నీల ప్రొడ్యూసర్‌గా నిర్మితమైన ఈచిత్రం ఈనెల 16న రిలీజ్ కానుంది.. ఈసందర్భంగా ఉమామహేశ ్వరరావు మాట్లాడుతూ, ఈచిత్రం హృదయాలను కదిలిస్తుందన్నారు.. చాలా మంది ఆదర్శాల కోసం సినిమాలు తీస్తే వాటిని జనం ఆదరించరని ఒక తప్పుడు అభిప్రాయం ఉందని మాలపిల్ల ,రైతుబిడ్డ వంటి సినిమాల్లో ఆదర్శమే చూపించారని అన్నారు. ఆదర్శం అనేది జన హృదయాలను తాకుతుందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత వివేక్ కూచిభొట్ల, డాక్టర్ అరుణ, హీరో నంది కిశోర్, దర్శకుడు దుర్గాదేవ్ నాయుడు, హీరోయిన్ రోజా, ఎఎస్‌కెఐఎస్ ఫౌండేషన్ చైర్మన్ కొల్లూరి సత్తెయ ్య తదితరులు ఈ సినిమా మంచి హిట్ కావాలని కోరుకున్నారు.



### లింగ వైవిధ్యానికి సమప్రాధాన్యత కల్పిస్తే..

# సమర్థవంతమైన తీర్పులు

### సిజెఐ చంద్రచూడ్



**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** లింగ వైవిధ్యం లేకుండా స్త్రీ, పురుషులకు న్యాయవ్యవస్థలో సమ ప్రాతినిధ్యానికి పట్టం కట్టడం ద్వారా చారిత్రక అన్యాయాలను సరిద్దిడంతో పాటు కోర్టులు సమర్థవంతమైన తీర్పులు ఇవ్వగలవని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవి చంద్రచూడ్ అన్నారు. భారత సుప్రీంకోర్టు 1950 జనవరి 28 న తోలిసారి సమావేశమైంది. సుప్రీంకోర్టు వజ్రోత్సవాలు, ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న వార్షిక ఉపన్యాసాల కార్యక్రమాలలో భాగంగా శనివారం ఢిల్లీలో నిర్వహించిన సదస్సుకు ముఖ్య అతిధిగా హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం జడ్జి జస్టిస్ హిల్లరీ చార్లెస్ వర్త్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ, తానూ హిల్లరీ చార్లెస్ ఇద్దరం హార్వర్డ్ న్యాయ విద్యాలయంలో కలిసి పిజి చదువుకున్నామని, తమ మధ్య స్నేహం 40 ఏళ్ల నాటిదని చెప్పారు. 77 సంవత్సరాల అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజే) చరిత్రలో న్యాయమూర్తిగా వ్యవహరిస్తున్న 5 వ మహిళ హిల్లరీయేనని అన్నారు. అంతర్జాతీయ చట్టానికి స్త్రీవాద కోణాన్ని తీసుకొచ్చిన ఘనత ఆమెదేనని తెలిపారు. హిల్లరీ మాట్లాడుతూ, అంతర్జాతీయ న్యాయస్థానం విధి విధానాలను సుప్రీంకోర్టు గుర్తించిందని తెలిపారు. లింగ వైవిధ్యాన్ని గుర్తించడంలో ఐసిజే వెనుకబడి ఉందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్వాగతోపన్యాసం ఇచ్చారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో రెండు స్థానాల్లో సిపిఎం పోటీ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** సిపిఎం రాష్ట్ర సెక్రటేరియట్, రాష్ట్ర కమిటీ సమావేశాలు ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని ఎంబి. భవన్‌లో జరిగాయి. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు, విజయరాఘవన్ హాజరైన ఈ సమావేశాల్లో రాష్ట్రంలో శాసనసభ ఎన్నికల అనంతరం రాజకీయ పరిస్థితి, లోకసభ ఎన్నికలు, తదితర అంశాలపై సమావేశం చర్చించింది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్రంలో రెండు స్థానాల్లో పోటీ చేయాలని, స్థానిక జిల్లా కమిటీలతో చర్చించిన అనంతరం త్వరలో సీట్లను ఖరారు చేయాలని పార్టీ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మె, గ్రామీణ బంద్‌కు మద్దతు ప్రకటించింది.

## తెలంగాణ నుంచి పెరగనున్న నీట్ అభ్యర్థులు!

### మార్చి 9 వరకు దరఖాస్తుల స్వీకరణ

### మే 5న పరీక్ష.. జూన్ 14న ఫలితాల వెల్లడి

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఎంబీబీఎస్‌తోపాటు ఇతర మెడికల్ సీట్లలో ప్రవేశాల కోస నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్(నీట్ యూజీ)-2024కి సంబంధించి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను మార్చి 9 వరకు స్వీకరించనున్నారు. ఈ నెల 9 నుంచి ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ మార్చి 9 అర్థరాత్రి 11.59 వరకు కొనసాగనుంది. నీట్ పరీక్షను ఎన్‌టీఏ నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది తెలంగాణ నుంచి నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అందుకు కారణంగా ఒకటి తెలంగాణలో ఎంసెట్‌లో మెడికలన సీట్ల భర్తీ లేదు కాబట్టి ఎంసెట్ పేరును కాస్త ఈఏపీ సెట్‌గా మార్చడంతో.. బైపీసీ చదివిన వారు ఎంసెట్ రాసే అవకాశం తక్కువగా ఉంటుందని.. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య పెరగడంతో ఎంబీబీఎస్ సీట్లు పెరుగుతున్నందున ఎక్కువ మంది పోటీపడే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. నీట్ యూజీ-2024ని మే 5న మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.20 గంటల వరకు నిర్వహించనున్నారు. నీట్‌కి దరఖాస్తు చేసుకునే వారు ఓసీలు రూ. 1700, ఈడబ్ల్యూఎస్, ఓబీసీఎస్, ఎన్‌సీఎల్ వారికి రూ. 1600 కాగా ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ, థర్డ్‌జెండర్‌కి రూ. 1000గా నిర్ణయించారు. పరీక్షను నిర్వహించే సెంటర్లను త్వరలోనే తెలియజేయనున్నట్టు ఎన్‌టీఏ ప్రకటించింది. మే 5 న పరీక్షను నిర్వహించనుండగా.. జూన్ 14న ఫలితాలను వెల్లడించనున్నట్టు ఎన్‌టీఏ ప్రకటించింది.

# ఐఏఎస్‌ల ఆస్తులేమిటి! ఎంతెంత?

### డిఓపిటికిచ్చిన జాబితాలో ఏముంది?

### విజిలెన్స్, ఎసిబిలకు పూర్తి స్వేచ్ఛ

### సీనియర్ ఐఎఎస్‌లను సైతం

### విచారణకు పిలిచేలా ఆదేశాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** గతంలో నిద్రావస్థలో నిర్లక్ష్యంతో పడకేసిన విజిలెన్స్, ఏసీబీలకు చేతినిండా పని దొరుకుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి పూర్తి స్వేచ్ఛనివ్వడంతో విచారణా సంస్థలు ఊపిరి సలపనంతగా బిజీ అయ్యాయి. గతంలో విజిలెన్స్‌పై తీవ్ర ఒత్తిడి ఉండేది. అవినీతి కేసుల విచారణలో ప్రభుత్వం సహకరించేది కాదు. ప్రభుత్వ సంస్థలూ సమాచారం ఇవ్వడంలో తాత్సారం చేసేవి. కానీ ఇప్పుడు పరిస్థితులు తారుమారయ్యాయి. వరుస ఘటనలు, కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఉన్నతస్థాయి అవినీతి కేసులపై కూడా వత్తిళ్లు లేకుండా విచారణకు వీలు కల్గుతోంది. ప్రభుత్వమే అధికారుల జాబితానిచ్చి ఆస్తులపై ఎంక్వైరీ చేయిస్తోందని తెలిసింది. అవినీతి ఆరోపణలు వచ్చినవారి వివరాలతో పూర్తి నివేదికకు ఆదేశించినట్లు సమాచారం. విచారణా నోటీసులకు కూడా ప్రభుత్వం నుంచి సానుకూల సంకేతాలొచ్చినట్లు అధికారవర్గాలు చెప్పాయి.

**ఇప్పుడీ కేసులే హాట్ టాపిక్..**

మాజీ సీఎస్ సోమేష్‌కుమార్ భూ వ్యవహారాలు, మేడిగడ్డ అవినీతిపై విజిలెన్స్ విచారణ, రిటైర్డ్ ఐఏఎస్ రజత్‌కుమార్, ఇప్పుడు అర్వింద్ కుమార్ ఇలా వరుసగా గత ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించిన అధికారుల అవినీతి వ్యవహారాలు సంచలనాత్మకంగా వెలుగులోకి వస్తున్నాయి. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టయిన శివబాలకృష్ణ కేసులో త్వరలో సీనియర్ ఐఏఎస్ అర్వింద్‌కుమార్‌ను విచారించే అవకాశాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. ఏసీబీ విచారణలో హెచ్‌ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ హైరైస్ బిల్డింగ్ పర్మిషన్లకు సీనియర్ ఐఏఎస్ రూ. 10కోట్లు డిమాండ్ చేసినట్లు వెల్లడించడంతో ఆయన మెడకు ఈ వ్యవహారం ఖచ్చితంగా చుట్టుకునే అవకాశాలున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డికి సమాచారమిచ్చి ఆయన అనుమతితో అర్వింద్ కుమార్‌ను విచారణకు పిలిచే అవకాశముంది. ఈ దిశగా సర్కార్ కీలక ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది.

**లోతుగా ఆస్తుల వివరాల సేకరణ.. అంతా రహస్యం**

కాగా, అర్వింద్‌కుమార్ పాత్రపై స్పష్టమైన వివరాలు సర్కార్‌కు చేరినట్లు తెలిసింది. హై రైస్ బిల్డింగ్‌ల అనుమతులకు రూ. 10కోట్లు డిమాండ్ చేశాడని, రూ. కోటి ఇచ్చినట్లు వాంగ్మూలం ఇవ్వడంతో అర్వింద్‌కుమార్‌పై ప్రభుత్వం చర్యలకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. అదేవిధంగా పార్ములా ఈ రేస్ వ్యవహారంలో కూడా అర్వింద్‌కుమార్ అనుసరించిన విధానం సర్కార్‌కు నచ్చడం లేదు. ఐఏఎస్ మ్యాన్యువల్, బిజినెస్ రూల్స్‌కు విరుద్ధంగా వ్యవహరించినట్లు ప్రభుత్వం గుర్తించి వివరణ కోరింది. ఈ నేపథ్యం లో అర్వింద్ కుమార్ ఆస్తుల వివరాలపై లోతుగా రహస్య విచారణ జరుగుతోందని తెలిసింది.

**ఆయనకు, ఆయన కుటుంబ సభ్యులకున్న ఆస్తులివే..**

అర్వింద్‌కుమార్ అక్రమంగా ఆర్జించారని, ఇలా వసూలు చేసిన నగదుతో ఆస్తులెక్కడ కూడబెట్టారనే కోణంలో పలు రకాల వార్తలు వెలుగులోకి వస్తున్నాయి. ఆయన ఆస్తుల చిట్టాను ఒకసారి పరిశీలిస్తే 2023 జనవరి 1న డీవోపీటికి ఇచ్చిన ఆస్తుల జాబితాలో ఆయన, ఆయన కుటుంబ సభ్యుల పేర్లతో గండిపేట్‌లో ఒక ఫ్లాట్, గురుగాంలో ఒక ఫ్లాట్, బాలానగర్‌లో ఒక ఫ్లాట్, వీటితోపాటు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీరునేముల గ్రామంలో సర్వే నెంబర్ 273లో 6 ఎకరాల భూమి ఉన్నట్లుగా చూపారు.

వీటిని 2005, 2006 సంవత్సరాలలో కొనుగోలు చేసినట్లు అందులో పేర్కొన్నారు. ఆ తర్వాత 2007నుంచి 2022 వరకు కొనుగోలు చేసిన ఆస్తుల వివరాలను అంద జేయలేదని అంటున్నారు. అర్వింద్‌కుమార్ ఆస్తులు కొనుగోలు చేశారా...లేదా విషయంలో వాస్తవాలు వెల్లడి కావాల్సి ఉంది.

హెచ్‌ఎండీఏలో జరిగిన వ్యవహారాలపై ఇప్పుడు ప్రభుత్వం దృష్టిసారించిదని చెబుతున్నారు. శివబాలకృష్ణతోపాటు అర్వింద్‌కుమార్ హెచ్‌ఎండీఏలో కీలక స్థానాల్లో సుధీర్ఘ కాలం పనిచేశారు. గత ప్రభుత్వంలో అర్వింద్‌కుమార్ హెచ్‌ఎండీఏ పరిధిలోని మహేశ్వరం, హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి జిల్లాలతోపాటు నార్సింగిలలో జరిగిన అనుమతులు, ల్యాండ్ నేచర్ మార్పిడిలపై ప్రభుత్వం వివరాలను సేకరిస్తోంది. ఇందులో సీనియర్ ఐఎఎస్ పాత్ర ఉన్నట్లు తేలితే కఠిన చర్యలు తీసుకునేలా ఉన్న అన్ని మార్గాలను పరిశీలి స్తున్నట్లు తెలిసింది.

## కాకతీయ తోరణం, చార్మినార్‌ను రాష్ట్ర చిహ్నం నుంచి తొలగించొద్దు

### సిఎం వైఖరి సరికాదు..

### మంత్రులు కొండా సురేఖ, సీతక్క దీనిపై స్పందించాలి

### బిఆర్ఎస్ మాజీ ఎంపి వినోద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** రాష్ట్ర ప్రభుత్వ చిహ్నం మారుస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మాట్లాడటం దేనికి సంకేతమని బిఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్‌కుమార్ తప్పుపట్టారు. రాష్ట్ర అధికార చిహ్నంలో మార్పులపై కేబినెట్‌లో చర్చిస్తామని, కాకతీయ కళాతోరణం, చార్మినార్ రెండూ రాచరిక వ్యవస్థ చిహ్నాలని సిఎం హోదాలో సిఎం హోదాలో రేవంత్‌రెడ్డి ప్రకటించడం సరికాదని మండిపడ్డారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్ నాయక్, టిఎస్‌టిఎస్‌సి మాజీ చైర్మన్ చిరుమల్ల రాజేశ్‌లో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

రేవంత్‌ను ఆంధ్రా వ్యక్తులు ప్రభావితం చేస్తున్నారని, తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన లక్షణాలు పోయినట్లు ఆనిపించడం లేదని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రిగా అందరి మాటలు వింటూనే... విస్తృతమైన ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కాకతీయ రాజులు... ఓరుగల్లు కేంద్రంగా తెలుగు రాష్ట్రాల్ని అద్భుతంగా పాలించారన్నారు. హైదరాబాద్ అంటే చార్మినార్ అని చెప్పారు. కాకతీయ తోరణం, చార్మినార్‌కు మించిన ప్రత్యామ్నాయం వేరే ఏదైనా ఉందా? అని ప్రశ్నించారు. అలాంటి చిహ్నాన్ని మారుస్తాననడం సరి కాదన్నారు. కాకతీయులు 11,12వ దశాబ్దాల్లో యావత్తు దక్షిణ భారత దేశాన్ని పరిపాలించారని, కాకతీయులు రాచరిక వ్యవస్థ నుంచి వచ్చిన వాళ్లు కాదని, పేదల కోసం పనిచేసిన వారని అన్నారు. గొలుసు కట్టు చెరువులు కాకతీయుల దూరదృష్టికి నిదర్శనమని కొనియాడారు. వ్యవసాయానికి పెద్ద పీట వేసి, సామాన్యుల అభివృద్ధి కోసం పనిచేసిన రాజుల చరిత్రను తెలంగాణ ప్రజలకు దూరం చేసే కుట్ర జరుగుతోందన్నారు. దీనిని ప్రజలు గమనించాలని కోరారు. కాకతీయులు అణగారిన బీసీ కులానికి చెందిన వారుగా చరిత్రకారులు చెబుతుంటారని చెప్పారు.

తెలంగాణ రాష్ట్రం వచ్చాక పదేళ్లలో తెలంగాణ ఉద్యమ నేత కెసిఆర్ చెరువులు, కుంటలను మిషన్ కాకతీయ ద్వారా అభివృద్ధి చేశారని పేర్కొన్నారు. కేబినెట్ సమావేశంలో అధికార చిహ్నం మార్పు గురించి ప్రస్తావన వచ్చినప్పుడు... కాకతీయులు పాలించిన వరంగల్‌మ తూర్పు నియోజకవర్గం నుంచి మంత్రి కొండా సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్నారని, ఇదే పూర్వపు వరంగల్ జిల్లా నుంచి మరో మంత్రి సీతక్క ఉన్నారని, కాకతీయ కళాతోరణంను రాష్ట్ర చిహ్నం నుంచి తొలగిస్తామని సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై వారు స్పందించాలని, వారితో పాటు మిగతా మంత్రులందరూ నిరాకరించాలని విన్నవించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో టీజీ అనే పేరును రాయడం జరిగిందని, తమిళనాడు, త్రిపుర లాంటి రాష్ట్రాల్లో టీజీ అనే పేరు ఉండటంతో టిఎస్‌గా మార్చినట్లు వివరించారు.

### జిల్లా స్థాయి కోర్టులను ట్రయల్ కోర్టులుగా పిలవాలి

### రిజిస్ట్రీకి సుప్రీంకోర్టు ఆదేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** జిల్లా, నియోజకవర్గం స్థాయిలో ఉండే కోర్టులను కింది కోర్టులు (లోయర్ కోర్టులు)గా పిలవ రాదని, వాటిని ట్రయల్ కోర్టులుగా పిలవాలని రిజిస్ట్రీకి సుప్రీంకోర్టు ఆదేశం చింది. ఈ మేరకు ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవల ఒక కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తులు జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు ఆదేశించింది. లోయర్ కోర్టు రికార్డు (ఎల్‌సిఆర్)కు బదులుగా ట్రయల్ కోర్టు రికార్డు (టిసిఆర్)గా పరిగణించాలని రిజిస్ట్రీకి సూచించింది.

### విదేశీ పర్యటనలో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త :** రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విదేశీ టూర్‌కు వెళ్లారు. వ్యక్తిగత పనుల్లో భాగంగా ఆయన బహ్రెయిన్‌కు వెళ్లారని ఆయన సిబ్బంది వెల్లడించారు. ప్రముఖ పారిశ్రామికవేత్త చెలంశెట్టి శ్రీలత, హరిప్రసాద్ దంపతుల ఆధ్వర్యంలో పలువురు ప్రవాస భారతీయ తెలుగు ప్రజలు మంత్రికి ఆహ్వానం పలికారని సమాచారం.

# మే రెండో వారంలో వర్సిటీ నియామకాలకు నోటిఫికేషన్!

### కొత్త విసిల ఆధ్వర్యంలో నియామకాలు

### పాత విధానంలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాల ప్రక్రియ

### 10 వర్సిటీల్లో సుమారు 1600 వరకు నియామకాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలను త్వరలో చేపట్టనున్నారు. ఇందుకోసం పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాత.. మే రెండో వారంలో నోటిఫికేషన్‌ను జారీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కొత్త ఉపకులపతుల(వీసీ) అధ్వర్యంలో నియామకాలను చేపట్టనున్నారు. యూనివర్సిటీల్లోని అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాన్ని పాత విధానంలోనే నిర్వహించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో యూనివర్సిటీల్లోని అధ్యాపకుల నియాకమం కోసం ప్రత్యేకంగా యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయడానికి చట్టం చేయాలని భావించగా బిల్లును గవర్నర్ ఆమోదించ లేదు. దీంతో బిల్లు పెండింగ్‌లో ఉంది. అయితే ఇప్పుడు రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారి.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు ఆ బిల్లును మళ్లీ ఆమోదించుకొని యూనివర్సిటీ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా కాకుండా పాత పద్ధతిలోనే వర్సిటీల్లో నియామకాలను చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసిన తరువాత నియామకాలకు నోటిఫికేషన్‌ను జారీ చేసే యోచనలో ఉన్నట్టు సమాచారం. మే మొదటి వారంలో పార్లమెంట్ ఎన్నికల లెక్కింపు ప్రక్రియ ముగిసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. దీంతో మే రెండో వారంలో వర్సిటీల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలకు సంబంధించి నోటిఫికేషన్‌ను జారీ చేసే యోచనలో రాష్ట్ర సర్కార్ కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది.

**కొత్త విసిల ఆధ్వర్యంలోనే నియామకాలు..**

రాష్ట్రంలోని 10 యూనివర్సిటీల్లో సుమారు 1600 వరకు అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలోని10 యూనివర్సిటీలకు కొత్త వీసీలను నియమించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం జనవరి 27న నోటిఫికేషన్‌ను జారీ చేసింది. నేటి(సోమవారం)తో దరఖాస్తుల స్వీకరణకు తుదిగడువుగా ప్రకటించారు. ఇప్పటికే పలువురు ప్రొఫెసర్లు వీసీల కోసం దరఖాస్తు చేసుకన్నారు.

**త్వరలో సెర్చ్ కమిటీల నియామకం..**

వీసీల నియామకం కోసం త్వరలోనే ప్రభుత్వం సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేయనుంది. సెర్చ్ కమిటీలో ముగ్గురు సభ్యులు ఉంటారు. సెర్చ్ కమిటీలో యూనివర్సిటీకి చెందిన నామినీ ఒకరు, యూజీసీకి చెందిన నామినీ ఒకరు, ప్రభుత్వ నామినీ ఒకరు మొత్తం ముగ్గురు సభ్యులుగా ఉంటారు. వీసీల నియామకం కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి స్రూటీని నిర్వహించిన అనంతరం.. వారిలో అర్హత ఉన్న వారి లిస్టును విద్య శాఖ ఉన్నతాధికారులు ఫైనల్ చేస్తారు. అర్హత ఉన్న లిస్టును ప్రభుత్వం నియమించిన సెర్చ్ కమిటీ పరిశీలించి.. వారిలో నుంచి ముగ్గురి పేర్లను ప్రభుత్వానికి సిఫారసు చేయనుంది.

**ముగిసిన వర్సిటీల ఇసి సమావేశాలు**

సెర్చ్ కమిటీల్లో యూనివర్సిటీల నామినీ కోసం ఇప్పటికే విశ్వవిద్యాలయాల ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్(ఈసీ) మీటింగ్‌లను పూర్తి చేశారు. సోమవారం మహాత్మాగాంధీ, కాకతీయ, పాలమూరు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీల ఈసీలు జరిగగా.. మంగళవారం ఓయూ, జేఎన్‌టీయూ, శాతవాహన ఈసీలు జరిగాయి. బుధవారం తెలంగాణ, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, జేఎన్ఏఎఫ్ఏయూలకు చెందిన ఈసీల మీటింగ్‌లు జరిగాయి.

## హైదరాబాద్ నుంచి బీహార్‌కు బయల్దేరిన ఎమ్మెల్యేలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 11:** క్యాంపు రాజకీయాలకు కేంద్రంగా మారిన హైదరాబాద్ నుంచి 19 మంది బిహార్ ఎమ్మెల్యేలు ఆ రాష్ట్రానికి బయలుదేరేందుకు సన్నద్ధమయ్యారు. వీరిని హైదరాబాద్ నుంచి తీసుకెళ్లేందుకు ప్రత్యేక విమానం ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో బిహార్ వెళ్లేందుకు శంషాబాద్ ఏయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అయితే బిహార్ ఎమ్మెల్యేలు వెళ్లాల్సిన ప్రత్యేక విమానానికి ఏయిర్‌పోర్టు అధికారులు క్లీయరెన్స్ చాలా సమయం తీసుకున్నారు.

గంటన్నరకు పైగా ఎమ్మెల్యేలు ఏయిర్‌పోర్టులోనే వేచి యున్నారు. రాత్రి పొద్దుపోయాక క్లీయరెన్స్ రావడంతో వారు బిహార్‌కు వెళ్లినట్లు సమాచారం. ఇదిలా ఉండగా, ఈనెల 4 నుంచి హైదరాబాద్‌లో ఎమ్మెల్యేల శిబిరం కొనసాగింది. సోమవారంనాడు బీహార్ అసెంబ్లీలో బల నిరూపణకు ఎమ్మెల్యేలు హాజరు కానున్నారు. జార్కండ్ రాజకీయం అయిపోగానే తెలంగాణలో బిహార్ రాజకీయం ప్రారంభమైన సంగతి తెలిసిందే. రాంచీ నుంచి వచ్చిన జేఎంం, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 38 మంది ఎమ్మెల్యేలు తిరిగి వెళ్లిపోగానే, బిహార్‌కు చెందిన 19 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కు చేరుకున్నారు. బీహార్‌లో ఇండియా కూటమి నుంచి జేడీయునేత నితీష్‌కుమార్ బయటకు వచ్చి... ఎన్డీయేలో చేరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

బిహార్‌లో ఏర్పడిన కొత్త ప్రభుత్వం సోమవారంనాడు అసెంబ్లీలో బల నిరూపణ చేసుకోనంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు చేజారకుండా కాపాడుకోవాలని ఏఐసిసి బావించింది.

అందుకే వెంటనే వారిని కాపాడే టాస్క్‌ను రేవంత్‌రెడ్డి సర్కార్‌కు అప్పగించింది. దీంతో బీహార్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలకు ఇబ్రహీంపట్నంలోని ఓ రిసార్ట్‌లో వసతి కల్పించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా బిహార్ చేరుకుని తేజస్వీ యాదవ్ ఇంటికి చేరుకోనున్నారు.

# మేడారం జాతరకు లక్షల్లో జనం!

### 23న గవర్నర్ తమిళిసై, సిఎం రేవంత్ రాక : మంత్రి సీతక్క

**మేడారం, ప్రభాతవార్త :** మహాజాతరకు అన్ని ఏర్పాట్లను ఆయా శాఖల ద్వారా చేయించినట్లు రాష్ట్ర సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. మేడారాన్ని సందర్శించి దేవతలకు మొక్కులు సమర్పించారు. అధికారులు, పూజారులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. మహాజాతరకు తరలి వచ్చే లక్షలాది మంది భక్తులకు త్రాగునీరు, పారిశుద్ధ్యం, మరుగుదొడ్లు, రోడ్డు రవాణా సౌకర్యం, విద్యుత్ వెలుగులు జంపన్నవాగులో పుణ్యస్నానాలకు ఏర్పాట్లు చేశారన్నారు. భక్తులకు వాహనదారుల వల్ల ఆటంకం ఏర్పడకుండా పోలీసు మొబైల్ టీంలు గస్తీ తిరుగుతాయని అన్నారు. అదేవిధంగా దేవాదాయ శాఖ ద్వారా చేపట్టిన పనుల కాస్త వెనుకబడి పోయినట్లు తెలిపారు. అధికారులను మొబలైజ్ చేసి పనులు పూర్తి అయ్యేలాచర్యలు చేపడతామని అన్నారు. అంతేకాకుండా జాతర సమయం ఆసన్న మైనందున అన్ని విధాలుగా ఏర్పాట్లు చేశామని తెలిపారు. 9 శాఖల అధికారులు అందు బాటులో ఉండాలని తెలిపారు.

**ఆదివారం జనాన్ని చూస్తే జాతరకు కోట్లల్లో వచ్చేలా ఉన్నారు!**

ఆదివారం సెలవు దినం కావడం మూలంగా తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాల నుండి భక్తులు తరలి వచ్చారు. భక్తుల చుట్టూ వశపడని భక్తులు తరలి వచ్చారని, ఇసుక వేస్తే రాలని జనంను చూస్తూంటే ఆశ్చర్యం వేసిందని అన్నారు. రోడ్ల నిండా భక్తుల వాహనాలు, కాలినడకన వాగు నుండి గద్దెల వరకు రావడం ఎంతో పుణ్యమన్నారు. జంపన్నవాగులో కోటికిపైగా భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు నల్లాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. నీటిపారుదల శాఖ అధికారులు 15 రోజుల ముందుగానే ఏర్పాట్లు చేశారని అన్నారు. అడవిలో ఉన్న తల్లులను తలుచుకుని మొక్కులు సమర్పించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

**ట్రాఫిక్ సమస్య లేకుండా చూసే బాధ్యత పోలీసులదే**

ఈ సారి జరిగే మహాజాతరకు ట్రాఫిక్ సమస్య లేకుండా, భక్తులు సునాయసంగా దర్శనం చేయవచ్చు. మహాజాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తల్లుల దర్శనం చేసుకోవచ్చునని జిల్లా ఎస్పీ అంబరీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జాతర పరిసరాలను 14 విభాగాలుగా విభజించి 143 టీంలను ఏర్పాటు చేశామని, ఈ సారి జరిగే జాతరలో నిఘా నేత్రం పెంచామని, కమాండ్ కంట్రోల్ రూం ద్వారా పరిశీలన ఉంటుందని అన్నారు. ఈ కంట్రోల్ రూమ్‌లో ఇంటెలిజెన్స్ ఉన్నతాధికారులు నిఘా నేత్రం చూస్తారని అన్నారు. పస్ర నుండి చింతల క్రాస్ వరకు, అక్కడి నుండి ఏడారం క్రాస్ వరకు జంపన్న వాగులోపుణ్య స్నానాలు చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక నిఘా టీంలను ఏర్పాటు చేశామన్నారు. మేడారం మహాజాతరకు ఈ నెల 23న సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నారని, మంత్రి సీతక్క అన్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అంబరేష్, ఐటిడిఏ పీవో అంకిత్, ఏటూరునాగారం ఏఎస్పీ సంకీర్త్, ములుగు డీఎస్పీ రవీందర్, కలెక్టర్ ప్రతిపాఠి, అదనపు కలెక్టర్ శ్రీజ, డీపీవో వెంకయ్య, ఈవో రాజేందర్, పూజార్ల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, పూజారులు పాల్గొన్నారు.



# నిధులు మళ్లిస్తే చర్యలు

### ఏ పథకానికి ఇస్తే దానికే ఖర్చు

### రాష్ట్రాలకు స్పష్టం చేసిన కేంద్రం

**హైదరాబాద్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** రాష్ట్రాలకు కేంద్రం ఇస్తున్న నిధులను ఇతర పథకాలకు మళ్లిస్తే చర్యలు తప్పవని కేంద్రం హెచ్చరించింది. ఏ పథకానికి నిధులు విడుదల చేస్తే ఆ పథకం అమలుకే ఖర్చు చేయాలని స్పష్టం చేసింది. కేంద్ర ప్రాయోజిత పథకాలకు ఇస్తున్న నిధులను కొన్ని రాష్ట్రాలు ఇతర వాటికి వినియోగిండటంతో కేంద్రం వాటిపై దృష్టిసారించింది. కేంద్ర మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే నిధుల విడుదలను నిలిపివేస్తామని స్పష్టం చేసింది. అలాగే కేంద్ర నిధులు విడుదలయిన తదుపరి రాష్ట్రాలు కూడా తమ వాటా నిధులను మంజూరు చేయాలని తేల్చిచెప్పింది. కాగా తెలంగాణలో అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై 2022 జూన్ నెలలో కేంద్ర బృందం రాష్ట్రంలో పర్యటించింది. ఈజీఎస్ మెటీరియల్ కాంపోనెంట్ పనులకు వినియోగించాల్సిన సొమ్మును ఇతర వాటికి వాడారు. మరికొన్ని పనులు అమలు, కేటాయింపులో పలు అవకతవకలు జరిగినట్లు అప్పట్లో నిర్ధారణకు వచ్చింది. ప్రధానంగా రైతు వేదికలతో పాటుగా, చేపలు ఎండబెట్టే ఫ్లాట్‌ఫాంలు, అడవుల్లో ట్రెంచ్‌ల తవ్వకం వంటి అనుమతి లేని ఇతర వాటికి కూడా ఉపాధి హామీ పథకం నిధులను వినియోగించడానికి కనుగొంది. కేంద్రం విడుదల చేసే మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో పాటుగా, రాష్ట్రం వాటాగా ఇవ్వాల్సిన మెటీరియల్ కోటా నిధులన్నింటినీ రైతు వేదికలకు ఖర్చు చేసినట్లు నిర్ధారణకు వచ్చింది. దీంతో పక్కదారి పట్టించిన నిధులను తిరిగి చెల్లించాలని గతంలో రాష్ట్రానికి నోటీసులు పంపించింది. అదేవిధంగా పంచాయితీల కోసం ఇచ్చే ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఇతర పథకాలకు వినియోగిస్తున్నట్లు గుర్తించింది. ఈ విధంగా దాదాపు 5 వేల కోట్ల రూపాయల మేర పంచాయితీల నిధులను పక్కదారి పట్టించినట్లు విమర్శలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితులోననిధుల వినియోగం జరుగుతున్న తీరుతెన్నులపై కేంద్రం పటిష్టమైన పర్యవేక్షణ

सत्यमेव जयते
Goverment Of India

# భారత ప్రభుత్వం వికసిత్ భారత్ యొక్క దృఢసంకల్పాన్ని యువ సాధికారత పటిష్టపరుస్తోంది



## రోజ్‌గార్ మేళా ద్వారా ప్రభుత్వంలో యువతకు ఉద్యోగాల నియామకాలు

**దేశవ్యాప్తంగా 1 లక్ష కంటే ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు, ఉద్యోగ నియామక పత్రాల పంపిణీ**

భారత ప్రధాని

## గౌ॥ శ్రీ నరేంద్రమోడీ గారి చే

**12 ఫిబ్రవరి, 2024న ఉ.10.30గం.లకు**

(విడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా)

CBC19101/13/0020/2324

- భారత ప్రభుత్వం, భాగస్వామ్య రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో కొత్త ఉద్యోగ అవకాశాలు సృష్టిస్తోంది
- మహిళలకు, ప్రత్యేక సమర్థత గల వ్యక్తులకు మరియు ఆకాంక్షా జిల్లాల అభ్యర్థులకు ప్రత్యేక ప్రయోజనాలు
- ఎంపిక విధానం అతితేలిక, న్యాయబద్ధమైనది మరియు పారదర్శకం
- UPSC, SSC, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డు మరియు IBPS వంటి ఏజన్సీల ద్వారా ఉద్యోగాలు అన్నీ
- ప్రత్యేక ఆన్‌లైన్ పద్ధతి ద్వారా ఉద్యోగ ఖాళీలు మరియు నియామక విధానం యొక్క నిరంతర పర్యవేక్షణ
- కర్మయోగి ప్రారంభ్ మాడ్యూల్ ద్వారా వివిధ ప్రభుత్వ విభాగాలలోని కొత్తగా నియమింపబడిన వారందరికీ ఆన్‌లైన్ శిక్షణా కోర్సులు

DD NEWS డిడి న్యూస్‌పై మేళా యొక్క లైవ్ టెలికాస్ట్ వీక్షించండి

శిక్షణకు సంబంధించిన మరింత సమాచారం కోసం https://igotkarmayogi.gov.in/ వద్ద కర్మయోగి మాడ్యూల్ వెబ్‌సైట్‌ను సందర్శించండి లేదా QR కోడ్‌ని స్కాన్ చేయండి


Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.